ANDHRA JYOTI, Vijayawada Regd. No H 548 ★★★ Telephone: 4343

టెక్స్‌మో మోటార్లు & పంపులు
Phone: 3347
Grams: Texmotor
టెక్స్‌మో ఇండస్ట్రీస్, విజయవాడ-1

ఆంధ్రజ్యోతి

ఎడిటర్. నార్ల వెంకటేశ్వరరావు

రవీంద్ర టూరిస్టు
బస్ సర్వీస్
రవీంద్రలాడ్జి
ఫోన్ 10
కాంగ్రెసు ఆఫీసు రోడ్డు
విజయవాడ 2

సంపుటి 7 :: సంచిక 146 | విజయవాడ, నవంబర్ 27, 1966 ఆదివారం | 10 పేజీలు 15 పైసలు

ఆంధ్ర కాంగ్రెసు అభ్యర్థులు: డిసెంబర్ 2వ తేదీనుంచి పరిశీలన

హైదరాబాద్‌లో శ్రీ కామరాజ్ వివరణ

ఎ. ఐ. సి. సి. పరిశీలకుడు శ్రీ డి. ఆర్. చావన్ నివేదికను తాను చూడలేదని వెల్లడి

బొకారో ఉక్కు కర్మాగారం నిర్మాణ వ్యయం పెరుగుదల

45 కోట్ల రూపాయల మేరకు

న్యూఢిల్లీ, నవంబర్ 26. బొకారో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణ వ్యయం 45 కోట్ల రూపాయల మేరకు హెచ్చినట్లు నిన్న ఇక్కడ అధికార పూర్వకంగా తెలియచేయబడింది.

వ్యయం హెచ్చినందు పాక్షికంగా రూపాయి విలువ తగ్గింపువల్ల, అదనపు పరికరాల ధరలలో పెరుగుదల కారణం అని తెలియస్తున్నది.

ప్రస్తుత అంచనాల ప్రకారం బొకారో ఉక్కు కర్మాగారానికి 871 కోట్ల రూపాయల వ్యయం అగుతుంది. ఇంతకుపూర్వం అంచనాల ప్రకారం మొత్తం వ్యయం 826 కోట్లు

ఢిల్లీకి ఉభయవర్గాల నాయకుల పయనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 26— వచ్చే ఎన్నికలలో పోటీచేసే ఆంధ్ర కాంగ్రెసు అభ్యర్థుల జాబితా పరిశీలనను కేంద్ర ఎలెక్షన్ కమిటీ డిసెంబర్ రెండవ తేదీనుంచి జరిగే సమావేశంలో చేపట్టగలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నే దిక్కడ తెలిపాయి.

ఢిల్లీ నుంచి హైదరాబాదు వెడుతూ శ్రీ కామరాజ్ బేగంపేట విమానాశ్రయం వద్ద కొద్దిసేపు ఆగారు.

శ్రీ కామరాజ్ పత్రికలవారితో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ సమావేశాలకు ఎ.ఐ.సి.సి. ప్రతినిధిగా హాజరయిన శ్రీ డి. ఆర్. చావన్ నివేదికను తాను ఇంకా పరిశీలించలేదని అన్నారు.

శ్రీ చావన్ సమర్పించిన 14 పేజీల నివేదికలో రాష్ట్ర మంత్రివర్గస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు పార్టీకుగల పరిస్థితి గురించి ప్రస్తావించినట్లు తెలుస్తున్నది.

అందువేర కేంద్ర ఎలెక్షన్ కమిటీ అభ్యర్థుల రాష్ట్ర కాంగ్రెసులోని ఇరువర్గాల ప్రతినిధుల సమావేశం ఏర్పాటుచేసి దానిలో ఏకాభిప్రాయం సాధించడానికి కృషి చేయాలని శ్రీ చావన్ సూచించినట్లు తెలుస్తున్నది.

ఈ విధంగా చేసినపక్షంలో మొత్తం 237 స్థానాలలో 150 విషయంలో ఏకాభిప్రాయం సాధ్యపడగలదనీ మిగతా అయిన అభిప్రాయం ప్రకటించినట్లు తెలుస్తున్నది.

విమానాశ్రయంవద్ద శ్రీ పి. పుల్లారెడ్డి, ముఖ్యమంత్రి వి. ఎన్. నాయక్ అధ్యక్షులు, ఇతర మంత్రులు స్వాగతం చెప్పారు.

ముఖ్యమంత్రి రేపు 31వతేదీన ఢిల్లీ వెడుతున్నారు. వయోధ్య నాయకులు శ్రీ పి. పి. సుబ్బారెడ్డి ఒకరోజు ముందుగా ఢిల్లీ వెడుతున్నారు.

కేంద్ర ఎలెక్షన్ కమిటీ సమావేశాల సందర్భంలో ఢిల్లీలో వుండేందుకు వీలుగా ఉభయులు తమ కార్యక్రమాలను నిర్ణయించుకొన్నారు.

కేంద్రం తోడ్పడాలి నాణ్యత ప్రణాళికా కాలంలో ఆధునిక భారతీయ భాషల అభివృద్ధికి రు 585 లక్షలు కేటాయించబడినవి. ఇందులో రు 435 లక్షలు రాష్ట్రాల విభాగానికి రు 100 లక్షలు కేంద్ర విభాగానికి నాల్గవ ప్రణాళిక కాలంలో వివిధ రాష్ట్రాలలో భారతీయ భాషా అభివృద్ధికై ఇన్‌స్టిట్యూట్‌లు ఏర్పరచబడతాయి ఆధునిక భారతీయ భాషలకై కేంద్ర ఇన్‌స్టిట్యూట్ ఏర్పరచబడుతుంది. రాష్ట్రీయ ఇన్‌స్టిట్యూట్‌లకై రు 250 లక్షలు కేంద్రఇన్‌స్టిట్యూట్‌కై రు 60 లక్షలు ప్రత్యేకించబడతాయి.

లోకంతీరు

"భక్తా! నీ తపస్సుకు మెచ్చాను, టిక్కెట్టుకన్న మరే వరమైనా కోరుకో, ఇస్తాను"

శ్రీ మీనన్ అభ్యర్థిత్వంపై తుదినిర్ణయం

డిసెంబరు ఒకటవతేదీన శ్రీ కామరాజ్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 26— ఉత్తర బొంబాయి నియోజకవర్గం విషయమై తాను తిరిగి డిసెంబర్ ఒకటవ తేదీన ఢిల్లీ వచ్చినప్పుడు ప్రకటన చేయగలనని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ నే దిక్కడ తెలిపారు.

ఉత్తర బొంబాయి నియోజకవర్గం నుంచి శ్రీ కృష్ణమీనన్ పోటీచేయడంపై కేంద్ర ఎన్నికల సంఘం శ్రీ కామరాజ్‌కు అధికారం యిచ్చినది ప్రణాళిక మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సూచించినది.

ఉత్తర బొంబాయి నియోజకవర్గం నుంచి శ్రీ పాటిల్ పోటీచేయాలని బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ చేసిన సిఫారసును మార్చగలదని కేంద్ర ఎలెక్షన్ కమిటీ నిన్న నిర్ణయించి వుట్టికి శ్రీ మీనన్‌తో మాట్లాడిన తరువాత ఆ నిర్ణయాన్ని ప్రకటించవలసినదిగా శ్రీ కామరాజ్‌ను కోరినట్లు తెలుస్తున్నది.

బొంబాయి నెహరూ సెంట్రల్ నియోజకవర్గం అమోదించవలసినదిగా శ్రీ కామరాజ్ శ్రీ మీనన్‌ను కోరగలనని అంటున్నారు.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. ఘోష్ శ్రీ మీనన్‌కు తమ రాష్ట్రంలో సీటు ఇవ్వగలమని తెలిపారు.

నిన్నరాత్రి ప్రొద్దుపోయిన అనంతరం ఢిల్లీకి ముఖ్యనాయకులనుంచి వచ్చిన శ్రీ కృష్ణమీనన్ కేంద్ర ఎలెక్షన్ కమిటీ నిర్ణయంపై తీవ్రమయిన భావాలను వ్యక్తపరచినట్లు తెలుస్తున్నది.

ఉత్తర బొంబాయి నుంచికాక ఇతరచోట్ల నుంచి పోటీకి శ్రీ మీనన్ అంగీకరించరని తెలుస్తున్నది.

ఇజ్రాయెల్‌పై భద్రతాసంఘం అభిశంసన

న్యూయార్క్, నవంబర్ 26— జోర్డాన్‌పై నవంబర్ 13వ తేదీన దాడిచేసినందుకు ఇజ్రాయెల్‌ను నిన్న భద్రతాసంఘం అభిశంసించింది.

ఇజ్రాయెల్ ఈ విధంగా మరొక దాడిచేస్తే తరువాత పరిస్థితిని పర్యవసానాలను తీసుకునే విషయాన్ని పరిశీలించగలమని కూడా భద్రతా సంఘం హెచ్చరించింది.

నైజీరియా, మలీషియా ప్రతిపాదించిన తీర్మానానికి అనుకూలంగా పదహారుమంది ఓటు కొట్టారు. న్యూజిలాండు ప్రతినిధి గైర్హాజరైనారు.

తరువాత ఇజ్రాయెల్ దురాక్రమణ జరిపినట్టు జోర్డాన్ ఫిర్యాదు చేయడంతో ఉత్పన్నమైన సమస్యపై భద్రతా సంఘంలో దాదాపు రెండువారాలపాటు చర్చ కొనసాగింది.

జోర్డాన్ ప్రతినిధి డాక్టర్ మొహమ్మద్ ఎల్ ఫారా ఇజ్రాయెల్‌పై అర్థిక ఆంక్షలు విధించాలని కోరారు.

ఇజ్రాయెల్ ప్రతినిధి శ్రీ మెయిర్ కాస్ తీర్మానాన్ని నిరసించారు. ఉద్రిక్తతను సడలించడానికి తమ తీర్మానం దోహదం చేయలేదని తాను భావిస్తున్నట్టు అయన చెప్పారు.

సేలంవద్ద ఉక్కు ఫ్యాక్టరీకి అభ్యర్థన

అఖిలపక్ష ప్రతినిధివర్గం చే ప్రధానికి మెమొరాండం సమర్పణ

పనరు కొరత కొత్త కర్మాగారాల స్థాపనకు అంతరాయంగా వున్నట్టు శ్రీమతి ఇందిరాగాంధి వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 26— సేలం ఉక్కు కర్మాగారం స్థాపనకు ఏర్పడిన అఖిలపక్ష సమితి నేటి ఉదయం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకొని సేలం, విశాఖపట్నం, హోస్పేట్‌లలో ఉక్కు ఫ్యాక్టరీల స్థాపనకు ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ప్రకటించాలని కోరుతూ మెమొరాండం సమర్పించారు.

పనరుల కొరత దృష్ట్యా ప్రస్తుతం కొత్తగా ఉక్కు ఫ్యాక్టరీల స్థాపనను చేపట్టడం జరగక లేదు ప్రధాని తెలిపారు. కేంద్రమంత్రివర్గం ఉపన్యాసకుడు ఉక్కు ఫ్యాక్టరీల స్థాపనకు అనువైన స్థలాలను గురించి పరిశీలిస్తున్నారని, వారి సిఫారసు కన్నిన అనంతరం ఈ విషయాన్ని పరిశీలించవచ్చునని ఆమె అన్నారు.

దేశం క్లిష్టదశలో వున్నదని ఆమె ప్రతినిధివర్గానికి తెలిపారు. పెట్టుబడులను పరిమితం చేయవలసి, వున్నదని ముందుగా వాటి విషయం చూడాలని ఆమె అన్నారు.

ప్రతినిధివర్గానికి ఎం.పి. శివజ్ఞానం నాయకుడు. ఇతర సభ్యులు: శ్రీ ఎస్. మహలింగం ఎం. ఎల్. ఎ. (కాంగ్రెసు), శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు ఎం. ఎల్. ఎ. (కె. ఎం. పి.) శ్రీ ఎం. మీనాక్షిసుందరం (మితవాద కమ్యూనిస్టు) శ్రీ ఎ. జేసన్ ఎం. ఎల్. ఎ. (స్వతంత్ర) శ్రీ పి. రామమూర్తి (అతివాద కమ్యూనిస్టు) శ్రీ కె. ఆర్. వల్లతేరం ఎం. ఎ. ఎల్. (ఎస్. ఎస్. పి)

సేలం ఉక్కు కర్మాగారం స్థాపనను ఇతర ఫ్యాక్టరీల స్థాపనతో ముడిపెట్టవలసిన అవసరం లేదని, దానికి ప్రత్యేకత వున్నదని ఆమె మెమొరాండంలో వివరించారు.

బొకారోవద్ద బ్రహ్మాండమైన ఉక్కు ఫ్యాక్టరీకి ఇప్పుడు దేశంలో వివిధ ప్రాంతాలలో మధ్యతరహా కర్మాగారాలను నెలకొల్పవచ్చునని సూచించడం జరిగినది.

సేలం ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన విషయంలో జాప్యం జరగదు. స్థలం సిద్ధంగా వున్నదని, అదేవిధంగా 1971-1972 నాటికి విశాఖపట్నం ఫ్యాక్టరీలో తత్ఫలితి ప్రారంభించవచ్చునని వివరించడం జరిగినది.

ఈ పరిస్థితిలో సత్వరం ఉత్పత్తి ప్రారంభించలేని భారీ పరిశ్రమ స్థాపన సహేతుకమైనదికాదని ఆమె మెమొరాండంలో తెలిపారు.

అస్సాం, ఒరిస్సా కాంగ్రెసు అభ్యర్థుల జాబితాలు

డిసెంబరు మొదటివారంలో కేంద్ర ఎలెక్షన్ కమిటి పరిశీలన

న్యూఢిల్లీ, నవంబర్ 26— ఆంధ్ర, అస్సాం, ఒరిస్సా కాంగ్రెసు అభ్యర్థుల జాబితాను పరిశీలించడానికి కాంగ్రెసు కేంద్ర ఎలెక్షన్ కమిటి వచ్చే నెల రెండవ తేదీనుంచి సమావేశం అగగలదు.

కేంద్ర ఎలెక్షన్ కమిటి నిన్న రాజస్థాన్ కాంగ్రెసు అభ్యర్థుల జాబితాను పరిశీలించడం పూర్తిచేసినది 40 నిమిషాలపాటు జరిగిన సమావేశంలో రాజస్థాన్ జాబితా పరిశీలనను పూర్తిచేశారు.

దాని తరువాత బొంబాయి అభ్యర్థులను గురించి చర్చించారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి కె. సుఖాడియా సమావేశం నుంచి వెళ్ళవలికి వస్తూ తాను వద్దారా విలేకరులకు నుంచి పోటీ చేస్తున్నట్లు తెలిపారు.

బొంబాయి దక్షిణ మధ్య లోకసభ నియోజకవర్గానికి శ్రీ హరీంద్ర మహిందర్ అనే వ్యాపారస్థుడు కొత్త కాంగ్రెసు అభ్యర్థిగా కేంద్ర ఎలెక్షన్ కమిటీ నిర్ణయించినది. ఇదే సీటుకు కమ్యూనిస్టు పార్టీ వైస్ చైర్మన్ శ్రీ ఎస్. ఎ. డాంగే పోటీచేయనున్నారు. ప్రస్తుతం శ్రీ వి. వి. గాంధి (కాంగ్రెసు) ఈ నియోజకవర్గం ప్రతినిధిగా వున్నారు.

ఇంగ్లీషుస్థానే హిందీ

ప్రాంతీయ భాషలన్నింటికి అదే ప్రాతినిధ్యంవహించాలని శ్రీ చాగ్లా సూచన

న్యూఢిల్లీ, నవంబరు 26 — ఇంగ్లీషుస్థానే హిందీ దేశపు అన్ని ప్రాంతాలకు సంబంధాన్ని తెలిపే "లింక్" భాషగా అభివృద్ధి చెందాలంటే అన్ని ప్రాంతీయ భాషలకు ప్రాతినిధ్యం వహించగల విధంగా సంకీర్ణ భాషగా రూపొందాలని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా పేర్కొన్నారు.

హిందీ ఈ విధంగా అన్ని ప్రాంతీయ భాషలలోని పదాలను ఇముడ్చుకొని పరిపుష్టమైనప్పుడే అది హిందేతర ప్రాంతాలవారికి ఆమోదయోగ్యం కాగలదని శ్రీ చాగ్లా అన్నారు.

ఈమధ్యవరకు విద్యామంత్రిగా ఉన్న శ్రీ చాగ్లా ఆధునిక భారతీయ భాషల ప్రగతిని త్వరితం చేయటకు విద్యామంత్రాంగం ఏర్పరచిన భారతీయ భాషా సమితి తొలి సమావేశానికి ప్రారంభోత్సవం చేశారు.

"మనదేశానికి ఇంగ్లీషుస్థానేలో భాషా పరంగా మొత్తం దేశాన్ని తెలిపేలా ఒక భాషకు వాడుకగా న్యాయంగలో పేర్కొన్నప్పుడు హిందీ భారత దేశపు ఏ ప్రత్యేక ప్రాంతానికి చెందిన భాష కాదు. పెక్కు రాష్ట్రాలలో వ్యాప్తమైన హిందీ మాట్లాడుతూ ఉండవచ్చు. దీనివలన సంకీర్ణమైన భాషగా హిందీ అన్ని ప్రాంతీయ భాషలలోని పదాలను సంతరించుకొని అభివృద్ధి చెందాలి." అని శ్రీ చాగ్లా వివరించారు. అన్ని ప్రాంతీయ భాషలు కూడా ప్రజల సంస్కృతి సంప్రదాయాలతో పరిపుష్టమైనవి. ఎవరి ప్రాంతీయ భాష అ వారికి ప్రీతికరమైనది.

అందువల్ల ఇంగ్లీషుస్థానే ప్రవేశపెట్టబడే హిందీ అన్ని ప్రాంతీయ భాషలకు ప్రాతినిధ్యం వహించే భారతీయ హిందీగా వుండాలని భారత విదేశాంగ మంత్రి కోరారు.

ఒక ప్రాంతంనుంచి మరో ప్రాంతానికి పనిచేయాల్సి వచ్చినప్పుడు ఒక భాషగా హిందీని అభివృద్ధి పరచుకోవాలి. ప్రాంతీయ భాషల అభివృద్ధి అవసరమైనప్పటికీ ఆధునిక భారతీయ భాషలు విశ్వవిద్యాలయ స్థాయిలో బోధనభాషలుగా అభివృద్ధి చెందాలి. భారతీయ భాషలు త్వరితగతిన అభివృద్ధి చెందలేకపోతున్నాయని. భారతీయ భాషలలో సరైన పాఠ్యగ్రంథాలు లేవని, బలవంతపు ఇంగ్లీషు తప్పులూలే కొస్తాయని ఆయన అన్నారు.

గాంధీకి అన్నట్టు మనది అనువాదాల అనుకరణల జాతి కాదన్నారు మనదేశం అన్ని రంగాలలో స్వీయ మార్గంలో నడవాలి కట్టిపడుతుందని అయన సూచించారు.

శ్రీ చాగ్లా ఇంకా ఇలా తెలిపారు: సోవియెట్ యూనియన్‌లో దాదాపు భాషలున్నాయి. రష్యన్ భాషను ఆ దేశపు ప్రాంతీయ భాషలతో మార్చలేకుండా జాతీయ భాషగా సోవియెట్ ప్రభుత్వం అభివృద్ధి పరచగలిగింది. మనంకూడా అధికారిక హిందీని అభివృద్ధి పరచుకోవాలి. ప్రాంతీయ భాషల అభివృద్ధి

జోర్డాన్‌లో రాజు హుసేన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రదర్శనలు

సైన్యంతో సంఘర్షణలు: పెక్కుమంది మృతి

రాజీనామా చేయడానికి జోర్డాన్ మంత్రులు నిశ్చయించుకున్నట్టు కయిరో వార్త

బేరూట్, నవంబర్ 23 — అరబ్ రాష్ట్రమైన జోర్డాన్‌లో కల్లోలం చెలరేగిందని, రాజు హుసేన్ ప్రభుత్వాన్ని కూలదోయాలని కోంతు ప్రదర్శనలు జరిగాయని, భద్రతాదళాలతో తీవ్రసంఘర్షణలు సంభవించాయని ఇక్కడ పత్రికలు ప్రకటించాయి.

జెరూసలెం జోర్డాన్ భూభాగంలో మొన్న పంపుణలు రేకెత్తినవని నిన్న "అల్-మోహరర్" పత్రిక వెల్లడించింది. ఉత్తరదిశగా 40 మైళ్ళ దూరంలోవున్న నాబ్‌లస్ పట్టణంలో కూడా కలహాలు చెలరేగినవని ఆ పత్రిక ప్రచురించింది.

నవంబర్ 13వ తేదీన ఇజ్రాయెలీ సేనలు జోర్డాన్‌పై దాడిచేసి, పరిహద్దు గ్రామాలపై దుష్టరించినప్పటి నుంచి 31 యేళ్ళ వయసుగల రాజు హుసేన్ వ్యతిరేక ప్రచారం కొనసాగుతున్నది.

పాలస్తీనా విమోచన సంస్థ (పి. ఎల్. ఒ.) పత్రికలు, ప్రభుత్వాన్ని విజయవంతం చేసి, ఇదరు మిగతా తక్కిన జోర్డానియన్ పట్టణాలను నెలకొల్పాలని కరపత్రాలు జారీ చేశాయని కూడా బేరూట్ పత్రిక పేర్కొన్నది.

జోర్డానియన్ సాయుధబలాలు ప్రధానాధికారి బ్రిగేడియర్ హెచ్. ఎల్. షరీఫ్ తన రాజీనామాను రాజు హుసేన్‌కు సమర్పించినట్టు ఆ కరపత్రాలు తెలియజేస్తున్నాయని కూడా ఈ పత్రిక తెలియజేసింది.

ఇజ్రాయెల్ ముట్టడిచేసిన సమయంలో తమకు రక్షణ చేకూర్చే నిమిత్తం తన భూభాగంలో యుద్ధవిమానాలు ఏర్పాటుచేయడానికి అరబ్ వైమానిక నాయకత్వం లేదనిమూడాలను జోర్డాన్ తిరస్కరించినట్టు నిన్న కయిరోలో వెల్లడైంది.

నేడు రాజు హుసేన్ ఆమోదముతో బొందడంతో 18 మొదలుకొని 40 సంవత్సరాలకు లోపుగా వయస్సుగల జోర్డానియన్‌లందరు నిర్బంధంగా సైనిక శిక్షణ పొందాలని ప్రధాని బిల్లు ఆమోదంతోకి రావచ్చునట్టు జోర్డాన్ రాజధానిసమీపమైన అమ్మాన్‌లో అధికారవర్గాలు తెలియజేశాయి.

జోర్డాన్ మంత్రుల నిర్ణయం

శనివారంనాడు రాజీనామా చేయడానికి మంత్రులు నిశ్చయించుకున్నట్టు కయిరోలోని పాలస్తీనా విమోచన సంస్థ సమాచారవర్గాల ద్వారా తమకు సమాచారం అందినదని మధ్య ఆసియా వార్తాసంస్థ ప్రకటించింది.

రాజు హుసేన్‌ను వ్యతిరేకంగా పోరాటం సాగిస్తున్న పాలస్తీనా విమోచన సంస్థ తమ వ్యతిరేకతకోసం గౌరవ మర్యాదలతోపాటు, ప్రాణాలను కాపాడుకోవడంకోసం రాజీనామా చేయాలని జోర్డానియన్ మంత్రులను హెచ్చరించినట్టు రాయిటర్ విలేకరి వ్రాస్తున్నాడు.

జోర్డాన్ పోలీసులు తమ తమ బ్యారక్స్‌లోనే వుండి వరదాన్యం మంచి మాతృభూమిని విముక్తి కావించడానికి ప్రజలు సాగిస్తున్న విప్లవాన్ని విజయవంతం చేయాలనుకూడా కయిరోలోని ఏ.ఎల్.ఒ. రేడియో ద్వారా వరొక హెచ్చరిక చేయబడింది.

అంతకు ముందు ఏ.ఎల్.ఒ. అధ్యక్షుడు అహ్మద్ షుకైరీ ఒక సభలో ప్రసంగిస్తూ రాజు హుసేన్ దోహ అని. ఇ. పీ. యల్ తో సయోధ్య తో లాలూచీపడిన వాడని ఆరోపించాడు.

పెక్కు పట్టణాలలో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు

కయిరో, నవంబరు 26 — జోర్డాన్ అరబ్ పోలీసులు పెక్కు పట్టణాలలో, గ్రామాలలో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు జరపగా కాల్పులు సాగించారని జెరూసలెంలో పెక్కుమంది మరణించారని నిన్న రాత్రి తుర్కిష్ మధ్య ఆసియా వార్తా సంస్థ ప్రకటించింది.

మిగతా 8 వ పేజీలో

"నా అమెరికా పర్యటన"

కీర్తిశేషులు శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారు తమ అమెరికా పర్యటనానంతరం అక్కడి తమ అనుభవాలను, అనుభూతులను తెలియచేస్తూ పెక్కు ప్రజాహిత రంగాలలో చేసిన పరిశీలక గ్రంథం.

వెల అయిదు రూపాయలు.

ప్రతులకు: జి. సీతారామయ్య, బుక్‌స్టాండ్—తెనాలి.
ఎం. చలపతిరావు, మెయిన్‌రోడ్డు—తెనాలి.

1966 నవంబర్ 27 ఆదివారం
శ్రీ పరాభవనామ సంవత్సర
కార్తీక పూర్తి
పూర్ణిమ పూర్తి కృత్తిక: తె॥ 4.00
వర్జ్యం: సా॥ 3.14 నుంచి 4.56 వరకు

1966 నవంబర్ 28 సోమవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
కార్తీక పూర్ణిమ
పూర్ణిమ: ఉ॥ 7.03 రోహిణి: తె॥ 5.13
వర్జ్యం: రా॥ 3.45 నుంచి 10.26 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

రాష్ట్రపతి విజ్ఞప్తి

చట్టాలపట్ల గౌరవభావం తగ్గిపోవడం ఈనాడున్నంతగా మరెన్నడు మనదేశంలో లేదేమో. ఏదో ఒకచోట, ఏదో కారణాన్ని పురస్కరించుకుని చట్టాన్ని ఉల్లంఘించని దినమంటూ దాదాపు లేకుండా పోతున్నది. విజ్ఞులైనవారిని ఈనాడు ప్రధానంగా కలవరపరుస్తున్న సమస్య ఇదే. ఈ ఆవేదనతోనే మొన్న అలహాబాద్ హైకోర్టు శతవార్షికోత్సవాల సందర్భంలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ చట్టాలపట్ల గౌరవాన్ని పెంపొందించుకోవాలని దేశ ప్రజలకు మరొకసారి విజ్ఞప్తి చేశారు.

దేశంలో శాసనోల్లంఘన వాతావరణం ఏర్పడడానికి ప్రభుత్వాల బాధ్యత లేదనడానికి వీలులేదు. ఇటీవల ఒక సంపాదకీయంలో మేము వివరించినట్టు, ఆచరణసాధ్యం కాని శాసనాలను చేయడం ద్వారా, ఆచరణసాధ్యమైనా అమలుజరిపే ఉద్దేశం తమకే పూర్తిగాలేని శాసనాల ద్వారా, కొన్ని సందర్భాలలో తాము చేసిన శాసనాలను తామే ఉల్లంఘించడం ద్వారా మన ప్రభుత్వాల నాయకులు ఇట్టి వాతావరణం ఏర్పడడానికి కారకులైనారు. "యథారాజా తథా ప్రజా" అన్న సూత్రాన్నిబట్టి చట్టాలపట్ల ప్రజలలో గౌరవభావం సన్నగిలిపోతున్నది.

ఇది బాధాకర మనడంలో సందేహం లేదుగాని, శాసనోల్లంఘనం తరచుగా శాంతి భద్రతలకు భంగకరమైన రూపాలు ధరించడం మింత బాధ కలిగిస్తున్నది. ప్రభుత్వాలు చేసే శాసనాలు గాని, తీర్పులు గాని ప్రజలలో అందరికీ, అన్ని సందర్భాలలోను ఆమోదయోగ్యమైనవి కాకపోవచ్చు. వాటిని తమ కనుకూలంగా మార్పించాలన్నకోరిక ప్రజలలో ఏ వర్గానికి ఆ వర్గానికి వుండడంలోకూడా తప్పులేదు. కాని, ఇందుకు వారుచేసే ప్రయత్నం శాంతియుతంగా, చట్టరీత్యాగా వుండవలసిందేతప్ప దౌర్జన్యపూరితంగావుండకూడదని వీలులేదు. అయితే ప్రతిసారి జరిగే ఎన్నికలు శాంతియుతమైన ఇట్టి మార్పులకు అవకాశం కలగజేస్తాయి. ప్రజలు తమ కిష్టమైన పార్టిని గద్దె నెక్కించడానికి, చట్టాలను అధికసంఖ్యాకుల అభిమతానికి అనుగుణంగా రూపొందించుకొనడానికి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలే ప్రధాన సాధనాలు. అయినప్పుడు ప్రజలలో ఏ వర్గంగాని శాంతియుతంకాని పద్ధతుల జోలికి పోవలసిన అవసరమే లేదు.

అయితే ఇందుకు విరుద్ధమైన వాతావరణం దేశంలో ప్రబలుతూ వుండడమే ఆందోళనకరంగా తయారైంది. ఏ పార్టీ అధికారానికి వచ్చినప్పటికీ చట్టాన్ని అనుసరించి — అది ఏ చట్టమైనా కావచ్చు, దాన్ని ఏ విధంగానైనా మార్చుకోవచ్చు — పరిపాలించవలసిందేకదా. అట్టి పరిపాలన చట్టాన్ని ప్రజలు గౌరవించినప్పుడే కదా సాధ్యం? ఇందుకు విరుద్ధమైన భావాలకు దోహదం చేయడం ఎంతవరకు సమంజసమో రాజకీయ పక్షాలన్నీ ఆలోచించుకోవడం అవసరం.

భుట్టో ప్రలాపాలు

ఇండియా పట్ల విద్వేషం తప్ప పాకిస్తాన్‌కు వేరే విదేశాంగ విధానమంటూ లేనట్టు కనిపిస్తుంది. ఏ దేశంతో స్నేహం కుదుర్చుకున్నా, దీనితో విరోధం పెట్టుకున్నా ఇదొక్కటే దాని విదేశాంగవైఖరిని నిర్ణయించేది.

అంతరంగికంగా కూడా ప్రజలలో పలుకుబడి సంపాదించుకొనడానికి పాకిస్తాన్ నాయకులకు ఇండియా పట్ల విద్వేషమే ప్రధాన సాధనంగా పనికివస్తున్నది. ఇండియాను దూషించడంలో దాని నాయకులు లొకరితో ఒకరు పోటీలు పడుతున్నారు.

లాహోర్‌లో మొన్న భుట్టో చేసిన ప్రసంగం ఈ ధోరణిలోనే వుంది. "అనారోగ్య" కారణాలవల్ల అతడు విదేశాంగ మంత్రి పదవి నుంచి తప్పుకున్నాడు. ఈమధ్య అతని గొంతుక ఎక్కడా వినిపించడంలేదు. మొన్న ఉన్నట్టుండి ఇండియాపై దూషణ ప్రసంగంతో మొదటిసారిగా గొంతు విప్పాడు.

ఇప్పుడతడు పాకిస్తాన్‌లో అయూబ్ ఖాన్‌కు ప్రతిద్వంద్విగా నిలబడాలని ప్రయత్నిస్తున్నాడట. దీనికోసమే అతడు ప్రచార కార్యక్రమం ప్రారంభించినట్టుంది. అయూబ్ ఖాన్ కంటె తీవ్రంగా ఇండియాను దూషించడం మొదలుపెడితే తన వలుకుబడి పెరుగుతుందని అతని ఉద్దేశం కావచ్చు.

ఇటీవల అయూబ్ ఖాన్ లండన్‌లో చేసిన ప్రసంగాలలో ఇండియాపట్ల తన విద్వేష విషయంతా వెల్లగక్కాడు. ఇండియాను హిందూ రాజ్యంగా, దానితో సఖ్యత మన కెన్నటికీ పొసగనిదిగా అసంబద్ధ ప్రేలాపన సాగించాడు

అతనికంటె రెండాకులు ఎక్కువ చదివినట్టు నిరూపించుకొనాలని భుట్టో తాపత్రయం. పాకిస్తాన్ మనుగడకు ఇండియాను ప్రతిఘటించడమే ఏకైక మార్గమట ఇండియాను వీలైనన్ని విధాలుగా—రాజకీయంగా, దౌత్యరంగంలో, అవసరమైతే యుద్ధరంగంలో — అడుగడుగున ప్రతిఘటించడమే పాకిస్తాన్ తన ధ్యేయంగా పెట్టుకోవాలట.

ఇండియాను ప్రతిఘటించడం పాకిస్తాన్ కొత్తగా చేయవలసిన పనికాదు. మొదటి నుంచి అది చేస్తున్న పనే. భుట్టో ప్రసంగానికి హర్షధ్వానాలు చేసిన పాకిస్తాన్ విద్యార్థులకు ఏడాదిలోనే మతిమరుపు ఎందుకు వచ్చిందో గాని, గత సంవత్సరం యుద్ధరంగంలో కూడా పాకిస్తాన్ ఇండియాను ప్రతిఘటించింది; చావుకప్పి కన్ను లొట్టపోయే వరకు తెచ్చుకున్నది.

"ప్రతిఘటన" అంటూ భుట్టో తన ప్రసంగంలో వాడిన పదజాలం మొన్నటి వరకు ఇండోనీసియా నాయకులు మలేసియాపట్ల ఉపయోగించిన మాటలనే జ్ఞాపకం చేస్తున్నది. వారిలో ఒకరిది కోరలు పీకిన చందం కాగా, మరొకడు (సుకార్నోయో) మరణశిక్షకు ఎదురు చూస్తున్నాడు. ఇండియాను ప్రతిఘటించాలని పదేపదే నినాదం చేసేముందు పాకిస్తాన్ నాయకులు ఇండోనీసియా అనుభవాన్ని జ్ఞప్తిలో పెట్టుకోవడం మంచిది.

చైనాలో పేక్స్పియర్

సాంస్కృతిక విప్లవం పేరిట చైనాలో రెడ్ గార్డులు పేక్స్పియర్, విక్టర్ హ్యూగో మొదలైన ప్రసిద్ధ రచయితల గ్రంథాలు ప్రతులు వేలాదిగా దగ్ధం చేశారట. ఇది ప్రపంచ చరిత్రలోనే అపూర్వమైన "సాహిత్య దహనం"గా శ్రీ కె.పి.ఎస్. మీనన్ మొన్న న్యూఢిల్లీ సభలో వర్ణించారు.

పేక్స్పియర్‌ను విమర్శించి తరిమేయడం మాత్యూ ఆర్నాల్డ్ కీర్తి చాడుగాని, ఆయనను టాల్‌స్టాయ్, బెర్నార్డ్ షాల వంటి వారు కొందరు విమర్శించకపోలేదు. నైతిక దృష్టి నుంచి చూస్తే పేక్స్పియర్ రచనలకు విలువ లేదని వారి విమర్శ. అయితే చైనీస్ రెడ్ గార్డుల దృష్టిలో పేక్స్పియర్ కేవలం బూర్జువా రచయిత.

మరి ఈ బూర్జువా రచయితనే కమ్యూనిజం ప్రవక్త మార్క్స్ అమితంగా అభిమానించేవాడు. ఇంగ్లండు చరిత్రను పేక్స్పియర్ నాటకాలనుంచే తాను ఎక్కువగా తెలుసుకొన్నానని ఆయన అనేవాడట తన పరిశోధనలతో అలసి సొలసిపోయిన తర్వాత, ప్రతి సాయంకాలం కాలక్షేపానికి తన కుమార్తెతో "పేక్స్పియర్ ఆట" (ఏ వాక్యం ఏ నాటకంలోనిదో కనిపెట్టడ) ఆడుకునేవాడట.

మరి మార్క్స్ అనుయాయులమని చెప్పుకుంటున్న రెడ్ గార్డులకు పేక్స్పియర్ ఎందుకు పనికిరాలేదో? మరి కొన్నాళ్ళు పోతే వారు మార్క్స్ రచనలను తగలబెట్టినా ఆశ్చర్యంలేదు.

సూర్యుని మీద దుమ్ము చల్లితే, చల్లిన వారి కళ్ళలోనే పడుతుంది. పేక్స్పియర్ రచనలను దగ్ధంచేస్తే పేక్స్పియర్ కేమీ నష్టంలేదు. ప్రపంచంలో సాహితీప్రియులున్నంత కాలం ఆయన రచనలు నిత్యనూతనంగా భాసిస్తూనే వుంటాయి. వాటిని నిషేధించడంవల్ల ఆమేరకు నష్టపడేది చైనావారే.

ఇండో-చెక్ సహకారానికి ప్రాతిపదికలు

ప్రెసిడెంట్ నొవోట్నీ భారతదేశ పర్యటన, భారత చెకోస్లొవాకియా దేశాల సంబంధాలలో ఒక ప్రముఖ సంఘటన. ఈ ఉభయదేశాల సంబంధాలు, ఒక దశాబ్దంగా, ఎంతో స్నేహసామరస్య పూర్వకంగా వుంటున్నాయి.

భారతదేశంలోని అనేక ప్రాంతాలలో చెకోస్లొవాకియా పేరు ఇంటింటా వినిపిస్తుంది. కలకత్తాలోని మూడు పింగాణీ ఫ్యాక్టరీలకు, అలవాబాదు సమీపంలోని చుర్కా అనేచోట గల సిమెంటు ఫ్యాక్టరీకి, పానిపట్, మద్రాసు, అస్సాంలోని సంబంధార ఫ్యాక్టరీలకు చెకోస్లొవాకియా యంత్ర పరికరాలు సమకూర్చింది. చెకోస్లొవాకియా వప్పుచేసిన పరికరాలతో దేశంలో అనేక విద్యుత్శక్తి ఉత్పత్తి కేంద్రాలు నెలకొల్పబడ్డాయి. విద్యుత్శక్తి ఉత్పత్తి కేంద్రాల కవసరమైన టర్బైన్లు, తదితర పరికరాల ఉత్పత్తికి హైదరాబాద్‌లో ఒక పెద్ద ఫ్యాక్టరీ ఏర్పాటుచేయబడుతున్నది. తిరుచురాపల్లిలో హైప్రెషర్ బాయిలర్ల ఫ్యాక్టరీకి చెకోస్లొవాకియా యంత్ర పరికరాలను సమకూర్చింది. ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో ట్రాక్టర్ల ఫ్యాక్టరీ మోటారు సైకిళ్ళ ఫ్యాక్టరీ, తదితర ఫ్యాక్టరీలకు చెకోస్లొవాకియా యంత్ర పరికరాలను సమకూర్చింది. పై ప్రాజెక్టులన్నింటికీ యంత్ర పరికరాల కొనుగోలుకు చెకోస్లొవాకియా దీర్ఘకాలిక, ఋణాలను మంజూరు చేసింది.

భారత దేశంలో పరిశ్రమల అభివృద్ధికి, చెకోస్లొవాకియా విశేషంగా సహాయం చేస్తున్నది. సోషలిస్టు దేశాలలో, భారతదేశంతో ఆర్థిక సంబంధాలుగల వాటితో రసాయనద్రవ్యాల చెకోస్లొవాకియాదే ప్రముఖ స్థానం. పబ్లిక్ రంగంలో నిర్మించబడే కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులకు చెకోస్లొవాకియా సహాయం చేస్తున్నది చెకోస్లొవాకియాకు చెందిన కొందరు ప్రవీణులు భారత దేశంలో వుంది, ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి తోడ్పడుతున్నారు. భారతదేశానికి చెందిన సాంకేతిక సిబ్బంది విద్యార్థులు, చెకోస్లొవాకియాలో వివిధ కర్మాగారాలలో శిక్షణ పొందుతున్నారు. బెంగళూరులోని కేంద్ర యంత్రపు పరిముల్లు ఫ్యాక్టరీ చెకోస్లొవాకియా భారత ప్రభుత్వానికి బహుమతిగా యిచ్చింది.

రాంచీలో నిర్మాణంకావున్న ఇనుపరేగు నిర్మాణాలు, ఫౌండ్రీ, ఫోర్జ్ 1969 లో పూర్తికాగలవు. అగ్నేయాసియాలో అంతటి భారీ నిర్మాణం వుంటబోదు, రాంచీలో నిర్మించబడుతున్న భారీ యంత్రపు పరిముల్లు ఫ్యాక్టరీకూడా గణనీయమైనది. రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక, వైజ్ఞానిక వాణిజ్య రంగాలలో ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు దృఢతరమయినాయి. శాంతికాలపు ప్రయోజనాలకు అణుశక్తి వినియోగం విషయంలో ఈ రెండు దేశాలు ఇటీవలే ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. యంత్రపు పరిముల్లు, వ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్లు, విద్యుత్శక్తి కేంద్రాలకవసరమయిన పరికరాలు, మొదలయినవాటిని చెకోస్లొవాకియా ఎగుమతి చేస్తున్నది. ఏటా అనేక వేల టన్నుల ఇనుము ఖనిజం, మాంగనీసు, అభ్రకం, నూనెపిట్టు, తేయాకు, మిరియాలు భారతదేశం నుంచి చెకోస్లొవాకియా దిగుమతి చేసుకుంటున్నది. జనసమర, వస్త్రాలు ఇంజనీరింగు పరికరాలను కూడ ఇటీవల నుంచి అదేశం దిగుమతి చేసుకుంటున్నది.

ఈ సహకారం క్రమంగా అభివృద్ధంగా పెంపొందడానికి వీలుగా ఈ ఒప్పందం కాలపరిమితిని 1970 వరకు పొడిగించారు. పరిశ్రమల స్థాపన విషయంలో ఉభయ దేశాలమధ్య సహకారం పెంపొందించే దృష్ట్యా ఆర్థిక, వాణిజ్య, సాంకేతిక రంగాలలో పరస్పరం సహాయం అందజేసే విషయం పరిశీలించేందుకు ఉన్నతాధికారులగల ఉభయదేశాల ప్రతినిధులతో సంయుక్త సంఘం ఒకటి ఏర్పాటు చేశారు. ఈ సంఘం ఆర్థిక ఒప్పందాలు ఎలా అమలు జరుగుతున్నది పరిశీలించి ఆయా సమయాలలో కొత్త ఒప్పందాలు కుదుర్చుకోడానికి ప్రయత్నిస్తుంది. ఇతర రంగాలలో కూడా సహకారం పెంపొందించడానికి ఈ సంఘం కృషిచేస్తుంది. చెకోస్లొవాకియా భారత దేశానికి ఇప్పటికే రెండు ప్రధాన రంగాలలో యంత్రాల నిర్మాణంలోను, విద్యుదుత్పాదక పథకాల విషయంలోను సహాయం చేస్తున్నది.

ప్రపంచ యుద్ధానంతరం గత రెండు దశాబ్దాలలో చెకోస్లొవాకియా అతి శీఘ్రంగా పారిశ్రామికాభివృద్ధి సాధించింది. ప్రపంచ జనాభాలో చెకోస్లొవాకియా జనాభా 0.4 శాతం మాత్రమే అయినా ప్రపంచం మొత్తం మీద వున్న పరిశ్రమలలో 2.5 శాతం ఈ దేశంలో వున్నాయి. యంత్రాల ఉత్పత్తి విషయంలో ఈ దేశానికి ప్రపంచంలో 10 వ స్థానం. తదితర యంత్రాలు, సామగ్రుల ఉత్పత్తి విషయంలో ఈదేశం అమెరికాను మించింది ఈ విషయంలో చెకోస్లొవాకియా అయిదవస్థానంలోనుంచింది. ఈదేశంలో జీవనప్రమాణాలు చాలా మెరుగ్గావున్నాయి. ఇరుప్రజలలో ప్రతి ముగ్గురికి ఒకటి చొప్పున రేడియోలు, ప్రతి ఏడుగురికి ఒకటి చొప్పున టెలివిజన్ సెట్లు, ప్రతి అయిదుగురికి ఒకటి చొప్పున బట్టలుతికే యంత్ర సాధనాలు, ప్రతి పదిహేనుగురికి ఒకటి చొప్పున శీతలీకరణ యంత్ర సాధనాలు, ఉన్నాయి; దీనిని బట్టి ప్రజల ఆర్థికస్థితిని ఊహించుకొనవచ్చు.

కమ్యూనిస్టు శిబిరాలకేగాక ఇతర మిత్రదేశాలకు కూడా సహాయం చెయ్యాలని చెకోస్లొవాకియా నిర్ణయించుకొన్న తరుణంలో భారతదేశం ఆ దేశంనుంచి పెద్ద ఎత్తున సహాయం స్వీకరించడానికి సిద్ధపడింది. ఇప్పటివరకు భారతదేశానికి ఆ దేశం రూ. 85 కోట్లు అప్పుగా ఇచ్చింది. ఇప్పటివరకు భారత, చెకోస్లొవాకియా దేశాలమధ్య రూ 46 కోట్ల విలువ మేరకు వాణిజ్యం జరిగింది.

రాజకీయ రంగంలో కూడా ఉభయదేశాలమధ్య సహకారం పెంపొందింది. భారత, చెకోస్లొవాకియా దేశాలు ప్రపంచంలో విరుద్ధ దేశాలమధ్య స్నేహం సామరస్యం పెంపొందించవలెయ్యడానికి, శాంతియుత సహజీవన సిద్ధాంతాలను ఇంకా ఎక్కడ దేశాలు ఆమోదించి, అమలుపరచేలా చెయ్యడానికి, ప్రపంచ శాంతి సాధించడానికి అవిచ్ఛిన్నంగా తీవ్రకృషి చేస్తున్నాయి.

భారత, చెకోస్లొవాకియా దేశాలమధ్య సాంస్కృతిక సంబంధాలు ఈనాటివికావు. 1935లో నెహ్రూ చెకోస్లొవాకియా సందర్శించాడు. అంతకుముందు 1921లో ఒకసారి, 1923లో మరోసారి విశ్వకవి రవీంద్రనాథ టాగోర్ చెకోస్లొవాకియా సందర్శించాడు. అప్పటినుంచి ఉభయ దేశాల మధ్య స్నేహం ప్రారంభమైంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1956లో భారత ప్రధాని నెహ్రూ చెకోస్లొవాకియా సందర్శించినప్పటినుంచి ఉభయ దేశాల మధ్య స్నేహ సంబంధాలు శీఘ్రంగా దృఢతరమయ్యాయి. అది మొదలు అనేకసార్లు భారతదేశ నాయకులు చెకోస్లొవాకియా, చెకోస్లొవాకియా నాయకులు భారతదేశం సందర్శించడం జరిగింది. గత సంవత్సరం ఆరంభంలో చెకోస్లొవాకియా ప్రధాని శ్రీ లొనార్డ్ భారతదేశం వచ్చారు. 1965 అక్టోబరులో రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చెకోస్లొవాకియా సందర్శించి వచ్చారు. చెకోస్లొవాకియా అధ్యక్షులు నేడు భారతదేశం వచ్చారు. వీటి అన్నింటి పరిణామంగా ఉభయదేశాల మధ్య స్నేహ సంబంధాలు మరింత దృఢతరగలవని ఆశిస్తున్నాడు.

భూకంపాలు - ముందుగా తెలుసుకొనగలమా?

కిటికీ తలుపులు కొట్టుకుంటాయి, బీరువాలలోవున్న గిన్నెలు ధ్వనిచేస్తాయి, భూమి వణకుతుంది. గోడలు కదులుతాయి - అదే భూకంపం! దుష్టాత్మలు వున్న భూప్రకంపన సూచక యంత్రాలు ఏటా 3000 ప్రకంపనాలవరకు నమోదు చేస్తున్నాయి. అయితే వాటిలో ఐదారుగురం అత్యల్ప ప్రకంపనాలే మనకు తెలిసే భూ ప్రకంపనలు చాలా అరుదుగా వస్తాయి. అవి సంవత్సరంలో పదో ఇరవయ్యో వుంటాయి. ఎక్కువ నాశనం కలగించే భూకంపాలు పదేళ్ళకొకసారో, మూడు సంవత్సరాలకు ఒకసారో సంభవిస్తాయి,

భూకంపాలు ఎప్పుడు సంభవిస్తాయో, ఎక్కడ సంభవిస్తాయో ముందుగానే తెలుసుకోవడం సాధ్యమేనా?

తాష్కెంట్‌లో భూకంపం సంభవించడానికి ముందు పక్షులు, జంతువులు అల్లకల్లోలం చెందినట్టు, కలవరపడినట్టు పత్రికలలో వార్తలు వచ్చాయి, కాని ఈ మానవజ్ఞానమన్న భూకంపాన్ని గురించి జోస్యం చెప్పడానికి శాస్త్రజ్ఞులు ప్రయత్నించడం కష్టతరమైనదే. అయితే వాటిని గురించి తెలుసుకోవడానికి మార్గం ఏమిటి? భూకంపాలకు దారితీసే నిర్మాణాలను గురించి, భూ ప్రకంపన శాస్త్రాన్ని గురించి పరిశోధనలు జరిపే తత్వికి సిద్ధాంతశాస్త్ర పద్ధతులు చెందిన నిపుణులే పనిచేసే యూనిఫ్ అని మమదరియేవ్ ఆ విషయంపైనే పరిశోధన చేస్తున్నారు.

భూకంపాలతో సహ ప్రకృతిలో జరిగే అన్ని రకాల సంఘటనలకు ఒక పద్ధతి వుంటుంది. మమదరియేవ్ ఒక లాగోరిథమ్ దగ్గర్నుండనీ తీసుకోవడం. ఒకదిన్న ప్రదేశాన్నే తీసుకుని అక్కడ సంభవించే భూకంపాలను గురించి పరిశీలించాలని నిశ్చయించుకున్నాడు. ఈ పరిశీలనలో అయన అత్యంత సున్నితమైన శాస్త్రీయపరికరాలు కూడా సమకూరే చేయగలడని, బలహీన భూ ప్రకంపనంపైకి మన దృష్టిని కేంద్రీకరించాడు. భూగోళపు పై పొరలలో జరిగే మార్పులను ప్రతిఫలించే చిన్నచిన్న ప్రకంపనలను బాలాయంది భూకంప శాస్త్రజ్ఞులు అశక్యంచేస్తారు.

1963 లో తజికిస్తాన్‌లోని గిస్సార్-దిర్గగ్ అల్ జిల్లాలో సంభవించిన 1700 భూ ప్రకంపనాలను పరిశీలించేటప్పుడు తొలిసిద్ధయాలు చేయబడ్డాయి. భూ ప్రకంపన కాలవ్యవధి క్రమశిక్షణగా ఒకేవిధంగావుండవని, కాలంతోపాటు మారుతూ వుంటుందని ఆయన అభిప్రాయపడుతున్నారు. భూకంపాలు సమస్థాల వ్యవధులతో సంభవిస్తాయని అనేక మంది నిపుణులకున్న అభిప్రాయాలకు ఇది విరుద్ధంగా వుంది.

ఈ సిద్ధాంతాన్ని ఆయన 1953 నుంచి తెలుసుకున్నారు తజికిస్తాన్‌లో దాదాపు 10 వేల భూ ప్రకంపనను ఆయన పరిశీలించారు. ఆయన జరిపిన ప్రయోగాలకు అక్కడి ప్రకృతి చాలా తోడ్పడింది.

తీవ్ర భూకంప కేంద్రంనుంచి 80 కిలోమీటర్ల దూరంలోగల చిన్న ప్రదేశాన్ని తీసుకుని ఆయన పరిశోధనలను జరిపాడు.

ఒక ప్రాంతంలో వదే వదే సంభవించిన భూకంపాల తేదీలను నమోదు చేసి, ఆ ప్రాంతంలో ఇంతకు ముందు అలాంటి భూకంపం సంభవించిన తేదీ తెలిసివుంటే అక్కడ తిరిగి తీవ్రమైన భూకంపం ఎప్పుడు సంభవిస్తుందో జోస్యం చెప్పవచ్చునని మమదరియేవ్ అభిప్రాయ పడుతున్నాడు.

తీవ్రమైన భూకంపం సంభవించేముందు చిన్నవైన ప్రకంపనలు పూర్తిగా ఆగిపోతాయి, లేదా ఒకటి రెండు మాత్రమే సంభవిస్తాయి, అంటే, యంత్రాలు సమోదు చేసే ప్రకంపనలేవన్న మాట మరచిపోకూడదు

ఈ క్రమవిధానాలన్ని భూగోళపు అంతరాలలో జరుగుతాయి. వదే వదే సంభవించే భూకంపాల కార్యక్రమం వాటిని ప్రతిబింబిస్తుంది. దురదృష్టవశాత్తు ఈ కార్యక్రమాన్ని తెలుసుకోవడానికి చాలా కాలం పడుతుంది. మన సీస్మిక్ కేంద్రాలు సేకరించే సమాచారాన్ని పరిశీలించి విపరీతంగా వ్యాఖ్యానించడానికి కొన్ని నెలలు, ఒక్కొక్కప్పుడు కొన్ని సంవత్సరాలుకూడా పడుతుంది,

ఒక పరతుమీద, తీవ్ర భూకంపం సంభవించేటప్పుడు జోస్యం చెప్పవచ్చునని మమదరియేవ్ రుజువుచేశారు. సీస్మిక్ కేంద్రాలు సేకరించే సమాచారాన్ని ఎలెక్ట్రానిక్ గణక యంత్రాల సహాయంతో వెంటనే పరిశీలించి వివరించాలి. అప్పుడు పునరావృతమయ్యే భూకంప కార్యక్రమం మనకి తెలుస్తుంది.

మధ్యఆసియాలోని భూకంప శాస్త్రజ్ఞులు మమదరియేవ్ పరిశోధనల వల్ల ఆసక్తిని చూపుతున్నారు. ఈ సంవత్సరం జూన్ నెలలో ఆయన తాష్కెంటుకు ఆహ్వానించబడ్డాడు. అక్కడి ప్రకృతే. ఆయన సిద్ధాంతంపై తీర్పుచెప్పే "న్యాయాధికారి"అయింది. జెబ్ విజానశాస్త్ర పరిషత్తు భూతత్వశాస్త్ర పరిశోధక సంస్థకు ఆయన ఒక వివేచకుని నమోదుచేశారు.

భూకంపాలు ఎప్పుడు సంభవించేది జోస్యం చెప్పడానికి అవకాశాలను కలుగజేస్తాయని, ఆ పరిశోధక సంస్థ అధిపతి, యెవ్‌దోకియా బుర్యాక్యా భావిస్తున్నారు. భూకంపాలను గురించి పరిశీలించడంలో తజిక్ శాస్త్రజ్ఞులైన మమదరియేవ్ అనుసరించే పద్ధతికి, దాని పరిణామాలకు తుర్కుమన్ భూకంప శాస్త్రజ్ఞులు కూడా ఎక్కువ విలువ నిస్తున్నారు.

అదేవిధంగా పనిచేసే ఎలెక్ట్రానిక్ గణక యంత్రాలు కనక సీస్మిక్ పరిశోధక కేంద్రాల సహాయానికివస్తే తీవ్ర భూకంపాలు సంభవించడానికి రెండు మూడు రోజులకు ముందుగానే వాటిని గురించి సమగ్రంగా జోస్యం చెప్పడానికి వీలవుతుంది.

ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి పథకాల సమన్వయం

వ్యవసాయ ఆధునికీకరణకు అవసరమని కేంద్రమంత్రి శ్రీ అశోకమెహతా వివరణ

నిర్మాణం చివరిదశలో వున్న ప్రాజెక్టులకు పూర్తి సహాయం కావాలని శ్రీ కె. ఎల్. రావు సూచన

న్యూఢిల్లీ, నవంబరు 26 —

భారతీయ వ్యవసాయం అధునికీకరణకు ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి పథకాలను మేళవించి నిర్వహించవలసినదిగా కేంద్ర ప్రణాళిక శాఖామంత్రి శ్రీ అశోకమెహతా ఇంజనీర్లకు విజ్ఞప్తి చేశారు.

కేంద్ర జల, విద్యుచ్ఛక్తి బోర్డు 39 వ వార్షిక సమావేశానికి శ్రీ అశోకమెహతా ప్రారంభోపన్యాసంచేస్తూ, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి పథకాల మధ్య సమన్వయం సాధించడం ఇండియా ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అని అన్నారు.

వచ్చే పదిహేను సంవత్సరాలలో నీటిపారుదల పథకాలకు ఇండియా అయిదు వేల కోట్ల రూపాయలను విద్యుచ్ఛక్తి పథకాలకు 120 కోట్ల రూపాయలను వ్యయపరచవలసి వుంటుందని అయన అభిప్రాయపడ్డారు.

"ఇది బ్రహ్మాండమైన నిర్మాణ కార్యక్రమం. దానిలో మనం ప్రధాన పాత్రను తీసుకొనవలసివుంటుంది. ఈ కార్యక్రమం ద్వారా గరిష్ఠ పరిమితిలో పరిణామాలను పొందేరంగా సాధించగలమన్నదే ప్రశ్న" అని ఆయన అన్నారు.

నాల్గవ ప్రణాళిక కేటాయింపులపై వారి (మిగతా 8 వ పేజీలో)

పిత్తందారు

"అభ్యర్థుల అర్హతలు"

జనవాక్యం

తెనాలి బస్సుస్టాండు విస్తరణ అవశ్యకత

తెనాలిలో బస్సు ట్రాన్స్‌పోర్టును జాతీయం చేసి ఎ. టి. సి. కాలమయినా ఇతరత్రా కనీస సౌకర్యాలతో బస్సుస్టాండును ఏర్పరచలేకపోయారు. ఇప్పుడువున్న బస్సుస్టాండు ఎంతో ఇరుకుగా, అసౌకర్యంగా వున్నది. తిరునాళ్ళలో జనసమర్థనయితే జీవితాలు ఎండకు ఎండుతు, వానకు తడుస్తూ తుమ్ములో, దగ్గులో విలవిలవుంటలేక నానాఅవస్థలు పడుతున్నారు పనిపిల్లలు, వృద్ధులతో ప్రయాణంచేయడం చాలా దుర్భరంగావున్నది.

ప్రయాణీకులకోసమని వున్న కొద్దిపాటి రేకులషెడ్డులో కొంతభాగాన్ని డిపార్టుమెంటు వారే వుపయోగించుకొంటున్నారు. మిగిలిన కొద్దిభాగం ఎంతోమందికి చాలదు. అందులో కూర్చుంటే కావలసిన బస్సు రానానస్తుంది; పోనూపోతుంది. మరుగుదొడ్ల సౌకర్యం కూడా సరిగాలేదు. ఇది తాత్కాలిక స్టాండింగే నని అధికారులంటారు, శాశ్వతంగా స్టాండింగ్ ఎప్పటికి ఏర్పడుతుందో చెప్పరు.

టికెట్లు ఇవ్వడానికి ఏర్పరచిన కొద్దిపాటి పెట్టెలోనుంచి బుకింగ్ జరిపేయడం ఎండవేళ, వానవేళ నిలుచుండి పనిచేయడం బస్సు వచ్చి ఇస్తుంటాయి. అది తెలుసుకుని మనం టికెట్లు సర్దుకుని బస్సువద్దకు పరుగెడితే ఒక్కొక్కసారి నిలబడడానికి కూడా ఆ బస్సులో జాగా వుండదు ఇలాంటికి ఇంకా అనేక అసౌకర్యాలతో ప్రయాణీకులు చాలా బాధలు పడుతున్నారు. తెనాలి పట్టణంలోని బస్సుస్టాండింగ్‌లో ఇలాంటి దుర్భర పరిస్థితులు వుండడం లోపమేనియం.

ఇందుకు సంబంధించిన ఆర్. టి. సి. అధికారులు ఈ అసౌకర్యాలను తొలగించి వెంటనే కొత్త బస్సు స్టాండును ఏర్పరచవలసినదిగా కోరుతున్నాను. తెనాలి పురప్రముఖులు, నాయకులు ప్రజాహితవంతులు, వ్యక్తులు ఇందుకు కృషి చేయవలసినదిగా పనని చేస్తున్నాను.

బాసిరెడ్డి వెంకట నాగేశ్వరరావు,
శేకూరు, గుంటూరు తాలూకా.

* * *

చెక్ పోస్టులవద్ద రైతులు ఇబ్బందులు

కమర్షియల్ టాక్స్ అధికారులు చెక్ పోస్టుల వద్ద రైతులను తాము రైతులైనట్టు గ్రామాధికారుల ధృవ పత్రాలను చూపమని, అలా చూపిన సందర్భాలలో అది గ్రామాధికారిదవునో కాదో అనే శంకతో, వెలిబుచ్చుతూ కృత్రిమ కారణాలతో పెనాల్టీలు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఉద్యోగుల ఈ విధమైన దర్యాప్తుల్లో రైతులకు చెప్పకు ఇబ్బందులకు గురవుతున్నారు

రైతు స్వయంగా అధికారుల ఎదుట వుంటే "నేను వ్యాపారిని కాదు, రైతును" అని చెప్పి పేరు, ఊరు మొదలైన వివరాలతో వారికి అవసరమైన కాగితాలలో "డిక్లరేషన్" ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ విచారించి గ్రామాధికారిని చెప్పనదే కాగితం కావాలని కోరడం వారి సందేహ విస్తృతికి అది విధంగా తోడ్పడుతుందో దురదృష్టం. ఏ గ్రామానికి ఎవరు గ్రామాధికారులో వారికి తెలియదు. వారి సమానా సంతకాలు వారి వద్ద వుండవు. అనుక్షణం ప్రతి వ్యక్తికి ధృవపత్రాలు (స్టాంపోర్టులవలె) ఇవ్వడానికి ఏ గ్రామాధికారికైనా సాధ్యపడుతుంద

ఆంధ్రజ్యోతి
ఆదివారం అనుబంధం

విభిన్నసిద్ధాంతాల తెరవెనుక జకీయుప్పర్ల అవ్యాశవాదం

రాజకీయ [illegible] మతవాదు [illegible] గాను [illegible] వేరు పరిణామ పరైనవారికాదని చెప్పవలసివస్తున్నది.

ఉదాహరణకు, మొన్న కేంద్ర మంత్రి వర్గంలోని మితవాద రాజకీయ పక్ష [illegible] చెప్పబడుతున్న శ్రీ ఎస్. కె. పాటిల్ వంటి వారి విమర్శల పలితంగా వర్గమంతటి శ్రీ పంచాన వామపక్షీయులిగా పరిణమిస్తున్నారు. అయితే, దేశ రక్షణ కుంభకోణాలపై విచారణకు ఆదేశ వామపక్షవాదులిలా లేరన్న ప్రకటన చేయించినవ్వరు అయనను మితవాది అని ఎవ్వరు అనిందించలేదు.

కాని, పదిహేను సంవత్సరాల క్రితం బొంబాయిలో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ మొరార్జీ దేశాయిని ఎదిరిస్తున్నప్పుడు శ్రీ పాటిల్‌ను కొన్ని వామపక్ష పత్రికలే వామపక్ష వాది అని అభివర్ణించాయి!

ఏ రాజకీయ పేత్త ఏ ఆర్థిక వ్యవస్థ [illegible] ఏలాటిదో వస్తు ఎన్నికలే బయటపెడతాయి. వాస్తవ మేమంటే, సోషలిస్టు అనే పదాన్ని శ్రీ నెహ్రూ ప్రాచుర్యగామార్చారు. అప్పటినుంచి ప్రతి వారి ఆ పదాన్ని తమకు తగిలించుకొనడానికి ఆసక్తి చూపుతున్నారు.

హిందూ సోషలిజం : ఇస్లామ్ సోషలిజం

ఇది కేవలం కాంగ్రెస్ పార్టీని పట్టుకున్న దుర్గతి మాత్రమే కాదు. "హిందూ సోషలిజం", ఇస్లామిక్ సోషలిజం" లను [illegible] మన [illegible] వున్నాయి. ఆ మాటలకు అర్థమేమిటో వాటికే తెలియదు! చివరికి వంటాలు [illegible] తీసుకువచ్చిన సాదువులు కూడా సోషలిస్టు సమాజాన్ని ప్రజలకి వ్యాఖ్యానించడానికి ఒక సంస్థను నెలకొల్పుతున్నారు కూడా!

కాంగ్రెసులో కూడా సోషలిజం పేరుతోనే వర్గాలు రాజకీయాలు నడుస్తున్నాయి. ప్రతివర్గం తానే నిజమైన సోషలిజాన్ని సాధించగలనంటున్నది.

ఉదాహరణకు, వామపక్షవాది అయిన శ్రీ కృష్ణమేనన్ తనకు క్రితంటి ఎన్నికలలో అత్యధికమైన వోట్లను వేసిన ఉత్తర బొంబాయి నియోజక వర్గం కొనాలని పట్టుబడుతున్నారు. అంటే తాను సోషలిస్టు కాబట్టి తనకు అన్నివోట్లు వచ్చినట్లు అయన అభిప్రాయం.

అయినా, ఆయనకు కాంగ్రెసు టిక్కెట్టు లభించలేదు. స్థానికుడికే టిక్కెట్టు విశ్వాసపాత్రుడు బొంబాయి కాంగ్రెసు కమిటీ తీర్మానించింది ఇది కూడా సోషలిస్టు సిద్ధాంతమే!

మొరార్జీదేశాయ్ సోషలిజం

శ్రీ మొరార్జీదేశాయ్ కూడా తన సోషలిస్టు సిద్ధాంతాన్ని రూపొందించారు. ఆయన

శ్రీ
కాత్యాయన్

సోషలిజంలో వ్యక్తిగతమైన చొరవకు, ఆచారాలకి అవకాశం హెచ్చుగా వుంటుంది. ఉపయోగించడం, ఎక్కడకు ఎలాంటి [illegible] వుంటాలాంటి సోషలిజాన్ని నెహ్రూ ఒక జీవన విధానం [illegible] కొనాడు. అది ఇప్పుడు ఒక వినాదంగా తయారై [illegible] ఈ వినాదం ప్రజలకి మన్నాన్ని పొందివసుటకు [illegible] దీన్ని [illegible] వర్గాలు ప్రజలను [illegible] పోలేదు. అయితే, ఈ వినాదం పెనక అనేక [illegible] ప్రయోజనాలు వున్నాయి. ఈ వివాదం వెనుక పెట్టబడిదార్లు, మధ్యతరగతివారు, [illegible] వున్నారు.

కాని, సోషలిజాన్ని కోరుతూ ఒక్క వ్యక్తంత్రపార్టీయే. ఇక సోషలిజాన్ని బుద్ధి పూర్వకంగానే వివరిస్తున్నది. అయితే ప్రజలకు సోషలిజం వల్లగల మోజువల్ల అది తమ మితవాద ఆలోచనా పోకడలపైన ప్రజలను తార్కిక పడకుండా లాక్కెళ్లగలదని భావిస్తోంది. ఈ [illegible] శక్తులను ఆకర్షించి, తన వైపు ఏమీకరించింది. వీటిలో స్వాతంత్ర్య శక్తులు ముఖ్యమైనవి. కాంగ్రెసు ట్రస్టీ శ్వేత కలవాడు, దాన్ని పోటీపడుతూ నిలబడి వాడు వున్నాడు.

విశ్వాస లేని ఆదర్శాలు

వీరికి ఆదర్శాలపట్ల ఏమీ విశ్వాసం లేదు. ఏదో కాంగ్రెసును దెబ్బతీయడమే వీరి ఆదర్శం. కాగా, ఒక సాధారణ కాంగ్రెసు వాడికి సోషలిజమంటే ఎంత తెలుసో, స్వతంత్రపార్టీ వ్యక్తికి స్వేచ్ఛా జీవనమంటేనే కూడా అంతే తెలుసు తన అభిప్రాయాలు తనకే సరిగా తెలియవన్నారు ఇతరులు పక్షం నేమి చెప్తారు?

ఇందువల్లనే, నేడు మన రాజకీయ, సాంఘిక జీవితాలు ఇలా వున్నాయి, ఒక ఆదర్శమంటూ లేదు. వున్నా, దానివిషయ [illegible] పూర్తిగా అర్థం కాదు. ఎటు నడవాలో, ఏవైపుగా ప్రయాణించాలో తెలియదు ఇందువల్ల అటు పెట్టుబడిదారుకు, ఇటు కార్మికుడికి, అటు వ్యాపారస్తుడికి, ఇటు వ్యవసాయదారుడికి, అటు ఉపాధ్యాయుడికి, ఇటు విద్యార్థి వర్గం కలగుతున్నది ఇందువల్లనే, మన దేశం నేడిలా వుంది. గమ్యం తెలియని ప్రయాణం చేస్తున్నది. అందువల్లనే, నేడు మన ఆర్థిక పాలిసీ, సాంఘిక, రాజకీయ రంగాలలో ఒక విరమైన స్తబ్ధత ఏర్పడింది.

కాంగ్రెసు ఇంతకాలంగా అధికారంలో వుండగలిగినదంటే, ప్రజాశక్తి దానిలో కేంద్రీకరించబడివుంది. ఇప్పుడు వివిధపార్టీలుకున్నది ఇందువల్ల, మిగిలిన పార్టీలు దాని స్థానాన్ని ఆక్రమించాలంటే, అవి ప్రజాశక్తిని వంపాదించాలి.

అయితే మరొక ఆనవాల్ ఎన్నికలు సమీపిస్తున్నకొద్దీ ఇతరపార్టీలలో అంతర్యుద్ధాలు ఆదర్శ చైతన్యం కనిపించకపోతే వామపక్షాలన్నీ సమైక్యం కావడానికి ప్రయత్నిస్తున్నాయి. అలాగే మితవాదులలోని పార్టీలు పొత్తులు ప్రయత్నిస్తున్నాయి. కాని, వీటి వల్ల ప్రయోజనం లేదు.

రాజకీయ పేత్తలు ప్రజలను చైతన్యవంతులను చేసేముందు తమ ఆదర్శంలో తమకే ముందు పూర్తిగా నమ్మకం వుండేటట్టు చూసుకోవాలి.

దేశంలోని ఈ రాజకీయ స్తబ్ధతపోవడానికి మరొక అయిదేళ్ళు పడుతుందేమో! అప్పటి వరకు అన్ని రాజకీయ పార్టీలు ఇదేపరిస్థితిలో వుంటాయేమో!

రాజకీయ ప్రవాసంలో వున్న

మాజీ రష్యన్ అధినేతలు

ఒకప్పుడు వారు సోవియట్ యూనియన్‌లో చాలా ప్రముఖ వ్యక్తులు. కాని, నేడు రాజకీయంగా వారు అనామకులు. వీరిలో ఒక్కరు తప్ప మిగిలిన వారందరు ప్రజాజీవితం నుంచి వైదొలగారు. వీరందరు పాలం పెన్షన్ తీసుకొంటున్నారు.

ప్రముఖులైన బుల్గానిన్, మోలోటోవ్, కగనోవిచ్, మార్షల్ బుల్గానిన్ నేడు

శ్రీ
హెచ్ మెన్‌రే

మాస్కో పార్కులలో మామూలు వ్యక్తులవలె తిరుగుతున్నారు

ఎనిమిది సంవత్సరాల క్రితం మార్షల్ బుల్గానిన్ సోవియట్ ప్రధాని. కృష్ణచెవ్‌తో కలసి ఈయన లోగడ ఇండియా, బర్మా, ఇండోనేషియా, బ్రిటన్‌లు పర్యటించాడు. 81 సంవత్సరాల వయస్సుగల బుల్గానిన్ ఇప్పుడు మాస్కోలో ఒక చిన్న ఇళ్లలో నివసిస్తున్నాడు.

మోలటోవ్

ఒకప్పుడు స్టాలిన్‌కు కుడిభుజమైన మోలటోవ్ ఇప్పుడు ఆస్ట్రియా రాయబారిగా ఒక రెండు గదుల ఇంట్లో వుంటున్నాడు రష్యా ప్రభుత్వ నిర్మాణంలోను, విదేశాంగ విధాన నిర్ణయంలోను ఆయన స్టాలిన్‌కు 25 సంవత్సరాలపాటు కుడిభుజంగా వున్నాడు. కృష్ణచెవ్ అధికారంలోకి వచ్చిన తర్వాత మోలటోవ్‌ను బుడాపెస్ట్‌లోని రష్యా రాయబారిగా నియమించాడు. నిమ్మట ఆయన విరోధులలోని అంతర్జాతీయ అణుశక్తి సంస్థలో రష్యా ప్రతినిధిగా నియమించబడ్డాడు.

రుషకోవ్

వది సంవత్సరాల క్రింద మార్షల్ రుషకోవ్ సోవియట్ రష్యాలో ఒక వీరుడు. 1957 నవంబర్ వరకు ఆయన సోవియట్ రక్షణ మంత్రి. "సైన్యంలో లెనిన్ సిద్ధాంతాలకు వ్యతిరేకమైన వాటిని ప్రవేశపెట్టినందుకు" ఆయన పదవి కోల్పోవలసి వచ్చింది. 70 సంవత్సరాల వయస్సుగల రుషకోవ్ ఇప్పుడు మాస్కోలోనే ఒక ఇంటిలో వుంటున్నాడు. సైన్యంలో ఇప్పటికీ రుషకోవ్‌కు పలుకుబడి గలదని, ఎప్పుడో ఒకప్పుడు ఆయనరష్యాలో ప్రముఖవ్యక్తిగా తిరిగి తలెత్తి వచ్చునని కొందరి అభిప్రాయం.

మాలెంకోవ్

కృష్ణచెవ్‌కు వ్యతిరేకమైన కుట్రలో పాలుపంచుకున్నదని ఆరోపించబడిన మాలెంకోవ్‌కు ఇప్పుడు 64 సంవత్సరాల వయస్సు. మాస్కోకు రెండువందల మైళ్ల దూరంలో గల చిన్న పట్టణంలో ఆయన వుంటున్నాడు. తనను పార్టీనాయకత్వం తిరిగి అతిగౌరవపూర్వకంగా ఆహ్వానించేవరకు తాను తిరిగి మాస్కోరావని ఆయన శపథం పట్టుకు కూర్చున్నాడు. సోవియట్ నాయకులందరిలో లాటిన్‌భాష బాగా వచ్చినవాడు ఈయనే. కొన్ని సంవత్సరాల క్రితం ఈయన లండన్ వచ్చినప్పుడు అక్కడివారితో లాటిన్‌లోనే ఈయన ప్రసంగించాడు. ప్రస్తుతం ఆయన లాటిన్ గ్రంథాలను చదువుకొని కాలం గడుపుతున్నాడు. రాజకీయాలలో ఆయనకు ప్రస్తుతం పెద్ద పలుకుబడి లేదు.

స్టాలిన్ బావమరిది

లాజర్ కగనోవిచ్ స్టాలిన్ బావమరిది. ఈయన యూదీయుడు. 1957లో ఈయనను కూడా కృష్ణచెవ్ పదచ్యుతుని చేశాడు కొంతకాలం ఈయన మాస్కో వెలుపల ఒక గృహనిర్మాణ సంస్థకు మేనేజరుగా పని చేశాడు. ప్రస్తుతం ఈయనను గురించిన విశేషాలు తెలియడంలేదు

61 సంవత్సరాల వయస్సుగల దిమిత్రి షెపిలోవ్ సోవియట్ మాజీ విదేశాంగమంత్రి. ఈయన కూడా 1957లో పదచ్యుతుడైనారు. ఈయన పార్టీ నాయకులందరిలో చిన్న

శ్రీ
కృష్ణచెవ్

వాడు. ఒక మధ్య ఆసియా యూనివర్సిటీలో అయన ప్రస్తుతం ఆర్థిక శాస్త్రాధ్యాపకుడుగా పనిచేస్తున్నాడు.

సోవియట్ రహస్యదళాధిపతి ఇవరలి ఇవాన్ సెరోవ్ ప్రస్తుతం సైబీరియాలో వుంటున్నాడు అయన యురక్ ఛళలో స్టాలిన్ ప్రయివేట్ సెక్రటేరియట్‌లో పనిచేసారు. యుక్రెయిన్‌లో ఈయన కొంతకాలం రహస్య పోలీసు చీఫుగా పనిచేశాడు. 1954లో బెరియా తీసివేత అనంతరం ఈయన రహస్య పోలీసు దళాధిపతిగా నియమించబడ్డాడు తరువాత స్టాలిన్ కూపొందించిన ప్రత్యేక పోలీసు దళ నిబంధనలను సమర్థించాడన్న ఆరోపణపై ఈయన పదచ్యుతుడైనాడు.

కృష్ణచెవ్

ఇక కృష్ణచెవ్ 1964లో పదచ్యుతుడైన ఈయన ప్రస్తుతం మాస్కోకు 30 మైళ్ల దూరంలోగల ఒక గ్రామంలో హాయిగా వున్నాడు. అయితే, తన మిత్రులు, అనుచరులు తన పట్ల కృతఘ్నంగా వ్యవహరించారని ఈయన ఆగ్రహంతో వున్నాడు.

72 సంవత్సరాల వయస్సుగల కృష్ణచెవ్ మాస్కోకు తిరిగిరావడానికి విచారిస్తున్నాడు. పెరోవో గ్రామంలో గల తన భవనంలోనే అయన ఇప్పుడు నివసిస్తున్నాడు. తాను సోవియట్ యూనియన్‌లోని అత్యున్నత పదవిలో వున్నప్పుడు, కూడా అయన ఈ భవనంలోనే వుండి, ప్రపంచ ప్రసిద్ధులైన వ్యక్తులను ఇక్కడే కలుసుకునేవాడు.

కాజ్ మహల్‌లోని సమాధి చెకోస్లావకియా అధ్యక్షుడు నొవోట్నీ దంపతులు సందర్శించారు సమాధి తలవైపునున్నవారు శ్రీ నొవోట్నీ

జింక్ శుద్ధి కర్మాగారం: కేంద్రం విపరీత వైఖరి

చతుర్థ పంచవర్ష ప్రణాళికలో పబ్లిక్ రంగంలో స్థాపించ దలచుకున్న విశాఖ జింక్ శుద్ధికర్మాగారానికి వ్యక్తి చెప్పడం "మొత్తం నాన్‌ఫెరస్ లోహ పరిశ్రమకు అశనిపాతం వంటిది" అని విరసిస్తూ కలకత్తా నుంచి వెలువడే "ఫర్మ్ మెటల్స్ రివ్యూ" అనే వారపత్రిక వ్రాసింది.

భారత పారిశ్రామికాభివృద్ధికి, దేశ రక్షణ కార్యక్రమాలకు విజయవంతం అయేట్లు తోడ్పడేందుకు, అమూల్యమైన విశేషమైన ద్రవ్యాన్ని అదా చేసుకున్నేందుకు, నాన్ ఫెరస్ లోహ పరిశ్రమలు ఎంతైనా తోడ్పడతాయి. మన దేశంలో బాక్సైట్, మెగ్నసైట్, ఇల్మనైట్, మాంగనీసు వంటి నాన్ ఫెరస్ లోహాలు తగినంత పరిమాణంలో వున్నాయి. కాని, జింకు (తుత్తునాగం), రాగి, సీసం వంటి లోహాలు మన ఖర్చు, పారిశ్రామికావసరాలకు సరిపడేంత దొరకడం లేదు అందువలన ప్రతి ఏటా ఈ మూడు లోహాలు దిగుమతి చేసుకుంటున్నాం. ఎక్కువ విదేశ మారకద్రవ్యం పెట్టి వచ్చి కొనవలసి వస్తోంది.

మనకు 1965-66 1970-71, 1975-76 సంవత్సరాలకు ఈ దిగుమతి మొత్తాలు అవసరమౌతాయని ప్రణాళికా సంఘం అంచనా వేసింది. తత్తునాగం — 1965-66 నాటికి 1 35,800 టన్నులు; 1970-71 కి 2 25,000 టన్నులు; 1975-76 కి 340 0 0 టన్నులు అవసరమౌతుంది. రాగి — 35 00 టన్నులు 238,000 టన్నులు, 330,000 టన్నులు అవసరమౌతుంది. సీసం — 8 100 టన్నులు, 11,000 టన్నులు, 15,000 టన్నులు అవసరమౌతుంది.

జింకు లేక యశదమము ఇత్తడి బ్రాంజ్ సిల్వర్ పాత్రలను, వాయు పరిమాణ పాత్రలను, బ్యాటరీలను తయారు చేయడానికి ఉపయోగిస్తారు. జింకు క్లోరైడ్ పూతరంగుల పరిశ్రమలలోను, రబ్బరు పరిశ్రమలలోను [illegible] క్లోరైడ్ వస్త్ర పరిశ్రమలలోను ఉపయోగిస్తారు. జింకు ఆక్సైడ్ రబ్బరు టైరులలో వాడకం తగ్గించి, కర్బన నల్లమసి వాడకం పెంచడానికి ఉపయోగిస్తారు. జింకు ఆక్సైడ్ పెయింటు తయారీలో ఉపయోగిస్తారు. జింకు ఆక్సైడ్ ఔషధ పరిశ్రమలలో ఉపయోగిస్తారు. జింకు ఆక్సైడ్ ఎక్కువగా ఉపయోగించేది రబ్బరు పరిశ్రమలో.

శ్రీ
సి. లక్ష్మయ్య

వరుతాయి. అన్నంటికంటె జింకు ముఖ్యమైన ఉపయోగం ఇనుము, ఉక్కు పరిశ్రమలో. ఇనుము తుప్పుపట్టకుండా వుండేందుకు జింకును రేకులపై పూతపూస్తారు. దీనినే "గాల్వనైజ్డ్ ఇనుము" అంటారు. దేశంలోని జింకు వినియోగంలో సుమారు 49 శాతం గాల్వనైజ్డ్ ఇనుము తయారీకి అవసరమౌతుంది. 1964 లో జింకు షీట్లు ఉత్పత్తి 4,848 టన్నులుకాగా, 212 టన్నులు విదేశాలనుంచి దిగుమతి చేసుకున్నాం.

దేశంలో ప్రస్తుతం రాజస్థాన్‌లోని జవార్ అనే ప్రాంతంలోమాత్రం జింకు ముడి పదార్థం కొద్దిగా లభ్యమవుతోంది. జింకును కరగబోసి శుద్ధి చేసేందుకుగాను రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో 18 వేల టన్నుల కరగబోత కర్మాగారాన్ని స్థాపించే దుకు మెటల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనే సంస్థకు లైసెన్సు యిచ్చారు. ఇప్పుడు ఆ కర్మాగారం కేంద్రప్రభుత్వం ఆజమాయిషీలో వుంది. విదేశాలనుంచి దిగుమతి చేసుకునే జింకు మిశ్రమములను శుద్ధి చేసేందుకుగాను. 5 కోట్ల పెట్టుబడితో సంవత్సరానికి 12 వేల టన్నుల జింకు ఉత్పత్తి చేయగల కర్మాగారాన్ని కేంద్ర రాష్ట్రాలలోని ఆల్వాయిలో స్థాపించేందుకు మెటల్స్ అనే సంస్థకు లైసెన్సు యిచ్చారు. ఈ కర్మాగారానికి నాన్ ఫెరస్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ సహకారాన్ని అందిస్తుంది.

విశాఖ కర్మాగారం చరిత్ర

నాల్గవ ప్రణాళికలో రు. 12 కోట్ల పెట్టుబడితో ఏడాదికి 30 వేల టన్నుల శుద్ధితో విశాఖపట్టణంలో ఒక తత్తునాగం కరగబోత కర్మాగారాన్ని స్థాపించాలని మొదట ప్రతిపాదించారు. ఈ కర్మాగారానికి ప్రాథమిక నివేదికను తయారుచేసేందుకు పోలిష్ సంస్థ సెంట్రోకాప్‌తో ఒక ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ నివేదిక వచ్చేమార్చినాటికి సిద్ధం కావలసివుంది. కాని, కేంద్రం ఇప్పుడు ఈ కర్మాగార నిర్మాణాన్ని నిరాకరిస్తూ, పాలిష్ నివేదికపై పని నిలిపివేయవలసిందిగా పోలిష్ సంస్థకు తెలియజేసింది. ప్రణాళికా సంఘంవారి లెక్కల ప్రకారమే మూడవ ప్రణాళికాకాలానికి జింకు సీటా 186 వేల టన్నులు అవసరంకాగా, నాల్గవ ప్రణాళికాకాలానికి సీటా 225 వేల టన్నులు అవసరమౌతుంది. బ్రాహ్మణి దిగుమతి చేసుకునే జింకు బ్లెండు కరగబోసి శుద్ధి చేసే దుకు సానుకూలపడే విశాఖ జింకు కర్మాగారం స్థానిక ప్రతిపాదన ఇప్పుడు దేశపు విరాకరించినప్పటి వచ్చిందో అర్థం కావడంలేదు.

రాగి పారిశ్రామిక ఉపయోగాలు అత్యధికం. ప్రస్తుతం రాగి బీహార్‌లోను, రాజస్థాన్‌లో మాత్రం కొద్దిగా లభ్యమవుతోంది. ఇండియన్ కాపర్ కార్పొరేషన్ అనే సంస్థ ఈ రాగిని శుద్ధిచేస్తోంది. ఏ విదేశాలనుంచి ఏటా లక్ష టన్నుల రాగి అవసరంకాగా 1964 లో ఈ సంస్థ ఉత్పత్తిచేసిన రాగి 9 475 టన్నులు. 1965 లో 9 330 టన్నులు మాత్రమే. మూడవ పంచవర్ష ప్రణాళికాకాలంలో రాజస్థాన్‌లోని ఖేత్రీలో 21 వేల టన్నుల శుద్ధికలిగిన రాగి శుద్ధికర్మాగారాన్ని స్థాపించదలచారు. కాని, 1969-70 నాటికాటికి ఈ కర్మాగారంలో రాగి తయారీ ప్రారంభం కాదు. నాన్‌ఫెరస్ లోహాల అభివృద్ధి సమన్వయ సమితివారి అంచనాల ప్రకారం దేశంలో 1960-61 నాటికి 85 వేల టన్నులు 1965-66 నాటికి 170 వేల టన్నుల రాగి అవసరమౌతుంది.

ప్రణాళికా సంఘం దీర్ఘకాల యోజనా కమిషనల ప్రకారం కూడా 1965 నాటికి 138 వేల టన్నులు, 1970 నాటికి 238 వేల టన్నుల రాగి అవసరమౌతుంది. ప్రస్తుతం దేశంలో ఉత్పత్తిని లెక్కలకి తీసుకున్నా, నాల్గవ ప్రణాళిక అంతం వంద సంవత్సరంలో రు. 90 కోట్ల ఖర్చుతో 165 వేల టన్నుల రాగిని దిగుమతి చేసుకోవలసి వుంటుంది ప్రపంచంలో ప్రముఖ దిగుమతి దారులైన చైనా, కాంగో, రొడీషియా తోపాటు

పేద రాజకీయ విభేదాలమూలంగా ప్రపంచం మార్కెట్లకు చాలినంత రాగి సప్లయి చేయలేకపోతోంది. ప్రపంచం మొత్తం మీద రాగి అవసరానికి సరిపడే తగినంత దొరకడం లేదు లండన్ మెటల్ ఎక్స్ఛేంజిలో రాగి ధరలు విపరీతంగా మార్పు చెందుతున్నాయి. ఇలాంటి పరిస్థితిలో రాగి కోసం విదేశ మార్కెట్లపై ఆధారపడడం, మన విదేశ మారక ద్రవ్యాన్ని ఖర్చుపెట్టవలసి రావడం అవివేకమౌతుంది. అందువలన వెంటనే గుంటూరు జిల్లా "అగ్ని గుండాల"లో రాగి శుద్ధికే కర్మాగారాన్ని స్థాపించే ప్రయత్నాలు చేయడం మొత్తం దేశ పారిశ్రామిక పురోభివృద్ధికి అత్యవసరం.

అలాగే సీసంకూడా అవసరానికి చాలినంతగా ఉత్పత్తి కావడంలేదు. మూడవ పంచవర్షదళాల ప్రాథమిక పరిశీలనలో కడపజిల్లాలో అక్కడక్కడ కొద్ది మొత్తాలు లభ్యమవుతున్నట్లు తెలుస్తున్నాయి. ఈ సందర్భంలో అమెరికా, కెనడాల సహకారంతో తూర్పు కడప బేసిన్‌లో జరపబోయే హైడ్రోజియాలజికల్ సర్వే మరింత వివరాలను అందజేసినప్పుడు నాన్‌ఫెరస్ లోహ పరిశ్రమల స్థాపనకు ఈ ప్రాంతంలో విస్తృత పరిశీలనకు అవకాశాలేర్పడుతాయి.

ఆంధ్రా యూనివర్సిటి నోటిఫికేషన్

యూనివర్సిటీ ఆఫీసువద్ద మార్కులు, ప్రొవిజనల్ సర్టిఫికెట్లు, రెజిస్టర్డ్ ఎక్స్‌ట్రాలు, మైగ్రేషన్ సర్టిఫికెట్లు మున్నగునవి కావాలని లోకల్ రెసిడెంట్స్ కోరినవ్యక్తులు తదుపరి తీసుకునే పోస్టుద్వారా పంపబడునని అభ్యర్థులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. యూనివర్సిటీ ఆఫీసువద్ద పైన పేర్కొనబడినవి అభ్యర్థులకు ప్రత్యక్షంగా ఇవ్వబడవు. మార్కులు లేదా సర్టిఫికెట్లు పోస్టుద్వారా పంపబడుతుంటే అభ్యర్థులు స్టాంపులుగల కవరుపై స్వంత చిరునామా వ్రాసి కవరులో వుంచి పంపవలయును.

శుభవార్త

డాక్టర్లకు సాధ్యంగాక వదలివెయబడిన అన్న వ్యాధులకు చికిత్స చేయబడును

పచుమేహము, రక్తపుపోటు, ఉబ్బసము, బొల్లి, కేన్సర్, క్షయ, పంటినొప్పి లేనివారు గూడ శ్రీ యోగిగారి చికిత్సవలన సంపూర్ణ బలమును పొందగలరు.

కావలసినవారికి కాయకల్ప చికిత్స జేయబడును. ఈ చికిత్సవలన దేహములో వున్న వ్యాధులు తొలగిపోవుటయేగాక మానవ యవ్వనము కలుగును. వివరములకు కోడవారు పోస్టు అర్థరూపాయి ఒక రూపాయి పంపవలెను.

శ్రీ యోగాశ్రమము,
పి. ఓ. పెదవాల్తేరు, విశాఖపట్నము.

మా తెలుగు ప్రచురణలు

	వెల రూ. పై
జ్వాలాముఖి – (నవల) : అనంత గోపాలశేషాడే	3-50
పాతిన : శ్రీ నిడదవోలు వేంకటరావు	2-75
భారత దేశపు జానపద కథలు	1-00
దేశదేశాల జానపద కథలు	0-75
పురోభివృద్ధికి ప్రణాళికలు	0-75
భారతదేశం : నేడు-రేపు : శ్రీ బవహర్లాల్ నెహ్రూ	0-75
కల్కి లేక నాగరకతా భవిష్యత్తు : డా. సర్వేపల్లి రాధాకృష్ణన్	0-75
ఏకప్రపంచము-భారతదేశము : ఆర్నాల్డ్ టాయన్‌బీ	0 75
విజయ గీతావళి	1-00
జూడీ – లక్ష్మి – (నవల) : నయోమీ ముచిరన్	1-50
బాలలకు వివేకానందుని కథ	1-50
మన పక్షులు	2-50
ప్రజాస్వామ్యానికి ప్రణాళికలు	0-75
మన పశువులు	1-00
భారతదర్శిని	3-00

పూర్తి జాబితాకోసం వ్రాయండి

పోస్టేజి 12½% + రిజిస్ట్రేషను ఖర్చులు రూ పైసలు రూ. 20 గల అంతకు పైగా గల వెలకు పుస్తకములు కొనువారు తపాలా ఖర్చులు వసూలవవలసరంలేదు.

నేడే ఆర్డరు పంపండి

పబ్లికేషన్స్ డివిజన్
పిన్: పోస్టు బాక్సు 2011, ఓల్డ్ సెక్రటేరియట్
మద్రాసు : 24, కచేరి రోడ్డు.

DA 66/462.

పంట పోషకులకు
మంచి అవకాశం!

కోళ్ళు, పందులు ఇతర పెంపుడు జంతువులకు మీరు తగిన పాళ్ళలోగల

మా "బాలాజీ బ్రాండు"

పోషకాహారాన్ని ఇలాటు చేసినట్లయితే...

మీ కోళ్ళ పరిశ్రమ నుంచి అధికాదాయం!

మీ పశుసంపద నుంచి ఎక్కువ లాభాలను

మీరు పొందగలరు!

తయారు చేయువారు

ది ఈస్టుకోస్టు ఫ్లోరుమిల్స్ ప్రయివేట్ లిమిటెడ్., (ఫీడ్స్ డివిజన్)

మిల్లులు : తాడేపల్లి వద్ద కె. సి. కెనాల్ (పి. ఒ)
గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

హె. ఒ. పో. బా. నెం. 123 గుంటూరు (ఆం. ప్ర.)

ఆంధ్రప్రదేశ్‌లోను, ఇతర ప్రాంతాలలోను డిస్ట్రిబ్యూటర్లు, స్టాకిస్టులు కావలెను.

ఉదరాంతకి చంటిపిల్లల సమస్త

అనాసలు, రివర్ అండ్ స్లీపు వ్యాధులు నివారించి ఆరోగ్యవంతులుగా చేయును -

అమృతసంజీవినిమాత్రలు

గర్భిణీస్త్రీలకు
కలుగు సమస్త వ్యాధులనుపోగొట్టి తల్లికి గర్భస్థశిశువునకు బలముకలిగించి సుఖ ప్రసవము కలుగజేయును, 3 మా॥ మొదలు ప్రసవించువరకు ప్రతిగర్భిణీస్త్రీ సేవించతగినది

శ్రీ భుజంగరాయ్ వైద్యశాల
ప్రొప్రయిటర్సు
భిషక్‌శిరోమణి పొన్నాడ పేరయ్య కవిసన్నుతాల్లరేవు (పోస్టు) మార్కుగోదావరి జిల్లా

ప్రాపంచిక, పారలౌకిక తత్వాల సంఘర్షణ

35

"బాంబే క్రానికల్" అనే ఆంగ్ల వార పత్రిక బొంబాయినుంచి వస్తుంటేది. చాలా విలువైన వ్యాసాలు అందులో వుండేవి. ప్రత్యేకంగా సాంస్కృతిక విషయాలు అందులో ప్రముఖస్థానం ఇస్తుండేవారు. అది పవిత్ర వారపత్రిక. అందు ప్రతి వారం కథాత్మక కథాసమీక్షలు చిన్న కవితలూ కథలను గురించి ఏమీ విత్మక రచనలు చేసేవారు. ఇవి బెంగాలీ వారికి అంతగా నిష్టేవికావు. చిత్రకళలో బెంగాల్ సంప్రదాయానికి బొంబాయి సంప్రదాయానికి చాలా తారతమ్యం వుంటేవి. అతి మార్దవానికి బెంగాల్ సంప్రదాయం ప్రాధాన్యం వహిస్తే, అతి బలీయతకు బొంబాయి సంప్రదాయం వహించేది. మొదటిది దూర ప్రాచ్యదేశాలవైపుకు చూస్తుంటే, రెండవది పాశ్చాత్య దేశాలవైపుకు చూచేది.

ప్రతి వారం "బాంబే క్రానికల్" నిమిత్తం ఎంతో ఆతురు హృదయంతో చదివేవాణ్ణి. ఒకవారం అందులో రెండు

శ్రీ

సంజీవదేవ్

శీర్షికలు నన్ను ఆకర్షించాయి. ఒకటి హంగేరియన్ చిత్రకారిణియైన సాన్‌బ్రన్నర్. లిజబెత్ బ్రన్నర్ అనే తల్లీ కూతుళ్ళు రచించిన చిత్రాల సంపుటి. రెండవది సువిఖ్యాత వాగ్గేయకారుడు, చిత్రకారుడు అయిన జర్మనీ కవి అనాగరిక గోవింద రచించిన పద్య గ్రంథం. మొదటిదానికి హిందీ, ఇంగ్లీషు రెండు భాషలలోను పేర్లున్నాయి. హిందీలో "అద్భుత తారర్" అని, ఇంగ్లీషులో "మిస్టిక్ ఇండియా" అని, రెండవదానికి పేరు "అర్జు అండ్ మెడిటేషన్" అని.

ఆ రెండు పుస్తకాలను తెప్పించాలని విపరీతమైన అభిలాష జనించింది. మొదటిది వి. పి. ద్వారా వంపమని వ్రాశాను. వ్రాసిన రోజునే అని రాను, రెండవరోజున రాను, మూడవరోజున రాను. బొంబాయినుంచి వారం రోజులకూడా అని రాను. మరి వాటి నిమిత్తం వారంరోజులు వేచివుండాలంటే చాలా బరువుగా కనిపించింది.

చివరకు ఒక రోజున ఆ రెండు పుస్తకాలూ వచ్చేశాయి. ఇక నా ఆనందానికి మేరలేదు. పార్సిల్ తెచ్చి ఏకాంతంగా కూర్చొని విప్పిచూస్తే నేను చాటిని నీవిధంగా వుంటాయని నిశ్చయించాను అంతకంటె ఇంకా సమ్మోహన రమ్యంగా వున్నాయి. ఒక్కొక్కసారి మనం చాటిని నిరీక్షించిన రూపంకంటె అవి తక్కువగావుంటే నిరాశ కలిగిస్తాయి. మరోసారి కొన్ని ఎక్కువగావుంటే ఆనందాన్ని కలిగిస్తాయి.

"మిస్టిక్ ఇండియా". "అర్జు అండ్ మెడిటేషన్" ఈ రెంటిలో ముందుగా దేన్ని తెరచి చూడాలా అని ముందుగా మొదటిదాన్నే తెరచి చూశాను. విజంగా అద్భుతంగావుంది. ఎన్నో చిత్రాలు కనులకు కాంతి విద్యాయి; ఎన్నో వాక్యాలు మనసుకు శాంతి విద్యాయి. శ్రీమతి సాన్‌బ్రన్నర్ రచించిన ఇందులోతనను గురించి లూయీ బుడ్ అనే సమీక్షకుడు వ్రాసిన వాక్యాలు నాకెంతో ప్రేరణ కలిగించినాయి.

"The closed, yet all-knowing eyes, the perfect, truthful consoling lips — the powerful gentle presence of that master mind breath the calm visage, must surely represent Gautama as he was when he found what he had sought for so long in the cradle land of men so many centuries in the past."

ఆమె చిత్రించిన చిత్రమే ఎక్కువ రమ్యంగా వున్నదో, దాన్ని గురించి రచించిన ఆ సమీక్షకుని వాక్యాలే ఎక్కువ రమ్యంగావున్నవో నిర్ణయించలేక పోయాను. ఈ వాక్యాలను చూచి ఆమె చిత్రించినా, ఆ చిత్రాన్ని చూచి ఈ వాక్యాలు రచించినా దేనికేది వ్యాఖ్యయో తెలియడం లేదు. చిత్రానికి సాహిత్య వ్యాఖ్యా, లేక సాహిత్యానికి చిత్రవ్యాఖ్యా? వాక్యమే రూపం వ్యక్తపరచినట్లా లేక రూపాన్ని వాక్య వ్యక్తపరచినట్లా? ఒకదానికొకటి వ్యాఖ్య కాకపోయినా కూడా దేనికదే స్వతంత్ర రచనలుగా మనగలవు.

నగ్నసుందరి : ఇంద్రధనుస్సు

ఈ సంపుటిలోని చిత్రాలలో సాన్‌బ్రన్నర్ రచించినవరోచిత్రం" ఇంద్రధనుఆకాంక్ష" అనేది ప్రత్యేకమైంది. వరన్నులో ఆకాశంలోని ఇంద్రధనువు ప్రతిబింబిస్తూంటుంది. ఒకనగ్నసుందరి ఉత్తుంగ స్తనాలతో ఆసీటిలో ఎదురుచూస్తుంటుంది. వీటిలో నుంచి వికసించిన కమలాన్ని కుడిచేతితో స్వీకరిస్తూ ఎడమచేతితో తన స్తనాన్నితీసి ఇవ్వటానికి సిద్ధంగా వున్నట్టుంటుంది. పుచ్చుకొన్నవ్యక్తి ఇచ్చుకోవడం కూడావుండాలని, వరోవరమంచి కమలాన్ని స్వీకరిస్తుంది కాని తిరిగి వరోవరానికి ఇవ్వడానికి తన వగ్నశరీరంమీద ఏముందికనుక? అందుకని తనకు ప్రాణంకంటే మహామైన తన సుందర హృదయంనుంచి ఒకకుదాన్ని తీసి వరోవరాని కివ్వడానికి సిద్ధంగావుంది ఆ వగ్నసుందరి.

ఈ విధంగా ఆ సంపుటిలోని తల్లీబిడ్డలు రచించిన ఎన్నో మనోహరమైన చిత్రాలు మానవమూర్తులవి. ప్రకృతిలోకూడా వున్నాయి వున్నాయి. ఆ పుస్తకం ఒక రూపరాగ, ఒక వర్ణసంగీతం!

ఒక జర్మన్ బౌద్ధభిక్షువు అనాగరిక గోవింద పుస్తకం "అర్జుఅండ్ మెడిటేషన్" మరో విశదమైన పుస్తకం. ఈ పుస్తకంలోని చిత్రరచనలనుకాని, అక్షర రచనలనుకాని ఆనందించడానికంటే ఎక్కువ ఆలోచించడానికి వనికివస్తాయి. కళలోని తాత్వికదళను గురించిన వ్యాసాలు, తాను చిత్రించిన కొన్ని నైరూప్య (Abstract) చిత్రాలు ఇందులో వున్నాయి. అన్నీ చాలా మార్మిక రూపాలను, తాత్వికార్థాలను కలిగి ఉన్నాయి. గోవింద అంటాడు "To enjoy works of art means to rediscover visions of our own soul" అని. కళాకృతులను ఆనందించడమంటే మన స్వీయ ఆత్మను తిరిగి దర్శించడమే అని అయనంటాడు. ఇందులో అయన రూపరహస్యాలను, వర్ణరహస్యాలను రూపానికి వర్ణానికి వుండే సంబంధాలను విశ్లేషించి చూపుతాడు. ద్రవ్యర్థ పుస్తకం ఆనందాన్నిస్తే, గోవింద పుస్తకం అంతర్దృష్టి నిస్తుంది. అంతర్ దృష్టిలేని ఆనందంకాని, ఆనందం లేని అంతర్దృష్టికాని మనగ్రాహ్యం కావు.

సాహిత్య రచనలను చదవడంలో, చిత్ర రచనలను చూచి ఆనందించడంలో జీవితం సాగిపోతుంది. ఈ రెంటికి మించిన మరో జగత్తుకూడావుంది; అది ఆత్మానుభూతిని పొందే పరాకాష్ఠ సాధన. ఈ మూడువిధాల ఆనందాలే? జీవితంలో అని ప్రశ్నించుకొంటే కాదనే జవాబువచ్చింది. శరీరం ఇచ్చే ఆనందం ఏమిటో తెలుసుకోకుండానే శరీరాన్ని అధిగమించిన ఆత్మానుభూతి నిమిత్తం సాధనా? ప్రేమ, కామం ఈ రెండూ జీవితంలో తక్కువనిదవగలవా అంటే కావనే అనిపించింది మానవుడు ఇంద్రియాలిచ్చే ఆనందాన్ని వదలి అతీంద్రియానందం కోసమే ఎందుకు ప్రయత్నించాలి? స్త్రీ, పురుష సంబంధాలు ఆధ్యాత్మిక జీవితమనబడేదానికి అడ్డంకులా? ఇటువంటి నివయాలు మళ్లీ రాత్రింబగళ్ళు మనసును కలవరపెట్టసాగినాయి. శరీరంలో కొన్ని రకాల ఉత్తేజనలు కలుగసాగాయి. కొన్ని ముఖ్యతులు మనోఫలకంమీద నృత్యకళ మైనపురేఖల్లా శరీరంలో ఏదో అల్లాడు సంవేదన జనింపసాగేది. రాత్రులలో నిద్ర మెలకువ తప్పినప్పుడల్లా ఏదో పీరని వంటి తపన బాధ తట్టసాగేది.

వివాహవ్యవస్థ సరైనదేనా?

వివాహాన్ని గురించి, లైంగిక తత్వాన్ని గురించి కొన్ని పుస్తకాలు చదవసాగాను. వివాహ వ్యవస్థ సమాజంలో అవసరం లేదేమో అనిపించింది. వైవాహికమైన బంధం లేకుండా అద్దరు స్త్రీ పురుషులు ఒకరితోడ మానసికంగా, శారీరకంగా ఏకమై జీవనించడం బాగుంటుంది అనిపించింది. సృష్టిలో స్త్రీలు, పురుషులు ఉభయులు వున్నప్పుడు ఉభయులూ కలిసి ఒకరిని మరొకరు ఆనందించడం అన్యాయికా నంటానికి ఏ విధంగానూ ఆధారాదని అనిపించింది. శరీరం ద్వారానే శరీరాతీత ఆనందం పొందవచ్చునని పించింది. ఆధ్యాత్మిక జీవితం అనే దానికి విరాగం అవసరంలేదు. అనురాగం వుంటేచాలు. విరాగ మార్గం ఇష్టమున్నవారు దాన్ని అవలంబించి పరమ లక్ష్యాన్ని అందుకోవచ్చు. అనురాగ మార్గం ఇష్టం వున్నవారు దీన్ని అనుసరించి పరమలక్ష్యాన్ని అందుకోవచ్చు. వీటిలో అక్రమవర్తనకాదు, క్రమక పరాతత్వ పతంలో పురుషుని స్త్రీకాని, స్త్రీకి పురుషుడుకాని అడ్డుకికాదు, అడ్డంకులుకాకపోగా సహాయకులుకూడా అవుతాడు. ప్రాచీన తత్వరీత్యాను సరించి తత్వరీత్యాను కూడా ఈ సత్యం సమర్థనీయమని తేలింది.

వివాహితులలోనూ గొప్పవ్యక్తులున్నారు. అవివాహితులలోను గొప్పవ్యక్తులున్నారు. వివాహితులలోను పనికిమాలిన వాడున్నాడు అవివాహితులలోను పనికిమాలినవాడున్నాడు కనుక వివాహంకాని అవివాహంకాని ఒక వ్యక్తిని మహనీయుడిగా చేయదు, హీనుడిగా చేయదు. అవ్యక్తిలోని అస్తిత్వస్థితులే వివాహాన్నికాని అవివాహాన్నికాని మహనీయంగానో, హీనంగానో చేస్తాయి. కనుక వివాహంలో సౌఖ్యంవున్నదనుకొనేవాడు వివాహం చేసుకోవచ్చు. లేనివాడు చేసుకోకుండా వుండవచ్చు. ఈ రెండు దశలలో ఏదీకూడా మానవ ప్రగతికి అడ్డంకాదు. అవి ముమ్మాటికీ విశ్వనీయం. నారీరూపం, నారీ వాక్కులు, నారీ సాన్నిధ్యం ఆనందదాయకంగానే తట్టసాగినాయి.

అయితే మానవప్రేమ దుఃఖాన్ని తెస్తుందేమో, ఒక వ్యక్తిని గాఢంగా ప్రేమిస్తే, అతనువాత అవ్యక్తి మరణిస్తే అప్పుడు దొరికేది ఆనందానికి బదులు దుఃఖ మేగా. అందుకే వశించే వాటిని ప్రేమిస్తే దుఃఖం తప్పదనేది. అందుకని వశించనిదాన్ని ప్రేమిస్తే ఆనందం కూడా వశించదు. మరి కటువంటి వశించనిదాన్ని ప్రేమి వాంఛించే పదార్థ మొకటి వుండగలదా? ఇంద్రియ గోచరమైనవన్నీ నశిస్తాయి కనుక ఇంద్రియగోచరం కానిది వశించదు. వశించనిది ఏమి కాదో తెలుస్తుంది. కాని ఏదో అవునో తెలియడంలేదు. వశించనిదానికి అర్థం మనిషికాదు, పశువుకాదు, ఇష్టుకాదు, వాకిలికాదు, కొండకాదు, లోయకాదు, చెట్టుకాదు, పుట్టకాదు, అది మరి ఏమిటి? ఇదికాదు, అదికాదు, ఏదీకాదు, అందుకే "నేతి నేతి" అన్నాడు. చివరకు ఇది అన్నాడు అస్తి సాధకుడు. ఇవన్నీ కాని దేదో అదీ వశించని పదార్థం. ఆ పదార్థం చాలా నైరూప్యమైనది; అది కంటికి కనుపించదట. చెవికి వినిపించదట. స్పర్శకు తగలదట ఇవన్నీ లేనప్పుడు అది ఇంకా వశించేదేమున్నది? కనుక ఉటువంటి వశించని దాన్ని ప్రేమిస్తే ప్రేమించినవారి ఆనందం వశించదుఅని.

అయితే, ప్రేమించిన వాళ్ళెవ్వరో వశస్తారని ఆనందమయమైనట్టి మానవులను ప్రేమించకుండావుండే మనుషా? కనిపించే, వినిపించే, స్పర్శకు తగిలే వస్తువులను వ్యక్తులను, ప్రదేశాలను ప్రేమించడం తప్పుకాదుకాని వీటన్నిటికి దూరమైన కనుపించని, వినపించని, స్పర్శకు తగలని పదార్థాన్ని ప్రేమించడం పిచ్చితనం? ఒక వ్యక్తిని మనసారా గాఢంగా ప్రేమించి నప్పుడు ఆ వ్యక్తి చనిపోతే దుఃఖం, విపరీతమైన దుఃఖం కలిగేమాట వాస్తవమే. ఏమి దుఃఖం కలిగితే? దుఃఖం కలిగితే దుఃఖించవచ్చు. కాని ప్రేమించిన వ్యక్తి తిరిగివుండగా అనందం పొందిన ప్రేమ హృదయం నేడు ఆ వ్యక్తి లేనప్పుడు దుఃఖం అనుభవించడం దారుణం ఎందుకుండాలి? ఆ నాడు వంయోగంలో అనందాన్ని అనుభవించిన హృదయంతోనే నేడు వియోగంలో దుఃఖాన్ని మధురంగా అనుభవించ గలగాలి, అ దుఃఖం కూడా ఆనందంగానే తట్టాలికాని బాధగా తట్టకూడదు ఆనందబాష్పాలకు, దుఃఖ బాష్పాలకు భేదం వుండరాదు.

మనసుకు ఇటువంటి స్థితి అబ్బితే వశించే దాన్ని ప్రేమించినా కూడా వశించనిదాన్ని ప్రేమించినప్పటికీ, అయితే ఇటువంటి స్థితిని అందుకోవడం సులభంకాదు. ఇందుకు ఎంతో సాధన అవసరం. దుఃఖాన్ని మధురంగా అనుభూతి చెందడం అంటే ఆనందించడమనే అర్థం. అంటే ప్రియుల వంయోగంలోను, వియోగంలోను కూడా ఆనందాన్నే అనుభవించడం అవుతుంది. దీని అర్థం దుఃఖాన్ని జయించివేస్తే: వశించేది, వశించనిది అనే తారతమ్యమే వుండదు అప్పుడు.

ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు

1893 లో వెలువడిన గ్రంథానికి ఇది రివైజ్డ్ ఎడిషన్. శ్రీ ఎ. బి. మానిలాపుజి అధ్యక్షులుగా ఏర్పడిన సంపాదక సమితి వారు పెక్కు మార్పులు, కూర్పులతో 620 కీర్తనలతో దీనిని వెలువరించారు, క్రైస్తవ వాఙ్మయ సమాజం తెలుగు సంపాదకులు శ్రీ జి. ఇ. దేవిడ్ దీనిని సమర్పించారు వెల: రు. 3 50. ప్రచురణ: ది క్రిస్టియన్ లిటరేచర్ సొసైటీ, పార్క్‌టౌన్- మద్రాస్-3.

రష్యన్ ప్రజలను రంజింపజేసిన

కబీరు కమనీయ కవిత

దాదాపు 30 ఏళ్ల క్రిందట ఎడమీషియన్ ఎ. పి. బరన్నికోవ్ మధ్యయుగాలకు చెందిన భారతీయ మహాకవి కబీరు కవితను అధ్యయనం చేయ నారంభించారు. కబీరు కవితకు అల్లూలాల్ చేసిన అనువాదం "ప్రేమసాగర్" అనే గ్రంథానికి బరన్నికోవ్ వ్రాసిన ఉపోద్ఘాతంలో కబీరు కవితను మొదటిసారిగా క్లుప్తంగా మదింపు చేశారు. అల్లూలాల్ పుస్తకం సో. యెట్ యూనియన్‌లో 1937లో ప్రచురింపబడింది.

సోవియెట్ యూనియన్, భారతదేశాల మధ్య సాంస్కృతిక, సైద్ధాంతిక సహకారం ఎక్కువగా విస్తృతమైన నేడు, ప్రత్యేకించి గత దశాబ్దంలో, సోవియెట్ యూనియన్‌లో కబీరు రచనలు ఎక్కువ వివరంగా అధ్యయనం చేయబడుతున్నాయి.

కబీరు రచనలలో వున్న సైద్ధాంతిక, రవ, జ్ఞ, కల్పనా శక్తిని ఎవరూ గమనించకుండా వుండలేరు. ప్రఖ్యాత భారతీయ సాహిత్య విమర్శకులైన హజారీ ప్రసాద్ ద్వివేది అభిప్రాయంలో కబీరు కవిత "ప్రజల ప్రయోజనాలను నెరవేర్చింది. అర్థంలేని మత వ్యవస్థను విమర్శించింది." కబీర్, సూర్‌దాస్, తులసీదాసు రచనలు ఈ నాటికి భారతదేశంలో అశేష ప్రజాదరణను పొందివున్నాయి. వారి హృదయాలను చూరగొన్నాయి. అయితే శతాబ్దాల క్రితం రచించబడినవన్నటికీ అద్భుతమైన కబీరు కవిత ఈ నాటికి ప్రతిధ్వనిస్తోంది. సాహిత్యంలోను, కళలలోను సూక్ష్మ పరిణామం పెంపొందించ జేయడానికి భారతీయ అభ్యుదయ వాదులు సాగించే పోరాటంలో అవి ముఖ్యమైన పాత్రను నిర్వహిస్తున్నాయి.

అందుకేనే ఎకడమీషియన్ ఎ. పి. బరన్నికోవ్‌కి రష్యన్ భాషలోకి అనువదించబడిన తులసీదాస ప్రణీతమైన "రామచరిత మానసం". యు. వెనెట్‌కోవ్‌కి అనువదించబడిన సూరదాస ప్రణీతమైన "సూరసాగర్" అనే గ్రంథాలతోపాటు కబీరు కవితను కూడా సోవియెట్ పాఠకులకు అందుబాటులోకి తీసుకురావడానికి నిశ్చయించ బడింది. అ ప్రతి కంటె ముఖ్యంగా అయన రచించిన "బిజక్" ను ప్రచురించాలని నిశ్చయించబడింది.

రష్యన్ అనువాదం

మాస్కోలోని ప్రచురణ, కళల కవిత ప్రచురణాలయం 1965 లో కబీరు గేయాలలో ఉత్తమమైన వాటిని ఏరి రష్యన్ భాషలోకి అనువదించి మంచి అయిన డిజైనులో ఒక సంపుటిగా ప్రచురించింది. "గేయ కవిత సంపద" అనే పీర్లిక క్రింద ప్రచురింపబడే పుస్తకాల వరుసలో అది ఒకటి. ఎస్ లిప్కిన్ అనే సోవియెట్ కవి వాటిని అనువదించారు. ఐ. రతినోవిచ్, ఐ నెస్రియాకోవ్ అనే భారత విద్యాధ్యయనవేత్తలు అయనకు శోధద్వారా; "ప్రఖ్యాతకాశీ నేతనివాడు" అని జవహర్‌లాల్ నెహ్రూచే నామకరణం చేయబడిన ఆ భారతీయ కవి ఉద్విగ్న కంఠధ్వని, సంపుటలు కూర్చునే నాడగు గొడలను దాటి పట్టణాలలోని వీధులలోని సోవియెట్ ప్రజలకు వ్యాపించింది. కబీరు గేయాలు వారాపొడ్లు రేడియోలో ప్రసారమయి, విద్యార్థుల పాఠశాలల ఫ్యాక్టరీల గ్రామీణ వాసుల క్లబ్‌లలో ఆనందింపబడుతున్నాయి.

కబీరు గేయాలను రష్యన్ భాషలోకి అనువదించడం చాలా కష్టమైన పని. ఎందుకంటే అవి చేయడానికి మధ్యయుగపు భారతదేశంలో వుండే పూర్తిగా భిన్నమైన జీవన వ్యవస్థను గురించి, తాత్విక భావాలను గురించి, ఆలవాట్లను, ఆచారాలను గురించి పరిపూర్ణ అవగాహన అవసరం, అవసరమైన సూక్ష్మీకరణలు లేకుండాను, సార్వజనీనంగా తక్కువ వాక్యాలలోను, తమకు పూర్తిగా కొత్త అయిన సాంఘిక జీవితం నుంచి ఉద్భవించిన వదాలను భావం పోకుండా అనువాదకులు రష్యన్ భాషలోకి తర్జుమా చేయడంలో కృతకృత్యులయ్యారు.

కబీరు కవితలోవున్న ప్రత్యేకత చాలా తక్కువ పదాలను ఉపయోగించడం. పైకి చాలా శీఘ్రకలో వున్నట్టు కనబడినా కబీరు గేయాలలో గంభీర మైన వేదాంతార్థం వుంటుంది. అందుచేత ఈ లక్షణాన్ని చాలా జాగ్రత్తగా కాపాడాడు. రష్యన్ పాఠకుల లాభం కోసం ఆ గేయాలలో వున్న కవితాత్మ ప్రత్యేక లక్షణమైన ఉద్విగ్నతను అలాగే వుంచారు. అనువాదం చాలా తరగతి మాతృకలో వున్న చందస్సులోనే వచించింది. ఇది అంత శ్లేషయిన పనికాదు.

ప్రశంసార్హమైన మరొక విషయం ఏమంటే, మంచరైలిలో కబీరు చేసిన సాహిత్య ప్రయోగం సోవియెట్ రష్యన్ భాషలోకూడా చెడకుండా కాపాడడం. కబీరు తన భావాలను మామూలు రైతులు, చేతి పనులవారు ఉపయోగించే మాటలలోనే వివరించాడు. అనువాదకుడు కూడా ఆ పద్ధతినే అనుసరించాడు.

ప్రాచ్య సాహిత్యాన్ని అధ్యయనం చేసే సోవియెట్ పండితులు ఇటీవల మధ్యయుగానాటి ప్రాచ్య సాహిత్యానికి, యూరప్‌లోని రినైజాన్సు ఉద్యమానికి ఏమైనా సంబంధంవుందా అన్న విషయమై పరిశీలనా జరిపారు. ఆ రెండింటిని పోల్చి చూశారు.

భారతీయ రినైజాన్సు అనే అభిప్రాయాన్ని బలపరిచిన వారందరు మొట్టమొదట కబీరు రచనలనే ఉదహరించారు. ధాంచే, పెట్రార్కుల మరణానంతరం 100-150 సంవత్సరాలకాలం అమ్మించిన కబీరు ఎకాస్మాన్, రబెలాస్, లియొనార్డోదావించి, రాఫెల్, అల్బ్రెచ్ట్ డ్యూరర్‌లకు సమకాలికుడు. అయినప్పటికీ యూరపియన్ రినైజాన్సు ఉద్యమ ప్రభావంగాని; ఆ కాలపు రచయితల గ్రంథాల ప్రభావంకాని కబీరుపై పడిందని నిశ్చయంగాను చెప్పలేము.

కబీరు కవిత భారతీయ గడ్డమీదనే జన్మించింది. అక్కడే అభివృద్ధిచెంది వికసించింది. భక్తి ఉద్యమం ప్రభావం క్రింద మధ్య యుగపు భారత దేశంలో ఏర్పడిన

(మిగతా 7 వ పేజీలో)

గుంటూరు స్టేడియం కమిటీ

టెండరు నోటీసు

గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియం నిర్మాణానందర్భముగా ఈ దిగువ పనులకు టెండర్లు పిలిచిన పెండ్లు ది. 6.12.66 సాయంత్రం 3 గంటలవరకు గుంటూరు జిల్లా కలెక్టరు వారి ఆఫీసులోని స్టేడియం సమితివారికి చేరునట్లు పంపగోవచ్చును.

ప్రథమ ధరావత్తు

1. బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో మంచినీరు సరఫరా, మురికినీటి పారుదల సౌకర్యముల నిర్మాణము. రు. 1080 లు

పెండరుఫారములను ఆఫీసులో ది 30.11.66 తేదీనుండి అమ్మబడును. A మరియు B లైను కంట్రాక్టు పూర్తయితే పెండరుదేయుటకు అర్హులు. పెండరు ఫారములకు అర్హులు. 5.10 లు డబ్బుతో వెళ్లినవలెను. ఇతర వివరములు పై ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

యం. వెంకటరత్నం, బి. ఎ యస్.
ప్రతిపాదిత, గుంటూరు స్టేడియం కమిటీ, గుంటూరు.

రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కళాశాల, డెహ్రాడూన్

1967 ఆగస్టు నెలతో ప్రారంభమయ్యే కోర్సుకు ప్రవేశార్హతకై పరీక్ష

డెహ్రాడూన్‌లో గల రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కళాశాల ప్రవేశమునకై భారతదేశంలో నిర్ణయించబడిన కేంద్రాలలో 1967 ఏప్రిలు 21, 22వ తేదీలలో పరీక్షలు జరుగుతాయి. ఇంగ్లీషు మరియు లెక్కలలో వ్రాతపరీక్ష తరువాత మౌఖిక పరీక్ష ఈ పరీక్షలో వుంటాయి. పరీక్షలో అర్హత కలిగి నెలకు కాబడిన అభ్యర్థులు నిర్ణయింపబడిన మిలిటరీ అనుసరులలో వైద్యపరీక్షకు వెళ్ళవలసి వుంటుంది. వైద్య పరీక్షలో అర్హులని తేలిన అభ్యర్థులు మంచి తుది ఎన్నిక చేస్తారు.

సౌకర్యాలు : డెహ్రాడూన్‌లో గల రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కళాశాల, న్యూఢిల్లీలోని సైనిక కేంద్ర కార్యాలయం ఆజమాయిషీలో వుంది. వర్షికస్కూలు ఎడ్యుకేషనుతో, భోజన, గృహవసతి సౌకర్యాలు కలిగివుంటుంది. దాదాపు ఇండియన్ స్కూలు సర్టిఫికెట్ పరీక్షకు తయారుచేయబడుతుంది. అదనపు స్థాలలోగల సేవలకు కోర్సు ఎవారెటీలో ప్రవేశార్హతకై వారిని తయారుచెయ్యాలని ఉద్దేశ్యం. ఆటలు, మిలిటరీ ట్రైనింగు మున్నగు కార్యక్రమాలకు అన్నదమంచి సౌకర్యాలున్నాయి.

ఫీజు : భోజన, గృహవసతులు, ట్యూషన్, టెక్స్టు పుస్తకాలు, స్టేషనరీలతో కలుపుకొని ఫీజు సంవత్సరానికి రు 3,290 లు. సంవత్సరానికి ఇన్సిడెంటల్ ఛార్జీలుగా మరొక రు 850 లు అవసరం, దాదాపు తల్లిదండ్రులు, పోషకులు సైన్యంలో చేరడానికై వారి బిడ్డలను, సంరక్షణలో వున్నవారిని అంగీకరించినట్లయితే నెలకయిన అభ్యర్థులకు ప్రివిలెజ్డు రేటు సంవత్సరానికి రు 1,600 లు. సంవత్సరానికి రు 850 లకు ఛార్జి చేస్తారు.

స్కాలరు షిప్పులు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలిచ్చే అనేక స్థాలరు షిప్పులను అభ్యర్థులకు మెరిట్ బేసిస్‌పై ఇస్తాము. తలిదండ్రులు లేదా పోషకులు రాబడినిబట్టి కూడా స్కాలరుషిప్పులు ఇస్తారు.

దరఖాస్తు చేయువిధం : అభ్యర్థుల సంతకం చేయబడిన మూడు పాసుపోర్టు సైజుగల ఫొటోగ్రాఫులను నిర్ణయించబడిన డూప్లికెట్ దరఖాస్తు ఫారాలతో జతపరచి దరఖాస్తుదారుని తలిదండ్రులు లేదా పోషకులు మామూలుగా పనిచేసే ప్రాంతంలోగల రాష్ట్రప్రభుత్వపు ఎదురా కార్యదర్శులకు 1967 జనవరి 16వ తేదీలోగా అందునట్లు పంపవలెను. ఈ కళాశాల ప్రవేశంకోరే అభ్యర్థులు 1967 జూలై ఒకటవ తేదినాటికి 11 సంవత్సరాలు తక్కువ కాకుండా, 13 వ సంవత్సరం నిండకుండా వయస్సు వుండవలెను.

పూర్తి ఇతర వివరాలు ; కళాశాల చెందిన, మోడల్ ప్రశ్నపత్రాలు, దరఖాస్తుఫారాలు ప్రిన్సిపాల్, రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కళాశాల, డెహ్రాడూన్, మరియు ఆయా ప్రాంతాలకు చెందిన రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శి నుంచి పొందవచ్చును.

D A 66/455

"అటకత్తె"
— శ్రీ ఎన్. బాబ్జీరావు

బొంబాయి సమీపంలోని భానాలో టిడర్‌సన్ హిందూస్థాన్ లిమిటెడ్‌వారి పెట్రోలు తయారీ సంస్థ. ప్రపంచం మొత్తంలోనే అత్యంతఆధునికమైన పరికరాలతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీలో పెంకుడుకు కాలుగు విస్కోసిటీగల తయారుచేయవచ్చు

రాశిచక్రం

శని	రాహు		
	రాశిచక్రం		గురు
	రవి శుక్ర	కేతు బుధ	కుజ

27-11-66 మొదలు 3-12-66 వరకు

గ్రహస్థితి: మేషంలో రాహువు; కర్కాటకంలో గురువు; కన్యలో కేతువు; తులలో బుధుడు, కేతువు; వృశ్చికంలో రవి శుక్రుడు; మీనంలో శని; చంద్రుడు వృషభ, మిథున, కర్కాటకాలలో—

• • •

పేదరికగ వస్త్ర మానె ధరణి లోగడ కన్నా స్థితికాని వస్తవి, వారం రెండవ సగంలో కొద్దిగా తేడా అయ్యేమాదవ కవ బడుతుంది.

మేషం : (అశ్విని, భరణి, కృత్తిక, 1 పా.)

కుటుంబంలో చిన్న చిన్న కారణాలతో వివాదాలు తలయెత్తుతూ ఉంటవి. వీటివల్ల మీ ఆరోగ్యంలో చిక్కులు తలెత్తే అవకాశం ఉంది. అందువల్ల, మీరు సహనంతో మెలగుతూ వివాదాలు రేగకుండా వుండేటట్టు చూడండి. ఈ వారం, మీ ఇంటికి ఎప్పుడూ అతిథులుగా రావివారు అతిథులుగా వస్తారు. స్థిరాస్తి వృద్ధి ప్రయత్నాలు ఈ వారం సఫలం అవుతవి. ఈ సంబంధంలో వారం రెండవ సగం ఎక్కువ అనుకూలంగా వుంటుంది. ఉద్యోగంలో ప్రోత్సాహకరమయిన మార్పులువస్తవి. వ్యాపారాలలో అంతగా అనుకూలంవుండదు. 29, 30 తేదీలలో ప్రయాణాలు, ధనాదాయం సక్కాలకేపాలు.

వృషభం : (కృత్తిక 3 పా. రోహిణి మృగశిర 2 1, 2 పా.)

డబ్బు విషయం ఈ వారం ఎక్కువగా ఉంటుంది. అప్పులు బాగా పెరుగుతవి. ఇతరుల చేతిమంచి వస్తవి అని మీరు నమ్మి ఉన్న డబ్బు మొత్తాలు రావు. ఈ సమయంలోనే పెద్ద విలువగల స్థిరాస్తి కొనవలసిన అవసరాలు, అందుకు అవకాశాలు కనబడుతవి. అయితే డబ్బు పట్టుబాటు పరిగా జరగదు. వ్యాపారాలు కొత్తగా ప్రారంభించాలని తలుస్తారు. కాని ఆ విషయంలోను డబ్బు ఇబ్బందే అడ్డం వస్తుంది. ఉద్యోగంలో స్థానం మార్పులు రాగల సూచనలున్నవి. విద్యా ప్రయత్నాలు తృప్తికరంగా సాగుతవి. 2, 3 తేదీలలో కోర్టు కచేరీలలో జయకూలత; ధర్మకార్యాలు; ప్రయాణాలు.

మిథునం : (మృగశిర 3, 4 పా. ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3, పా.)

ఎటువంటివారి ఆదరాభిమానాలు సంపాదించుకొని గౌరవం పొందగలుగుతారు. సంఘంలో మీరు మంచితనంతో పెద్ద పదవులు ఏర్పాటు చేసుకొంటారు. ఈ వారం మీరు మీ ఆరోగ్యం గురించి బాగా జాగ్రత్తగా వుండండి. బంధువర్గంలోని కొందరు మీతో కలహాలకు దిగుతారు. అంతేకాకుండా, మీకు కొంత డబ్బు నష్టం కూడా కలిగిస్తారు. ఈ విషయంలో మీరు వీలయినట్టు జాగ్రత్తగా వుండండి. వారం మొదటి సగంలో కోర్టు కచేరీలలోని వ్యవహారాలకై డబ్బు ఖర్చుచేయవలసివస్తుంది. అయితే, అనుకూలత వుంటుంది. వృత్తిలో గౌరవం, ఆదాయం పెరుగుతవి. 2, 3 తేదీలలో అధికారులవల్ల సహాయం; విద్యా వ్యాసంగాలలో గొప్ప అనుకూలత.

కర్కాటకం : (పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష)

బుద్ధికి పదును పెట్టే చదువులు చదువుతూవచ్చినవి, అటువంటి చదువులవల్ల, ప్రయోజనం పొందడానికి ఈ వారం బాగా అనుకూలంగా వుంటుంది. రాకపోను, దానికి నాలుగు, అయిదు రాను లోను ఉన్నగ్రహాలు చాలా అనుకూలమయినవి. తత్రాపి - వారం అంతా అనుకూల మయినదే అయినా వారం రెండవ సగం ఎక్కువ తృప్తికరంగా వుంటుంది ఈ వారం మీ సంఘాలలో, మీ చుట్టూ వుండేవారిలో తగినంత గౌరవం పొందుతారు. ఈ వారం డబ్బు విషయంలో పెద్ద వృద్ధి వుండదు. ఇబ్బందులు ఇబ్బందులే అయి పోతుంది 27, 28 తేదీలలో ఉద్యోగ, వ్యాపారాలలో అనుకూలమైన మార్పులు, సంతోషవార్తలు.

సింహం : (మఘ, పుబ్బ, ఉత్తర 1 పా.)

మీ జీవిత వృద్ధి యోగానికి దారితీసే అవకాశాలు క

చిత్ర జ్యోతి

నారదుడుగా రామ్మోహన్

సిరిదేవి ప్రొడక్షన్స్‌వారి తెలుగు చిత్రం "రతీ మన్మథ"లో పాతబడిన కొత్త నటుడు రామ్మోహన్ నారదుడుగా నటిస్తున్నారు.

ఇటీవల మద్రాసులోని గోల్డెన్ స్టూడియోస్‌లో ఈ చిత్రంలో వజ్రనాథుని అంతఃపుర వన్నివేశం చిత్రీకరించబడింది. కొన్ని ఆకృత్యాలను చేసిన తర్వాత ఈ రాక్షసరాజు తన అంతఃపురానికితిరిగివచ్చిన వన్నివేశమిది. పరశక్తి అరాధించవలసిందిగా వజ్రనాథుని భార్య వసుమతి తర్జను చేయుచుంటుంది ఇంతలో తిలహాలో ఆనుడు నారదుడు వచ్చి, శ్రీకృష్ణునికి లొంగిపోవలసిందిగా వజ్రనాథుని హెచ్చరిస్తాడు.

ఈ చిత్రంలో రాక్షసరాజు వజ్రనాథుడుగా ఎన్. వి. రంగారావు, అతని భార్య వసుమతిగా జి. వరలక్ష్మి, కృష్ణుడుగా రమురామయ్య నటిస్తున్నారు.

ఇంకా ఈ చిత్రంలో కృష్ణకుమారి, కాంతారావు, అల్లు రామలింగయ్య, నారద, అదోని లక్ష్మి, రాజబాబు, రమాప్రభ నటిస్తున్నారు.

ఈ చిత్రాన్ని శ్రీ నాగయ్యనాయుడు డైరెక్టు చేస్తున్నారు. సంగీతాన్ని మంటపాక

"చిన్నమ్మ"లో దేవిక

వర్గీకృత ప్రకటనలు

ఎలక్ట్రికల్ సామానులు

విప్రిస్ లాంపు మరియు విట్టింగ్స్ డిస్ట్రిబ్యూటరు: మెస్సర్స్ రాజకమల్ ఏజన్సీస్ - మెయిన్‌రోడ్డు, విజయవాడ సంప్రదించండి.

ప్రకటన

హోమియోపతి పోషుద్వారా బోధించబడును. ఉన్నత M. D. H డిప్లొమా గ్రహీతచే నిర్వహింపబడును. ఉచిత సైకియాట్రిక్ క్లినిక్ హోమియోపతిక్ మెడికల్ కాలేజి 1222, నెంబర్ 22-B చందీమర్కెట్ దరఖాస్తు చేయుంది. ఇది ఇండియాలో మిక్కిలి పెద్ద కాలేజి

మెండరు బోటిమ

ఈ దిగువ పేర్కొనబడిన సామాగ్రి సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు ఆహ్వానిస్తున్నాము. సీలువేసిన టెండర్లు తేదీ 16-12-66 సాయంకాలము 4 గంటలకు తీసుకొనబడి అదేరోజు సాయంకాలం 5 గంటలకు కంకిపాడు బి. డి. ఓ. లేక వారు అనుమతించబడిన వారిచే తెరువబడును. టెండరుదారు కంకిపాడు సమితి అధికారులో సామాగ్రి అందజేయబడియున్నది.

1. Hand drill with gearattachment.
2. Mortie chisels (Various sizes)
3. Firmer chisels (Various sizes)
4. Hand saw (24" x 18")
5. Marking gange.
6. Oil stones.
7. Try squares.
8. Jack plan (with bits), (Iron and wood)
9. Augur sets.

గమనిక: 1. టెండరు అమోదించిన 15 రోజులలోగా సరుకు సప్లయిచేయవలెను.

2. టెండరుదారు టెండరులో రు. 200/- విలువగల ఎఫ్.డి.ఆర్ విజయవాడ సబ్‌రిజిస్ట్రారీలో కంకిపాడు సబ్‌రిజిస్ట్రారు పేరుమీద కట్టబడిన డిపాజిట్ గాని, సమితి ఆఫీసులో డిపాజిట్ చెల్లించిన రసీదుగాని జతపరచవలెను. లేని యెడల టెండరు పరిగణింపబడదు.

3. పీ కారణము తెలియపర్చకుండగనే ఒక టెండరుగాని, అన్ని టెండరులుగాని తిరస్కరించుటకు కంకిపాడు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరుగారికి అధికారముకలదు.

4. సరకులను పరుచు సప్లయిచేయవలసిన ధరలతో సామ్మ సమితివారికి కలిసి సేయబడును.

(సం) ఎల్. చిదంబరం,
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు,
కంకిపాడు.

క్యామలగా జయలలిత

చిత్రసమీక్ష: "కన్నెపిల్ల"

సంవత్సరంపాటు దుట్టాల కేమి తక్కువ? ఎక్కడెక్కడివాడు వెతుక్కుంటూ వస్తాడు.

ప్రముఖ పారిశ్రామికవేత్త కాశీపతి విషయంలో ఇదే జరిగింది. ఆయన సంచరము హరించివేయడానికి గాడెకింది వంకికొక్కుల వలె రకరకాల బంధువుల చేరారు. బంధుప్రీతిగల కాశీపతి వారందరికి తనకు సంబంధించిన లౌకిక వ్యాపారాన్ని అప్పజెప్పాడు. గాడెకింది వంకికొక్కు ఏమిచేస్తుందో వారు కూడా అదే చేస్తున్నారు.

కాశీపతికి గారాబు మనుమరాలు క్యామల అంటే విపరీతమైన ప్రేమ. ఆమెకు ఒక మంచి యువకుడికిచ్చి వివాహంచేసే ఆస్తివి. ఆమెకు అతనికి అప్పజెప్పి తాను నిశ్చింతగా వుండాలని కాశీపతి తాత్పర్యం. కాని ఆమెకు ఆయన చూపించిన పెండ్లి కొడుకు నచ్చదు.

మనుమరాలికి వివాహం కుదరలేదన్న బెంగతో కాశీపతి మంచంపట్టాడు. ఆయనకు సంతృప్తి కలిగించాలన్న ఉద్దేశంతో క్యామల ఒక నాటకం ఆడుతుంది. తాను స్నేహితురాలిని కాలేజీకి పెళ్లకు పిలిచి నప్పుడు ఇంటికి వస్తుందగా రైలులో తారవడిన ఒక వల్లెమూరి గబ్బిలం ఆమెకు ఆకర్షకం వస్తాడు. అతనివాలకం, వెర్రివెంగళప్పల వేషాలుచూచి, అతనికి "1926" అని పేరుపెట్టాడు. అతనిని తాను ప్రేమించినట్లు నాటకమాడి, తాతయ్య జబ్బుకగ్గి పోగానే ఆ గబ్బిలాయిని తరిమివేస్తే?.....

వెంటనే క్యామల ఆ "1926" వద్దకు వెళ్ళింది. అతడు మొదట రానన్నప్పటికీ, చివరికి వచ్చాడు.

అతని పేరు "కృష్ణ" అని, అతడు విద్యావికుడైన ధనవంతుడని, అతనినే తాను ప్రేమించానని క్యామల తాతగారితో చెప్పి, నమ్మిస్తుంది. ఆ తాతగారు, తోడూ చూచి కాశీపతి వంతోనిస్తాడు. వారిద్దరికి వివాహం చేయడానికి నిశ్చయిస్తాడు.

కాని, "గాడెకింది వంకికొక్కుల" నాయకుడు కామరాజుకు ఇది కంటగింపుగా అస్తివి. క్యామలను ఎలాగో దారివిబోయే



పార్వతీపురం మహా కళామండలి అధ్యక్షుడు పెక్కు నాటక ప్రదర్శన లిచ్చిన రచయిత, నటుడు శ్రీ ఓలేటి బుచ్చిబాబు

దానయ్య ఎగరవేసుకు పోవడం అతడు ఎలా సహిస్తాడు? "కృష్ణ" విజృంభనం తెలుసుకుని కాశీపతికి చెబుతాడు, ఆయన మందివాడి, కృష్ణను గెంటివేస్తాడు.

"గాడెకింది వంకికొక్కుల"వర్గాలు మిక్కిలి మీదపడాయి. కాశీపతికి విచ్చిపట్టిందని వదంతి పుట్టిస్తారు. ఆయనకు విషమిచ్చి చంపేయాలని నిరాకరించిన డాక్టరునే హత్యచేస్తాడు కామరాజు.

ఈ హత్యా రహస్యాన్ని భేదించడానికి కాశీపతి మనుమడు-కాలేజీ విద్యార్థి. "సత్య హరిశ్చంద్రుడు" పూనుకుంటాడు.

చివరికి జరిగే ముష్టియుద్ధాలు, గుళ్ళవేటి తుపాకీ కాల్పులు తర్వాత కామరాజు కటకటాలలోకి "కట కటా!" అంటూ వెళ్ళిపోతాడు. కథ కంచికి వెడుతుంది. మరి, క్యామల, కృష్ణలకు వివాహమౌతుందని, మనం ఇంటికి వస్తామని వేరే చెప్పాలా!

కాముకీ పిక్చర్స్‌వారి "కన్నెపిల్ల"లో స్థూలంగా ఇదే కథ.

అవిశెట్టి వ్రాసిన పాటకు ఎమ్. ఎస్. విశ్వనాథం కూర్చిన సంగీతం బాగుంది. అవిశెట్టి వ్రాసిన సంభాషణలు చిత్రాన్ని చురుకుగా నడిపిస్తాయి.

క్యామలగా జయలలిత ఈ చిత్రంలో ఉత్తమ నటనను ప్రదర్శించింది. గంభీరమైన పాత్రలను కూడా పోషించగలదని నిరూపించింది. వెర్రివెంగళప్పగా, కృష్ణగా కపిదండర్ నటన ప్రేక్షకుల ను ఆకర్షిస్తుంది. తమిళనాడులో ఇదివరకే హీరోగా పేరు గడించిన ఈ నటుడు ఇక తెలుగు ప్రేక్షకలోకంలో కూడా చోటు చేసుకుంటాడు. కాశీపతిగా ఎస్. వి. రంగారావు నటనను గురించి వేరే చెప్పవలసిందేమున్నది? కామ్రాజుగా రాయ్ వగేష్ హాస్యం బాగుంది.

ప్రేక్షకులను ఆకర్షించగల హంగులు ఈ చిత్రంలో వున్నవని చెప్పవచ్చు. దీన్ని ఆంధ్రలో విజయా పిక్చర్స్‌వారు నిరుదలకేరు.

— తుర్లపాటి



"తీస్రీమంజిల్"లో షమ్మి, ఆశాపరేఖ్

ఎ.వి.ఎమ్. స్టూడియోలో దేవకన్యల నృత్యం

మొన్న ఎ.వి.ఎం స్టూడియోలో అకస్మాత్తుగా రంభ, ఊర్వశి, మేనక, తిలోత్తమ ప్రత్యక్షమైనారు. తీరామాస్తే, వీరు ఎ.వి.ఎం ప్రొడక్షన్స్‌వారి "భక్తప్రహ్లాద"లో నృత్యం చేయడానికి వచ్చారని తెలిసింది. రంభగా గీతాంజలి, ఊర్వశిగా విజయనిర్మల, మేనకగా విజయలలిత, తిలోత్తమగా శాంత నటించారు. ఈ చిత్రంలో హిరణ్యకశిపుడుగా రంగారావు, నారదుడుగా బాలమురళీకృష్ణ, ప్రహ్లాదుడుగా దేవీ రోజారమణి నటిస్తున్నారు. వీరే కాక, అంజలీదేవి, చూపాక, రమణారెడ్డి, రేలంగి, పద్మనాభం వున్నారు. ఈ హాస్యప్రధానం నన్నప్పుడు చిత్రంలో నవ్వులు పువ్వులు పూస్తాయన్నమాటే. ఈ చిత్ర దర్శకత్వం చిత్రపు నారాయణమూర్తి, సంగీత దర్శకత్వం ఎస్. రాజేశ్వరరావు.

పూర్తి అయిన చిత్రాలు

ఇందిరారమణ పిక్చర్స్‌వారి "సత్యమే జయం" తెలుగుచిత్ర నిర్మాణం తుదిమెరుగులు దిద్దుకుంటున్నది. ఇది ఈ నెలలో విడుదల కాగలదని భావించబడుతున్నది. దీనిలో గుమ్మడి, శోభనబాబు, రమణారెడ్డి, ముక్కామల, బాలకృష్ణ, ఎస్. వి. రామదాసు, రాజబాబు, లంక సత్యం, రాజశ్రీ, జి. వరలక్ష్మి, ప్రవస్థలక్ష్మి (రత్న) వాణిశ్రీ నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని పి.వి. రామారావు డైరెక్టు చేయగా, కోదండపాణి పాటలకు సంగీతం కూర్చారు.

మరొక తెలుగుచిత్రం "శ్రీమతి" కూడా హైదరాబాద్‌లోని పారథి స్టూడియోలో పూర్తి అయింది. కాంతారావు, శారద నటించిన ఈ చిత్రాన్ని విజయారెడ్డి డైరెక్టు చేశారు.

కబీర్ కమనీయకవిత

(4 వ పేజీ తరువాయి)

సంస్కృతిని, ప్రజల భావాలలో వచ్చిన బ్రహ్మాండమైన మార్పులను అయన కవిత ప్రతిబింబించింది. అప్పుడు భారతదేశంలో వచ్చిన మతసంస్కరణ ఉద్యమమంతా పట్టణాలలోని, గ్రామాలలోని ఉన్నత కులాలవారికి, సాంఘిక అన్యాయాలకు, పూర్వదర్శిడనకు వ్యతిరేకంగా చేతనులవారిలోను, ఇతరవిధాల వృత్తుల వారిలోను పెక్కుగా కలుగు అసంతృప్తికి, ప్రతిఘటనకు ప్రాతిపదిక, దుర్బలవర్గ మీదపన్న ప్రజల అసంతృప్తి, వారిలో అనేకులు వైష్ణవ మతంలో చేరడానికి దారి తీసింది. విష్ణువు మంచి కలవాడికి, అందానికి, సత్యానికి, న్యాయానికి ప్రతిబింబమనే భావింపబడేది. అందువల్ల వారంతా విష్ణువును ఆరాధించడం మొదలుపెట్టారు. ఈ భక్తి ఉద్యమం మధ్యయుగాల నాటి బానిస వ్యవస్థలో వచ్చిన సంక్షోభాన్ని, హిందూమతం లోని విపరీతాలకు వ్యతిరేకతను తెలియజేస్తుంది. అందుచేతనే "ది ప్రజాదరణ పొందిన జాతీయ సాహిత్యాభివృద్ధిని ప్రోత్సహించింది.

కబీర్ కవితా సంపదను మనం లోతుగా తరచిచూస్తే అయన రచనలన్నిటిలోను మానవతా వాదమే కనిపిస్తుంది. ఆ రచనలలో మానవునిలోని దైవత్వం పెక్కే నెట్టబడి, రక్తమాంసాలతో వున్న సాధారణ మానవుడికి, అతని దైనందిన సమస్యలకి, ఉద్వేగాలకి పూర్తి అవకాశం ఇవ్వబడింది.

పునరుద్ధరణ ఉద్యమ వు రోరలుగా కూడా కబీరు గేయాలలో మనకి కనిపిస్తాయి. మత సంబంధమైన ఏదివాదాన్ని, మతోన్మాదాన్ని అని వ్యతిరేకిస్తాయి. మానవుడు, కర్కశమైన నిగ్రహాలను అరాధించినంత కాలమూ, గుడ్డి మతద్వేషాలకు లోనైనంత కాలమూ, అతనికి ఉత్కృష్టమైన ఆనందం, స్వాతంత్ర్యం లభించవని అయన ప్రకటించారు. హిందువులలోగాని, ముస్లిములలోగాని, బ్రాహ్మణులలోగాని, మల్లాలలోగాని వున్న తురకిమానాన్ని అయన పెక్కే పించారు. వర్ణక్రిగలవారుగా నటించే కవిత కర్తలందరిని అయన బట్టబయలు చేశారు. కబ్బాలలోగాని, మెక్కాలలోగాని, మసీదులలోగాని. హిందూ దేవాలయాలలోగాని దేవుడు లేడు అన్నారు కబీరు. న్యాయము అనేది మసీదులలోను దేవాలయాల లోనుగాని, వేదాలలోను, కొరానులోను గాని లేవు. అవి మానవులోనే వున్నాయి. అతని స్వార్థరహిత్యంలోను, విజ్ఞానిలోను, దయార్ద్రభావంలోనూ, మనోవాక్కాయ కర్మలలోను అవి వున్నాయి. అందుచేత తీర్థయాత్రలకోసమూ, దేవతలకువ్రతా బలివానాలు చేయడంకోసమూ కాలాన్ని వ్యర్థపుచ్చకండి. మీలోని మానవుని చూడండి. అతనికి సహాయపడండి. సత్యంకోసం అతడు జరిపే అన్వేషణలో దారిచూపండి. నిజమైన ఆనందము, ఆనందము ఎక్కడ వున్నాయో అతనికి చూపండి. అని కబీరు ఉద్బోధించారు.

మహోన్నతమైన కబీరు కవితా సంపదత్వంలోనే బోధనాబ్ పాఠకులకు అందుబాటులోకి తీసుకొని రాబడుతుంది. అనివంగా వారికి భారతీయ సంస్కృతిలో మరొక మహోన్నతమైన సంపద వారికి కలిగినట్లయి పోతుంది.

ప్రవృత్తులు వేరైనా, విడదీయరాని జంట

శంకర్, జైకిషన్

హిట్ ట్యూన్స్‌ను కంపోజ్ చేయడంలో శంకర్, జైకిషన్‌ల మృదవిద్దులు. హిందీ చిత్రరంగంలో సంగీత దర్శకులను గురించి ఎక్కువగా తెలియనివాడు శంకర్, జైకిషన్ అంటే ఒక వ్యక్తేనని పొరపడుతుంటారు. శంకర్-జైకిషన్ జంటలో శంకర్ హైదరాబాదు వాసి అని, జైకిషన్ ఉత్తర భారతానికి చెందిన వారనికూడా కొంత మందికి మాత్రమే తెలుసు.

రెండు దశాబ్దాల సంగీత దర్శకత్వంలో శంకర్-జైకిషన్‌లకు అత్యున్నతమైన స్థానం వున్నది. వారు సంగీత దర్శకత్వం వహించిన ప్రతి చిత్రంలోను కనీసం రెండు ట్యూన్‌లన్నా హిట్ పరేడ్ ట్యూన్‌లుంటాయి. అప్పటినుంచి ఇప్పటివరకు ప్రతిసంవత్సరం కనీసం అరడజను సినిమాలకు తక్కువగా లేకుండా శంకర్-జైకిషన్‌ల సంగీతం వచ్చి కూర్చునన్న విషయం విజంగా అందరికీ ఆశ్చర్యం కలిగించకమానదు. శంకర్-జైకిషన్‌ల సంగీత నటిమకు ఇప్పటికీ మచ్చుతునకగా తీసుకొనవచ్చు.

సంవత్సరం, సంవత్సరం శంకర్-జైకిషన్‌లకు దేశంలో అనేక అవార్డులు లభిస్తున్నాయి, వారి మ్యూజిక్ రూమ్ అంతా అనేకమైన ట్రోఫీలతో నిండి, చూపరులకు పెద్ద ట్రోఫీల మ్యూజియంగా కన్పడుతుంది.

శంకర్-జైకిషన్‌ల సంగీత ప్రదర్శన జరిగితే ప్రదర్శన జరిగే స్టేడియం, హాలు పూర్తిగా క్రిక్కిరిసి పోయాయి. ఇటీవల అహ్మదాబాదులో జరిగిన శంకర్-జైకిషన్‌ల సంగీత ప్రదర్శనకు వచ్చినంత జనం ఇంతవరకు ఏ మ్యూజిక్ డైరెక్టర్ ప్రదర్శనకు రాలేదట.

శంకర్-జైకిషన్‌ల సంగీతం మన దేశంలోనేకాక, విదేశాలలోకూడా పేరోళ్ళ కొనియాడబడుతున్నది. చైనా, రష్యా, చెకోస్లొవాకియా, టర్కీ, సమైక్య అరబ్ రిపబ్లిక్, లెబనన్, ట్రినిడాడ్, ఫిజీ దీవులు మొదలైన దేశాలలో చిన్నపిల్లలుకూడా శంకర్-జైకిషన్ ట్యూనింగను అలాపిస్తున్నారంటే ఆశ్చర్యపడవక్కరలేదు, అవకు పెక్కు భారతీయ చిత్రాలు విదేశాలలో బహుళ జనాదరణ పొందడానికి కారణం శంకర్-జైకిషన్‌ల సంగీతమే. మన దేశంలోకూడా పెక్కు చిత్రాలు శంకర్-జైకిషన్ కూర్చిన సంగీత నటిమతో రజతోత్సవాలు జరుపుకున్నాయి.

గత కొద్ది సంవత్సరాల కాలంలో దేశ రక్షణ నిధికి, జమ్మ సహాయనిధి, తదితర నిధుల సహాయానికి శంకర్-జైకిషన్‌లు తమ ప్రదర్శనలద్వారా లక్షలాది రూపాయలను సేకరించారు.

రాజ్‌కపూర్ చిత్రం "బ్రాస్" ద్వారా శంకర్-జైకిషన్‌ల పేరు ప్రచారంలోకి వచ్చింది. అప్పటినుంచి శంకర్-జైకిషన్‌లకు వ్యాపకతో మెలగుతున్నారు. ఇప్పటికీ కూడా వారు తమ గురించి వార్తా పత్రికలలో ప్రచురించదగిన విషయాలను, ఫోటోగ్రాఫులను కత్తిరించి అతి భద్రంగా దాచుకుంటారట.

శంకర్ ఎల్లప్పుడు సీరియస్‌గా ప్రవర్తించ మంతాతన కేమీవట్టనట్లు తప్పిస్తారు. అయితే, అప్పుడప్పుడు ఛలోక్తులు విసురుతుంటారు కూడా. భారతీయ సంగీతంలోను, పాశ్చాత్య సంగీతంలోను కూడా శ్రీ శంకర్ అపమాన వ్రజ్ఞనుగడించారు. ఆయనకు పెద్ద రికార్డుల లైబ్రరీవున్నది. శంకర్ సాధారణంగా తమ విశ్రాంతికాలాన్ని ఎక్కువగా రిహార్సల్ రూంలో హార్మోనియంపై కొత్త ట్యూనుల సాధన చేస్తూ గడుపుతారు. హార్మోనియంకాకుండా పెక్కు వాయిద్యాలను వాయించడంలో శంకర్ మంచి నేర్పరికూడా. వ్యాపార రంగంలో మంచి అనుభవశాలి అయినందున వారి వ్యాపార విషయంలో తుది నిర్ణయం శంకర్‌దే.

జైకిషన్ స్వభావం శంకర్ స్వభావానికి పూర్తిగా విరుద్ధం. జైకిషన్‌కు విలాసజీవితమంటే చాలా ఇష్టం. సాధారణంగా జైకిషన్ క్రమబద్ధమైన జీవితాన్ని గడుపుతుంటాడు.

అపీసులో పనిముగిసిన తరువాత విరామ సమయంలో స్నేహితులతోను, బంధువులతోను జైకిషన్ తమ కాలాన్ని గడిపేస్తాడు.

బొంబాయి సినిమా లేఖ

శంకర్‌మాదిరిగానేజైకిషన్‌కూడాఅనేకరకాల వాయిద్యాలను వాయించగలరు. మంచి దుస్తులన్నా, అందమైన కార్లన్నా జైకిషన్‌కు చాలా ఇష్టం.

పరస్పర విరుద్ధమైన స్వభావం కలిగినప్పటికీ శంకర్-జైకిషన్‌లు విడదీయరాని జంటగా మెలుగుతున్నారు. వారిద్దరికి మధ్య కలతలువచ్చి విడిపోవనప్పుడు పెక్కు వదంతులు ఇటీవల వినవచ్చాయి. అయితే అవన్నీ నిజంకాలేదు. వీరైనా వివయమై విభేదాలు తరచుగా వచ్చినప్పటికీ వారిద్దరూ సర్దుకుపోతుంటారు.

వదంతుల ప్రకారం శంకర్-జైకిషన్‌ల విడిపోయిన సమయంలో, భారత సినీ రంగం ఉత్తమ సంగీతాన్ని అందించే దర్శకులను

"లాబెలా"లో భగవాన్

కోల్పోతుందన్న విషయం నిస్సందేహం. ఇటీవలి ఇంకా ఉత్తమ సంగీతాన్నందించి భారతదేశానికి శంకర్-జైకిషన్‌లు ఇంకా మంచి పేరు, ప్రతిష్ఠలను సాధించగలరని ఆశిద్దాం.

భారతీయ చిత్రోత్సవం ఈ వారంలో మాస్కోలో జరుగనున్నది. "చెమ్మీన్" (మళయాళం)", "అతిథి (బెంగాలీ)", "వదంది మందుకు (తెలుగు)", "షహీద్," శర్దా, "ఫూల్ బౌర్ పత్థర్," తూ హీ మేరీ జిందగీ (హిందీ) మున్నగు చిత్రాలు ఈ ఉత్సవంలో ప్రదర్శించబడతాయి. రాజేంద్రకుమార్, సాధన, జమున మున్నగు నటులు ఈ ఫెస్టివల్‌లో పాల్గొనే ప్రతినిధి వర్గంలో వున్నారు.

బందరు రోటరీక్లబ్ ఆధ్వర్యాన జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలలో భరతనాట్య ప్రదర్శనమిచ్చిన సత్యనారాయణ పడగను రోటరీ గవర్నర్ రామాచార్ దంపతులు అభినందించారు

హిందీ చిత్రాలపై నాసర్ మోజు

అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ నాసర్ ఇటీవల ఢిల్లీ వచ్చినప్పుడు "ఆర్జూ", "అమ్రపాలి" చిత్రాలను తిలకించారు. యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో కూడా వీటిని చూచారు. ఈ రెండు చిత్రాలు నాసర్ పరమానందంగా ఆనందించారట. తమ దేశంలో ప్రదర్శనకు "ఆర్జూ"ను సంపాదించిందిగా ఆయన కోరారట.

హిందీ చిత్రాలపట్ల నాసర్‌కు అవ్యక్తి అధికమని చెప్పబడుతున్నది. ప్రసిద్ధ తార పద్మినిని ఒకప్పుడు నాసర్ వివాహం చేసుకుంటారని వదంతులు ప్రచారమైన సంగతి పాఠకులకు విదితమే.

హైదరాబాద్‌లో "ఫూల్ బౌర్ పత్థర్" శతదినోత్సవం సందర్భంలో నిర్మాత ఓ. పి. రల్హన్‌కు బార్మినార్ సమీపాన ట్రోఫీని బహూకరిస్తున్న సమాచార శాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి

హిందీ చిత్ర వార్తలు

సునీల్ దత్‌కు నాగేశ్వరరావు పాత్ర: పద్మినికి భానుమతి భూమిక

తెలుగులో జయప్రదమైన "అంతస్తులు"ను దర్శక నిర్మాత బి. ఎస్. రంగా హిందీలో పర్దా చిత్రంగా నిర్మిస్తున్నారు. తెలుగులో నాగేశ్వరరావు దరించిన పాత్రను సునీల్‌దత్, భానుమతి పాత్రను పద్మిని నిర్వహిస్తారట. కృష్ణకుమారి పాత్రను నూతన్ నిర్వహించవచ్చునట. ఎ. భీమసింగ్ దర్శకత్వం వహించే ఈ చిత్రం డిసెంబర్ తొమ్మిదవ తేదీనుంచి మద్రాసు చిత్రకళ స్టూడియోస్‌లో నెట్టుకు వెళుతుంది.

ఈ చిత్రంలో అజిత్‌కుమార్, ప్రాణ్, రాజేంద్రనాథ్‌లు ఇతర పాత్రలను నిర్వహిస్తున్నారు. ఇది సిక్కుల భాగం ఉంటేలో చిత్రింపబడగలదట.

అఫ్రికాలో "నా ప్రేమ"

ఆర్. కార్పర్‌వారి ఈస్టుమన్‌కలర్ చిత్రం "మైలార్"లో ఎక్కువభాగం అఫ్రికాలో చిత్రం పడింది. దీనిలో అందాల జంట శశికపూర్, షర్మిలాటాగోర్ నటిస్తున్నారు. ప్రస్తుతం కీర్తిశేషుడైన కీన్యా రాజధాని నైరోబీలో వున్నారు. ఈ చిత్ర దర్శకుడు ఎన్. సుబ్‌దేవ్

వైజయంతి, షమ్మీకపూర్ జంట

ఎన్ ఎ.పెట్రో తీస్తున్న "ప్రిన్స్" చిత్రంలో షమ్మీకపూర్, వైజయంతిమాల నటిస్తున్నారు ఈ చిత్రం ఈస్టుమన్ కలర్‌లో తీస్తున్నారు.

"లా బెలా"

భగవాన్, సుజీత్‌కుమార్, కిమ్ప్రకాష్, అన్వార్, దేలాబోమ, మాధురి, కుమకుమ్ నటించిన "లాబెలా" డిసెంబర్‌లో గౌతమీ పిక్చర్స్‌వారి ద్వారా ఆంధ్రలో విడుదల కానున్నది. ఈ చిత్రానికి భగవాన్ దర్శకుడు. సంగీతదర్శకుడు సి. రామచంద్ర. ఇది వస్టెన్స్ చిత్రం. ప్రస్తుతం ఉత్తర భారతంలో జయప్రదంగా నడుస్తున్నది.

రాజ్‌కపూర్‌పై ఈజిప్టులో కనకవర్షం

రాజ్‌కపూర్ తీసిన "సంగం" చిత్రానికి ఈజిప్టులోని ఒక్క థియేటర్‌లో పది లక్షల రూపాయల కలెక్షన్ వచ్చింది. ఈజిప్టులో ఏ విదేశ చిత్రానికి అంత మొత్తం వసూలు కాలేదు.

ఫిరోజ్‌ఖాన్‌కు మంచి ఛాన్సు

ప్రసిద్ధ హిందీ నటుడు ఫిరోజ్‌ఖాన్ పద్మిని, ఉర్దూ భాషలో నిర్మించబడుతున్న

ఉత్తమ చికిత్స
ఏకారణముల చేతనైనా దాంపత్య సౌఖ్యం అసహనించ లేనివారు వెంటనే 15 సైపల స్థాంపుతో మమ్ము సంప్రదించండి

డా ఎ. పూర్ణచంద్రరావు
F.R.F.U. (Ceylon) R.A.M.P
పెక్కు స్పెషలిస్టు
W.D. క్వార్టర్సువద్ద, మూడియంరోడ్డు
గవర్నరుపేట, విజయవాడ-2.

మీ కుటుంబమంతటికిన్న
బిన్నీ వస్త్రములు
హనావా, ఆర్టిస్టిన్ కోటింగ్‌లు
మారల్‌బరాత్, వర్సిటీ సూటింగ్‌లు
ప్యూర్ సిల్కు షర్టింగులు
జార్జెట్, సాఫ్ట్ సిల్కు చీరలు
సిల్కుధోవతులు, ఉత్తరీయములు
టస్సూర్, డ్రిల్లు పాప్లిన్ గడి షర్టింగులు
బంటెక్స్ చేనేత చీరెలు
బంటెక్స్ దుప్పట్లు, షర్టింగులు
బిన్నీకంపెనీవారిచే నిర్ణయించబడిన ధరలకు లభించుచోటు
లక్ష్మీ జనరల్ స్టోర్స్, బిసెంటు రోడ్డు
మరియు
శిష్టా లక్ష్మీపతిశాస్త్రి, కాంగ్రెసు అభిగమరోడ్డు
గవర్నరుపేట.... విజయవాడ-2.

సీబా
పురుగు మందులు కొసాన్, కుమాన్ నువాన్, మరియు డైమెక్రాన్ వాడి మీ పంటలను పురుగుల బారినుండి పూర్తిగా రక్షించుకొండి.
సోల్ డిస్ట్రిబ్యూటర్స్:
ఫారం కెమికల్స్
పట్నం బజారు — గుంటూరు

బందరు రోటరీక్లబ్ ఆధ్వర్యాన సాంస్కృతిక ప్రదర్శనలు

బందరు రోటరీక్లబ్ ఆధ్వర్యాన జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలలో భరతనాట్య ప్రదర్శనమిచ్చిన సత్యనారాయణ పడగను రోటరీ గవర్నర్ రామాచార్ దంపతులు అభినందించారు

విజయా టాకీస్‌లో బాలల చిత్రం

విజయవాడ విజయాటాకీస్‌లో నవంబరు 27 వ తేదీ ఆదివారం ఉదయం 9-30 గంటలకు హోమివాడియావారి పూర్తి రంగుల తెలుగు చిత్రం "సంపూర్ణ రామాయణం" ప్రదర్శించబడుతుంది. ఇది బాలలకు ప్రత్యేకం.

విజయవాడలో సినిమాలు

విజయాటాకీస్	"డాక్టర్ ఆనంద్"
లక్ష్మీటాకీస్	"మనసేమందిరం"
జైహింద్	"మూలోకంలో యమలోకం"
మన్మథామందిరం	"శ్రీకృష్ణతులాభారం"
అలంకార్	"లేతమనసులు"
మారుతి	"ఆమె ఎవరు?"
శ్రీనివాస్	"కన్నెపిల్ల"
రాజకుమారి	"అన్నివసంతాలు"
రామాటాకీస్	"మనవర్గమందరి"
కళ్యాణమహల్	"గుండమ్మకథ"
విజయ	"ఇద్దరాడ 40 దొంగలు"
శేషమహల్	"చలో హైదరాబాద్"
సరస్వతి	"ఫూల్ బౌర్ పత్థర్"
వసంతరంగ్	"అవలేషన్ కౌంటర్‌స్పయ్"
లీలామహల్	"టు ట్రావ్ ది స్కై"
దుర్గామహల్ (పటమట)	"పెళ్లిగోడలు"

ప్రజా ప్రతినిధులుగా అక్రమ వ్యాపారస్తులు అనర్హులు - లోకసభచే సవరణ ఆమోదం

న్యూఢిల్లీ, నవంబర్ 26—

కనీసం అరు నెలల శిక్ష విధించబడిన అక్రమ విల్వదారులు, కల్తీనేరస్తులు ప్రజాప్రతినిధులుగా, రాష్ట్ర శాసనసభల, పార్లమెంటు సభ్యులుగా ఎన్నిక కావడానికి అనర్హులుగా నిర్ణయించడం జరిగినది.

పెట్రోలు ట్యాంక్ ప్రేలి ఒకవ్యక్తి దగ్ధమరణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మైసూరు, నవంబర్ 26 — పెట్రోలు ట్యాంకును విప్పు అంటుకొని పేలిపోగా వెంకటకృష్ణయ్య అనే వ్యక్తి మొన్న ఇక్కడ మాండ్యా సుగర్ ఫ్యాక్టరీ వద్ద మరణించాడు.

ట్రాక్టరు పెట్రోలు ట్యాంకు కారుతున్నందున్నందున, ఒక దీపం పట్టుకొని అతడు ట్యాంకుకువగుట ఎక్కడవున్నదో పరీక్షచేస్తుండగా ప్రమాదవశాత్తు ట్యాంకును విప్పు అంటుకొని ప్రేలినట్టు తెలుస్తోంది.

తంతి తపాలా శాఖ : ఆంధ్ర సర్కిల్

89 డబ్ల్యు. పి. స్టాండర్డు 20 చోప్ మీద అయిదు మెయిల్‌వాన్ బాడీలు నిర్మించుటకు పోస్టుమాస్టర్ జనరల్, ఆంధ్రసర్కిల్, హైదరాబాద్ వప్లయిస్ అండ్ డిస్పోజల్స్ డైరెక్టర్ జనరల్‌కి ఆమోదింపబడిన వరకూల నుంచి పేర్కొనిన యితర వరకూల నుంచి పిల్చిన టెండర్లు 15.12.66 మ॥12 గం.వరకు కోరబడుచున్నాయి. స్పెసిఫికేషన్లు, కంట్రాక్టు వరకు నిబంధనలు, నమూనా డ్రాయింగులు, పెట్టు ఏపోస్టాఫీసులో నైనను రు. 5 లు చెలించి అరీదుకు చేర్చి పొందుచు, దరఖాస్తుమీద నీవద్దనుంచి పొందవచ్చును. స్పెసిఫికేషన్లు, డ్రాయింగులు కగ్గె రాలకు దరఖాస్తులు పోస్టుమాస్టర్ జనరల్‌గారికి 1966, నవంబరు 30 వరకు తీసుకొనబడును. DA-6 (413)/66.

వర్గీకృత ప్రకటన

క్రయ ప్రకటన

ఇందుమూలముగా తెలియ చేయుటేమనగా, నాకు చెందియుండిన APK 5263 నంబరుగల ఎంబాసిడర్ కారు భీమవరం కావురస్తులు ఇళ్ళ మల్లికార్జునరావు నిమిత్తం ఇవ్వియు దగ్గ, వరకు మల్లికార్జునరావు వదకు కారును తనదని చెప్పుచూ అమ్మే ప్రయత్నంలో వున్నట్లు నాకు తెలియవచ్చినది. అనేదముగా ఎవరు కొన్నను వదరక్రయము కిన్ను బైండు చేయదనియూ, వదరకు సుర్వారావుపైన నేను తగు చర్యలు జరుపవలసి వున్నవని ఇందుమూలముగా ఎల్లరకు తెలియచేయడమైనది.

ఉంగరాల కృష్ణమూర్తి,
మేనేజింగ్ ప్రొప్రయిటర్,
పాండురంగా టాకీస్, భీమవరం.

ఏజంట్లు కావలెను

ఈ దిగువచోట్ల మా "ఆంధ్రజ్యోతి" దినపత్రికను దరావతు కట్టి తమ స్వంత కార్యక్షేత్రంపై నిశ్చయించుటకు ఏజంట్లుకావలెను.

విజయవాడ — శ్రీ॥ గో॥ జిల్లా
అన్నవరం — తూ॥ గో॥ జిల్లా
బి. పోలవరం — తూ॥ గో॥ జిల్లా

సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రజ్యోతి"

దక్షిణాది రాష్ట్రాలకు గోధుమ వప్లయిలో కోత విధింపు

కేంద్ర స్టేట్ మంత్రి శ్రీ గోవిందమీనన్ వెల్లడి

మద్రాసు, నవంబరు 26 — గోధుమకు బదులు అంత విధించినప్పటికీ ఇండియాకు అమెరికా గోధుమ సప్లయి చేసే అవకాశాలున్నట్టు కేంద్ర అహంగాల స్టేట్ మంత్రి శ్రీ పి. గోవిందమీనన్ నిన్న ఇక్కడ వెల్లడించారు.

ఈవిషయం ఇంకా పరిశీలనలో వున్నట్టు ఆయన తెలిపారు.

అమెరికావంటి గొప్పదేశం గోధుమ సప్లయిను నిరాకరించదు. నిరాకరించలేదు అని ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు.

దక్షిణాది రాష్ట్రాలకు గోధుమ కోటాను తగ్గించి దానిలో కొంతభాగాన్ని నీహార్ ఉత్తరప్రదేశ్‌లోని దుర్భిక్ష ప్రాంతాలకు వప్లయిచేసినంతమాత్రంచేత ఈ రాష్ట్రాలలో ఆహార పరిస్థితి నిమిందదని ఆయన అన్నారు.

బియ్యం వప్లయిలో కోత విధించితే పరిస్థితి క్లిష్టంగా వుండగలదని ఆయనఅన్నారు.

ఆంధ్ర, మైసూరు, మద్రాసు కేరళ రాష్ట్రాలకు గోధుమ వప్లయిలో కోత విధించవచ్చునని ఆయన అన్నారు.

కేరళలోని రాజకీయ పక్షాలు

ఎన్నికలలో ప్రవర్తనా నిబంధనావళిపై చర్చ

త్రివేంద్రమ్, నవంబరు 26 —రానున్న జనరల్ ఎన్నికలలో రాజకీయ పక్షాలు అనుసరించవలసిన ప్రవర్తనా నిబంధనావళి నిర్ధారించుటకు కేరళలోని అరు గుర్తింపబడిన రాజకీయ పక్షాలు మరొక నాలుగు గుర్తింపబడని రాజకీయ పక్షాలను రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించడం జరిగింది గుర్తింపబడిన రాజకీయ పక్షాలు కాంగ్రెస్, కేరళ జాతీయవాద (పార్టీ) కాంగ్రెస్, అతివాద, మితవాద కమ్యూనిస్టు పార్టీలు, ఎస్.ఎస్.పి ముస్లిం లీగ్, గుర్తింపబడని ఆర్.ఎస్.పి, జనసంఘం, స్వతంత్రపార్టీ, పి.ఎస్.పి.

కాంగ్రెస్ టిక్కెట్లకై చేనేత కార్మిక ఫెడరేషన్ విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబరు 26 — ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా) చేనేత పారిశ్రామికుల ఫెడరేషన్ కాంగ్రెసు కేంద్ర ఎలెక్షన్ కమిటికి చేసిన విజ్ఞప్తిలో వచ్చే ఎన్నికలలో పోటీ చేయుటకు కాంగ్రెసు టికెటుకై దరఖాస్తు పెట్టుకొన్న చేనేత కార్మికులకు కాంగ్రెసు టికెటు ఇవ్వాలని కోరింది.

ఆంధ్రజ్యోతి

సోమవారం, నవంబర్ 28

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం, 6.10 భక్తిరంజని, 6.45 సూక్తిముక్తావళి, 6.50 బజారు ధరలు, 7.15 హైదరాబాద్ వలె, 7.45 వంగీతకళ, 8.30 హైదరాబాద్ వలె, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 వేణువు, సా॥ 6.30 వంట సీమలు, 7.15 దీక్ష, 9.20 విరామ సంగీతం, 9.30 ఆంధ్రప్రదేశ్ జానపద గేయాలు.

హైదరాబాద్ - ఎ

495.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళధ్వని, 6.10 భక్తిరంజని, 6.45 సూక్తిముక్తావళి, 6.50 వాద్యగోష్ఠి, 7.15 ఎస్. బాలాంబ, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.40 చిత్రవళి, 2.00 లలితసంగీతం, సా॥ 6.30 వ్యావసాయిక విషయాలు, 7.15 ఏర్మ్ రికార్డు, 8.40 చిత్రసీమ, 9.45 ధ్వని.

హైదరాబాద్ - బి

69.42 మీ (3255 కిలో సై)

ఉ॥ 6.00 హైదరాబాద్ ఎ వలె, 6.0 హైదరాబాద్ ఎ వలె మ॥ 11.45 హైదరాబాద్ ఎ వలె, 12.30 హైదరాబాద్ ఎ వలె, సా॥ 7.15 హైదరాబాద్ ఎ వలె, 9.20 విరామ సంగీతం.

మద్రాస్ - ఎ

416.7 మీ (720 కిలో సై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం, 6.40 బజారు ధరలు, 6.45 సంగీతామృతం, 6.45 చిత్రగానం, 10.30 మధురగీతం, మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం, 1.30 వాద్యగోష్ఠి, సా॥ 6.00 విరామ సంగీతం, 6.20 చిత్రగానం, 7.30 వ్యవసాయ దాదులకు, 8.00 శ్రోతలు కోరిన పాటలు, 9.45 రాగం, తానం, పల్లవి, 10.30 చిత్రగానం.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలో సై)

ఉ॥ 6.00 మద్రాస్ ఎ వలె, 7.30 మద్రాస్ ఎ వలె, మ॥ 11.45 మద్రాస్ ఎ వలె, సా॥ 6.20 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు, 7.15 చిత్రగానం, 7.30 గీతమాలిక, 9.20 విరామ సంగీతం, 9.30 ఆంధ్రకళ కావడగేయాలు, 9.45 ధ్వని.

ఇండియాలో క్షామ నివారణకు కెనడా సహాయం

ప్రధాని పియర్సన్ వివరణ

ఆట్టావా, నవంబరు 26— ఇండియాలో క్షామ నివారణకు సహాయం చేయదానికిగల మార్గాలను గురించి కెనడా ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు ప్రధాని పెర్సన్ పియర్సన్ మొన్న కామన్స్ సభలో చెప్పారు.

ఇండియా క్షామ బాధితుల సహాయార్థం ఒక నిధిని ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష నాయకుడు జాన్ డిఫెన్ బేకర్ చేసిన సూచనను పరిశీలించడానికి పియర్సన్ అంగీకరించారు. ఆ నిధికి కెనడా ప్రజలు విరాళాలు అందజేయవలసివుంటుంది.

ఇండియా అవసరాలను వివరిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తనకు ఒక లేఖ వ్రాసినట్టు ప్రధాని తెలియచేశారు.

ఇండియాకు ఏ మేరకు సహాయం చేయాలో ఒక నిర్ణయం గైకొనడానికి తనకు తగిన సమాచారాన్ని అందజేయవలసిందిగా భారత హైకమిషనరును కోరామని, అందుకు సమాధానంగా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తనకు లేఖ వ్రాశారని ఆయన వివరించారు.

ఐదు వ్యవసాయ క్షేత్రాలకు యంత్రాల బహూకరణ

రష్యాతో ఒప్పందంపై సంతకాలు

మరొక 15 ట్రాక్టర్ కేంద్రాల స్థాపనకు మాస్కో సహాయం

న్యూఢిల్లీ, నవంబర్ 26—

ఇండియాలో అయిదు ప్రభుత్వ మేలిరకపు విత్తనాల ఉత్పత్తి క్షేత్రాలకు అవసరమైన 1.5 కోట్ల రూపాయల విలువగల యంత్రాలను, ఇతర పరికరాలను రష్యా బహూకరించే ఒప్పందంపై నిన్న ఇక్కడ సంతకాలు జరిగినవి.

కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ వి. శివరామన్, ఇండియాలో రష్యా రాయబారి శ్రీ బి.ఎ. బెరిక్టోవ్ ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఈ సందర్భంలో శ్రీ శివరామన్ మాట్లాడుతూ వ్యవసాయ అభివృద్ధిరంగంలో ఉభయ దేశాల మధ్య మరింత సహకారానికి ఈ బహుమతి నాంది మాత్రమేనని అన్నారు.

ఒరిస్సా, హరియానా, మైసూరు, మహారాష్ట్రలలో ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాల స్థాపనకు ఈ బహుమతిని వినియోగించడం జరగగలదని ఆయన అన్నారు.

రష్యా రాయబారి శ్రీ బెరిక్టోవ్ మాట్లాడుతూ మరొక నది ప్రభుత్వ మేలిరకం విత్తనాల ఉత్పత్తి క్షేత్రాలకు, 15 ట్రాక్టర్ సర్వీసు కేంద్రాల స్థాపనకు అవసరమైన యంత్రాలను వాణిజ్య ప్రాతిపదికపై సప్లయిచేసే మరొక ఒప్పందం త్వరలో కుదరగలదనే ఆశాభావం వ్యక్తపరచారు.

మన ఉభయ దేశాల ప్రజలలో పెరుగుతున్న స్నేహ సహకారానికి ఈ ఒప్పందం నిదర్శనమని ఆయన అన్నారు.

ఇండియాలో ఆహార స్వయంపోషకత్వం సాధనకు ఈ చర్య తోడ్పడగలదని ఆయన అన్నారు.

తెగుళ్ళ నివారణకు వినియోగించే ప్రత్యేక రకం విమానాల సప్లయికి రష్యా సంసిద్ధతను తెలిపినట్టు ఆయన వెల్లడించారు.

200,000 టన్నుల ఎరువులను ఈ సంవత్సరం రష్యా సప్లయి చేయగలదని ఆయన అన్నారు.

(2 వ పేజీ తరువాయి)

ఇరిగేషన్, విద్యుత్ పథకాలు

పనులన్నీ ముగిసినవని ఇప్పుడు దేశం ప్రణాళికను అమలుజరపడానికి సిద్ధపడాలని ఆయన అన్నారు. నాల్గవ ప్రణాళిక ముసాయిదా ప్రతి ఒక్కరికీ సంతృప్తికరంగా వుండదని ఆయన అన్నారు.

అందరిని సంతృప్తిపరచడానికి 31 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో ప్రణాళిక అవసరమని ఆయన అన్నారు. ముసాయిదా ప్రణాళిక మన అవసరాలలో సుమారు 70 వంతులమేరకు తీర్చగలదని ఆయనఅన్నారు.

అసంతృప్తిని కలిగిన వారిమిదికి తగ్గించడంలోనే ప్రణాళికాసంఘం కొనసాగుతున్నట్టు ఆయన తెలిపారు.

నిధిర ప్రాంతాల అభివృద్ధికో అవసరమవుతున్న దని ప్రణాళికా సంఘం భావించడం లేదని, ప్రభుత్వం మరింత సమర్థంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారని ప్రభుత్వంపట్ల ప్రజల విశ్వాసం తిరిగి నెలకొనాలని ఆయన అన్నారు.

కేంద్ర పిటిపాడుదల శాఖ మంత్రి డాక్టర్ కె.ఎల్. రావు మాట్లాడుతూ నిర్మాణం దాదాపు పరిస్థితి వచ్చిన ప్రాజెక్టులకు మరింత సహాయం చేసినప్పటికీ పత్వర పరిశీలన చేయగలవని అన్నారు. వాటికి పూర్తి సహాయం చేయాలని అన్నారు.

మాజీ సైనికుల ఇబ్బందులు తొలగింపు

రక్షణ మంత్రి హామీ

న్యూఢిల్లీ, నవంబరు 26 — వివిధ అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించడంలో మాజీ సైనికుల సహాయాన్ని కూడా స్వీకరించాలనే సూచన ప్రత్యేకమైనదిగా నూతన రక్షణ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ విన్నవించారు.

భారతీయ మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు జనరల్ కె.ఎల్. కరియప్ప ఈ సూచన చేశారు.

పెక్కు యుద్ధరంగాలలో కాకతీరిన మాజీ సైనికుల నైపుణ్యాన్ని వినియోగించుకొనవలసి సూచన "ఆకర్షణీయంగా" వున్నదని రక్షణమంత్రి అన్నారు.

మాజీ సైనికుల సంఘం వార్షిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ వారి ఇబ్బందులను తొలగించడానికి కృషిచేయగలమని హామీనిచ్చారు. మాజీ సైనికుల పునరావాసానికి సహాయ పడగలమని ఆయన అన్నారు.

ఇండియాను త్వరలోనే అన్ని హంగులు గల దౌత్య కార్యాలయాన్ని ప్రారంభించడానికి కీవ్ నగరం నిర్ణయించినట్టు నైరోబీ వార్త.

అమెరికా వైఖరిలో మార్పు వచ్చినప్పుడే సాధ్యమని

బ్రిటన్‌కు రష్యా సూచన

మాస్కో, నవంబరు 26— సోవియెట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో, ప్రధాని కోసిగిన్‌తో రెండు రోజులపాటు చర్చలు జరిపిన తర్వాత బ్రిటిష్ విదేశాంగ మంత్రి జార్జి బ్రౌన్ నిన్న ఇక్కడ నుంచి బయలుదేరి లండన్ వెళ్ళారు.

ఆయన విమానాశ్రయంలో శ్రీ గ్రోమికో వీడ్కోలు చెప్పారు.

శ్రీ బ్రౌన్ విమానాశ్రయంలో సోవియెట్ వార్తా సంస్థ "టాస్" విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, తన పర్యటన అత్యంత ప్రయోజనదాయకమైనదని, సోవియెట్ నాయకులతో తాను నిర్మొహమాటంగా చర్చలు జరిపానని తెలిపారు.

ప్రపంచ శాంతి పరిరక్షణ సమస్యలపై బ్రిటన్, సోవియెట్ యూనియన్‌లు విశ్వసిస్తున్నాయని ఆయన అన్నారు.

శ్రీ బ్రౌన్ ఇక్కడ ప్రధాని కోసిగిన్‌తో 90 నిమిషాలపాటు చర్చలు జరిపారు. ఈ సంభాషణల తర్వాత ఉభయ పక్షాలలో ఏదీ కూడా ప్రకటన చేయలేదు.

అయితే నియంత్రాం పట్ల సోవియెట్ వైఖరిని గురించి శ్రీ గ్రోమికో తాను శ్రీ బ్రౌన్‌తో జరిపిన చర్చలలో వివరించేపట్టు అభిజ్ఞ వర్గాలు తెల్పుతున్నాయి.

యుద్ధవిరమణ సాధనకు చర్చలను ప్రారంభించే అభిలాష బ్రిటన్‌కు వుంటే దాటిగా అది మాస్కోలో కాక వాషింగ్టన్‌లో ప్రారంభించాలని శ్రీ గ్రోమికో స్పష్టంగా తెలియజేసినట్టు ఈ వర్గాలు సూచించాయి.

ఉత్తరవియత్నాంపై దాడుల కొనసాగింపు

సైగాన్, నవంబరు 26 — అమెరికా విమానాలు గురువారంనాడు ఉత్తర వియత్నాంలోని వార్తా సంకేతంపై, పెట్రోలు నిల్వగుంటలపై దాడులు చేశాయి.

రెండు అమెరికన్ హెలికాప్టర్ల కూల్చివేత

వియత్నాంలో గెరిల్లాలు మొన్న రెండు అమెరికన్ హెలికాప్టర్లను కూల్చివేశారు. కోస్తా ప్రాంతమైన బిన్‌దిన్ రాష్ట్రంలో పోరాటం చెలరేగినప్పుడు ఈ సంఘటన జరిగినట్టు అమెరికా సైనిక ప్రతినిధి చెప్పారు.

ఇండియాకు సోవియట్ ఆర్థిక ప్రతినిధివర్గం రాక

న్యూఢిల్లీ, నవంబర్ 26—మాస్కోలోని ఇండియా రాయబారి శ్రీ కేవల్‌సింగ్ నిన్న ఇక్కడికి వచ్చారు.

వచ్చే మూసారంభంలో ఇండియా సందర్శించనున్న సోవియట్ ఆర్థిక ప్రతినిధివర్గం విషయమై ఆయన భారత ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతారు.

ముసాపర్‌పూరు జిల్లాలో

ముసాపర్‌పూరు జిల్లాలోని పీడు బ్లాకులను త్రాండు దానోద్యమానికి విరాళంగా త్వరలో ఆచార్య వినోబాభావేకు సమర్పించనున్నట్లు తెలుస్తున్నది.

ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ కృషి

పూర్వానుభవాల దృష్ట్యా భావికార్యక్రమాన్ని రూపొందించదగునని భారత ప్రతినిధి సూచన

జనరల్ అసెంబ్లీ తీర్మానాలు అక్షరాలా సన్నిహిత ప్రణాళికకు అనుగుణంగా వుండేటట్టు చూడాలని శ్రీ పార్థసారథి వివరణ

న్యూయార్క్, నవంబర్ 26—

భవిష్యత్తులో శాంతి పరిరక్షణ చర్యల విషయమై విధానాలను రూపొందించడంలో పూర్వచరిత్రనుంచి పొందిన గుణపాఠాలను జనరల్ అసెంబ్లీ విస్మరించరాదని నిన్న ఐక్యరాజ్య సమితిలో ఇండియా సూచించింది.

అసెంబ్లీ ప్రత్యేక రాజకీయ సంఘ సమావేశంలో భారతీయ ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి ప్రసంగిస్తూ, ఐక్యరాజ్య సమితి ప్రణాళికకు అక్షరాలా అనుగుణం కాని జనరల్ అసెంబ్లీ తీర్మానాలు అత్యధిక సంఖ్యాకుల సహకారాన్ని పొందినప్పటికీ సమితి పాలనాధ్యక్షతను పెంపొందించడానికి, పూర్వచరిత్ర గుణపాఠాలలో ఇదొకటని పేర్కొన్నారు.

అంతర్జాతీయ శాంతి భద్రతల పరిరక్షణ సమస్యలలో భద్రత సంఘం పాత్రను తృప్తిపరించడం తగదని ఆయన అన్నారు.

ఈ సమస్యపై ఇండియా వైఖరిని శ్రీ పార్థసారథి పునరుద్ఘాటించారు.

తటస్థ లేదా దర్యాప్తు అవసరాలతప్ప మిగిలిన అన్ని విషయాలకు సాయుధబలగాలను సంపేహాస్పద భద్రతాపంపూనికి పూర్తిగా పుండాలని ఆయన తెలిపారు.

ఒక వివాదంలో విమగ్నమైవున్న అన్ని దేశాలు అంగీకరించినప్పుడు ఏ చర్య బాధ్యతంపట్టనైనా తమకు పూర్తి సంతృప్తికరంగ నప్పటికి అసాధారణమైన పరిస్థితులలో తప్ప ఇతర సమయాలలో ఇతర సమయాలలో సాయుధ బలగాలను సంపాలన్న పరిపాదనకు వ్యతిరేకంగా ఓటు చేయరాదని అనుగణ్యాలు అంగీకారానికి రావచ్చునని ఆయన సూచించారు.

ఈ సమస్యవల్ల ఇండియా, ప్రపంచ దృక్పథాన్ని ఒకటిగా లేకపోయినా సమతుల్యమైనవని ఆయన అన్నారు.

ప్రధాని విన్సన్‌తో అయూబ్‌ఖాన్ చర్చలు

ప్రపంచ సమస్యలు ప్రస్తావనకు వచ్చినట్టు లండన్ వర్గాల వెల్లడి

లండన్, నవంబర్ 26— పాకిస్థాన్ అయూబ్‌ఖాన్ మొన్న బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్‌ను కలుసుకొని కామన్వెల్త్ ప్రపంచ సమస్యలపై 90 నిమిషాలపాటు చర్చలు జరిపారు.

అయూబ్‌ఖాన్ వారం రోజుల క్రితం ఇక్కడకు వచ్చినప్పటి నుంచి వారిద్దరు సమావేశమై చర్చ జరపడం ఇదే ప్రథమం.

నిన్న జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలు వెల్లడికాలేదు కాని ప్రాంతీయ రాజ్యాల సంబంధాలు, వియత్నాం, అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం సమస్య, ఆర్థిక సమస్య ప్రస్తావనకు వచ్చి వుండవచ్చునని అభిజ్ఞవర్గాలు పేర్కొన్నారు కామన్వెల్త్ ఎత్తివేసిన తర్వాత ఈ సమావేశాలు జరిగినట్టు అయూబ్‌ఖాన్ తెలిపారు.

ప్రెస్ కౌన్సిల్ విర్మాణం

ఢిల్లీ హైకోర్టులో రిట్ పిటిషన్‌లు

న్యూఢిల్లీ, నవంబరు 26— ప్రెస్ కౌన్సిల్ నిర్మాణాన్ని సవాలుచేస్తూ రాజ్యాంగంలోని 22 వ సూత్రం ప్రకారం నిన్న ఢిల్లీ హైకోర్టులో రిట్‌పిటిషన్‌లు దాఖలు అయ్యాయి.

ఇండియా ప్రభుత్వం ఇటీవలనే ప్రెస్ కౌన్సిల్ సభ్యుల పేర్లను ప్రకటించింది.

ఇద్దరు వర్కింగ్ జర్నలిస్టులు శ్రీ మోహన్‌రామ్, శ్రీ దీపక్ రామూరామ్ చౌధురి రిట్‌లను వేశారు. ప్రెస్ కౌన్సిల్ చట్టానికి విరుద్ధంగా కౌన్సిల్ నిర్మాణం జరిగినట్టు వారు ఆరోపించారు.

జోర్డాన్‌లో ప్రదర్శనలు

(1 వ పేజీ తరువాయి)

అమ్మాన్‌లోని ఒక ఆరబ్ ఉన్నతాధికారి నుంచి ఈ సమాచారం అందినట్టు పేర్కొంటూ జోర్డాన్ పశ్చిమ తీరంలోని నగరాలకు, గ్రామాలకు, శరణార్థి శిబిరాలకు, తూర్పు ప్రాంతానికి మధ్య సంబంధాలను విచ్ఛిన్నం చేసినట్టు ఆ వర్గం తెలియజేసింది.

జోర్డాన్ పేరిట వది ఇరువైపుల మధ్య రాకపోకలు సాగించడం కష్టసాధ్యమైనట్టు కూడా ఆ వర్గం పేర్కొన్నది.

అమ్మాన్‌కు దక్షిణంగా 50 మైళ్ళ దూరంలో వున్న అరిహా అను ఒక శిబిరంలో గల పాలస్తీనియన్ శరణార్థులు ప్రదర్శనలో చేరినట్టు కూడా ఈ వర్గం ప్రకటించింది.

ఇజ్రాయెల్ పరిహద్దునుంచి జెరూసలెం నుంచి మమూదు అయిదు మైళ్ళలోవున్న రామల్లాలో ప్రదర్శకులు రాజా హుస్సేన్ ప్రభుత్వాన్ని కూల్చాలనియు నినాదాలు చేసినట్టు ఆ వర్గం తెలియజేసింది.

ప్రదర్శకులు ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడించడాన్ని నిరోధించడానికి సైన్యం, సాయుధ పోలీసు దళాలు కాల్పులు జరిపాయని ఆరబ్ అధికారి ప్రకటించారు.

రాజా హుస్సేన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శనల సందర్భంలో సాగించిన కాల్పులలో ప్రాణాన్ని కోల్పోయిన 16 ఏళ్ళ వయస్సుగల పాలస్తీనియన్ యువకునికి అంతిమ యాత్రా కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేసినట్టు జెరూసలెం నుంచి రాయిటర్ విలేకరి తెలియజేస్తున్నారు.

జోర్డాన్ పట్టణాలలో కర్ఫ్యూ అమలు

అమ్మాన్, నవంబర్ 26— జెరూసలెం జోర్డానియన్ భాగంలో నిన్నరాత్రి 8.30 గంటలనుంచి పాక్షికంగా కర్ఫ్యూను విధించినట్టు ఇక్కడ అధికారయుతంగా ప్రకటించారు.

బ్రిటిష్ కౌన్సిల్ స్కాలర్‌షిప్‌లు

1967—68

యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఇంగ్లీషు అధ్యయనం, పరిశోధనలకై (భాషా కృషికి ప్రాధాన్యం) బ్రిటిష్ కౌన్సిల్‌వారు 1967-68 సంవత్సరానికై ఇచ్చు పది స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తులు భారత జాతీయుల నుంచి కోరబడుతున్నవి. రెండవ భాషగా ఇంగ్లీషు బోధన, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, చరిత్ర, సైన్సు, గణిత శాస్త్ర బోధన అంశాలకు ఈ స్కాలర్‌షిప్‌లు ఇస్తారు.

కాలపరిమితి, విలువ : ఒక విద్యాసంవత్సరానికై ఇచ్చు ఈ స్కాలర్‌షిప్‌లు తగినంతగా మెయింటెన్స్ గ్రాంటు, యు.కె. కు వెళ్ళడానికి, తిరిగి రావడానికి టూరిస్టు క్లాస్ సీప్యాసేజి సౌకర్యాన్ని కల్గివుంటాయి.

యోగ్యతలు : అభ్యర్థులు ఈ కనీస యోగ్యతలను కలిగి ఉండాలి:—

1. ఇంగ్లీషు అధ్యయనం, రెండవ భాషగా ఇంగ్లీషు బోధనకు : (ఎ) ఈ పథకంలో ద్వితీయ శ్రేణి మాస్టర్ డిగ్రీ (బి) డిగ్రీ లేక పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయిలో మూడేళ్ళ బోధన అనుభవం లేక ఈ పథకంలో పరిశోధన అనుభవం "ఎ" క్లాసులో పేర్కొనిన డిగ్రీని పొందిన తరువాత కలిగిఉండాలి.

అర్హత : విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, ఉపాధ్యాయ శిక్షణ లేక ఇతర ఉన్నత సాంకేతిక శిక్షణ సంస్థలలో పనిచేస్తున్న అభ్యర్థులే అర్హులు.

2. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ : (ఎ) పొలిటికల్ సైన్స్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఎకనమిక్స్ లేక సోషియాలజీలో సెకండ్ క్లాస్ మాస్టర్ డిగ్రీ కలిగి వుండాలి. (బి) "ఎ"లో తెలిపిన డిగ్రీని పొందిన తర్వాత పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో మూడు సంవత్సరాల బోధన, పరిశోధన లేక ప్రత్యక్ష అనుభవం ఉండాలి.

అర్హత : పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో అధ్యాపకులుగా లేక పరిశోధకులుగా లేక కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు, మున్సిపల్ కార్పొరేషన్‌లలో పరిపాలనా స్థాయిలో గల ఉద్యోగులు అర్హులు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మున్సిపల్ కార్పొరేషన్‌లలో పరిపాలనా స్థాయిలో ఐదు సంవత్సరాల అనుభవం కలిగి వున్నవారికి యోగ్యత విషయమై ఏ పథకంలోనైనా ట్యాటిలర్ డిగ్రీవుంటే చాలు.

3. చరిత్రకు : (ఎ) చరిత్రలో సెకండ్‌క్లాస్ మాస్టర్‌డిగ్రీ (బి) మాస్టర్ డిగ్రీని సంపాదించినతర్వాత మూడుసంవత్సరాల బోధనానుభవం డిగ్రీ లేక పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయిలో గాని లేక పరిశోధన, ప్రత్యక్ష అనుభవంగాని వుండాలి.

అర్హత : విశ్వవిద్యాలయం లేక పరిశోధన సంస్థలో ఇదే పథకంలో పని చేస్తున్నవారు లేక చరిత్ర విద్యాసంబంధ ప్రత్యక్ష ప్రయోజనకారి అగు ఉద్యోగాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల క్రింద పనిచేస్తున్నవారు అర్హులు.

4. సైన్సు, గణితశాస్త్రం బోధనకు : (ఎ) ఈ పథకంలో రెండవశ్రేణి మాస్టర్ డిగ్రీ అవసరం. (బి) డిగ్రీ లేక పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయిలో మూడు సంవత్సరాల బోధన లేక పరిశోధన అనుభవం "ఎ" లో పేర్కొన్న యోగ్యతను పొందిన తర్వాత ఉండాలి.

అర్హత : విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, ఉపాధ్యాయ శిక్షణ లేక ఉన్నత సాంకేతిక సంస్థలలో లెక్చరర్లుగా పనిచేసేవారు అర్హులు.

వయస్సు : 1967 సెప్టెంబరు 1వ తేదీ వరకు అభ్యర్థుల వయస్సు 35 సంవత్సరాలకు మించరాదు.

తుది తేదీ : 15 డిసెంబర్ 1966 వరకు దరఖాస్తులు చేరాలి.

దరఖాస్తు ఫారము, ఇతర వివరాలకై 23 సెం.మీ. × 10 సెం.మీ. సైజులోగల స్టాంపులుంటించని సొంతఅడ్రసు కవరును దానిపై "1967-68 సంవత్సరపు బ్రిటిష్ కౌన్సిల్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తుఫారము" అని వ్రాసి, తపిగువ ఏ అడ్రసుకైనా వ్రాయవలెను :

1) భారత ప్రభుత్వ విద్యా యంత్రాంగం, ఇ. ఎస్. 4 సెక్షన్, కర్జన్ రోడ్ "ఎ" బారక్స్, న్యూఢిల్లీ, (2) ది బ్రిటిష్ కౌన్సిల్, 21 జోర్‌బాగ్, న్యూఢిల్లీ, (3) ది బ్రిటిష్ కౌన్సిల్, ప్రైమ్ టవర్ బిల్డింగ్, హోమ్‌స్ట్రీట్, బొంబాయి-1, (4) ది బ్రిటిష్ కౌన్సిల్, 150-హడోస్ రోడ్, మద్రాసు-2, (5) ది బ్రిటిష్ కౌన్సిల్, 5, షేక్స్‌పియర్ సారిని, కలకత్తా-16.

DA 66/470.

విజ్ఞప్తి

ది 28—11—66 తేదీన విజయవాడకు సివిల్ సప్లయిస్ కమీషనరు గారు వచ్చుచున్నారు గనుక వచ్చివియ్యం వృత్తిచేయు ప్రతి మిల్లరు యీ మీటింగుకు నిరిగా వచ్చి మీటింగులో పాల్గొనవలెను.

యీ సంవత్సరం పూర్వు కాలమందు, కోత కాలమందు పడిన అధిక వర్షములవల్ల ధాన్యము గట్టి తగ్గిపోయి, పట్టి కొట్టుకుపోయి నాణ్యత తగ్గినది. వచ్చివి న్యూంగా రయాడేయునపుడు హెచ్చుగా నూకలు అవుచున్న కారణంవల్లనూ అ నూకల్కు పగం ధరే వచ్చునుగనుక మిగతా పగం ధర వచ్చివియ్యాలంటే కేవి రేటు నిర్ణయించాలి. పన అరకుండానే పట్టుబట్టుట కలుగునది రైతులు కష్టపడి పేసినందువల్ల బక్కిగెయిన్ అవగా కుప్ప ముక్క

కృష్ణమీనన్ అభ్యర్థిత్వం

కామరాజ్ నిర్ణయానికి విడిచిపెడుతూ కేంద్ర ఎన్నికల సంఘంతీర్మానం

న్యూఢిల్లీ, నవంబర్ 25— నార్త్-తూర్పు బొంబాయి లోకసభ నియోజకవర్గానికి కాంగ్రెసు అభ్యర్థి నిర్ణయాన్ని కాంగ్రెసు సెంట్రల్ ఎలెక్షన్ కమిటీ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌కు వదిలిపెట్టింది.

ఈ స్థానానికి శ్రీ వి. కె. కృష్ణమీనన్ దరఖాస్తు చేశారు.

బొంబాయి దక్షిణ నియోజకవర్గానికి శ్రీ ఎస్. కె. పాటిల్‌ను, సెంట్రల్ నార్త్ నియోజకవర్గానికి శ్రీ హరీష్ మహేంద్రను, సెంట్రల్ నియోజకవర్గానికి శ్రీ ఆర్. డి. భండారేను, నార్త్‌వెస్ట్ నియోజకవర్గానికి శ్రీ కాంతిలాల్ షాను సిఫారసు చేశారు.

బొంబాయిలోని 23 అసెంబ్లీ నియోజకవర్గాలకుకూడా అభ్యర్థులను నిర్ణయించారు.

శ్రీ కృష్ణమీనన్ లోగడ గెలిచిన ఉత్తర బొంబాయి నియోజకవర్గాన్ని ఇప్పుడు నార్త్ ఈస్ట్, నార్త్‌సెంట్ అని రెండు నియోజకవర్గాలుగా విభజించారు.

శ్రీ కామరాజ్ ఎలాటి నిర్ణయం తీసుకొంటారో తెలియజాలేదు. అయితే శ్రీ మీనన్ అభ్యర్థిత్వాన్ని గట్టిగా వ్యతిరేకిస్తున్న శ్రీ ఎస్. కె పాటిల్, కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయంతో సంతృప్తి చెందినట్లు విలేకరులతో చెప్పారు.

తన సూచన మేరకు వివాదాస్పదమైన ఈ సమస్యను కాంగ్రెసు అధ్యక్షునికి నిర్ణయానికి వదిలిపెట్టిన శ్రీ పాటిల్ అన్నారు.

కాంగ్రెసు కేంద్ర ఎన్నికల సంఘంలోని ఎక్కువమంది బొంబాయి నార్త్ తూర్పు నియోజకవర్గానికి శ్రీ ఎస్.జి. బార్వే అభ్యర్థిత్వాన్ని సూచించిన బొంబాయి ప్రదేశ్ ఎన్నికల సంఘం సూచనను కాదనడానికి అనుకూలంగా లేనట్లు కాంగ్రెస్ వర్గాలవారిద్వారా తెలుస్తున్నది.

కాంగ్రెసు అధ్యక్షుడు బొంబాయి నెహరు మనోకోలోకసభ స్థానానికి పోటీ చేయడానికి అంగీకరించవలసినదిగా శ్రీ కృష్ణ మీనన్‌ను కోరగలరని తెలుస్తున్నది.

శ్రీ పాటిల్ శ్రీ కామరాజ్, శ్రీ మతి ఇందిరాగాంధీలను వేరువేరుగా కలుసుకొన్నారు. బొంబాయి సి. సి. సి. అధ్యక్షుడు శ్రీ భేర్‌కూడా నేడు ప్రధానిని కలుసుకొన్నారు.

శ్రీ సాదిక్‌తన్వ కేంద్ర ఎన్నికలసంఘం నుండి తాను ఏమీ చేయజాలనని తనకు తెలుసునని అమె అన్నారు.

తనకాలలో కొన్ని సంతకాలు పనిచేస్తూ నర్వీసులు ఇంకా క్రమబద్ధం కానివారు చాలామంది వున్నారని, వారు సర్వీసు పొడిగింపుకు ఎదురుచూస్తూ వుంటారని, అనేక సందర్భాలలో మూడు నెలల తర్వాత జీతాలు వారికి అందుతున్నాయని అమె వివరించారు.

జిల్లా శ్రీ సంక్షేమ అర్గనైజర్ ఉద్యోగం నామ మాత్రపు గెజిటెడ్ హోదా కలది మాత్రమేనని. అమెకు జీవనాధి. ఇతర సౌకర్యాలుగాని ఏమీ వుండవని చెప్పారు.

ఎప్పుడూ మరొకరి జీపులో ప్రయాణం చేస్తూ పనిచేయడం ఎంత దుర్భరమో అనగా కూడ చేసుకోవచ్చునని, గ్రామీణ సంక్షేమ రాష్ట్ర కార్యాలయంలో ఎక్కువగా వున్న జీపులో "పనికి రాని" వాటిని ఇరవై జీపులనైనా తన శాఖకు ఇప్పించాలని అమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

తగిన విధుల లేకుండా సర్వీసు హోమ్, బాల్వాడీలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించడం ఎంత కష్టమో తెలుసుకొనాలని అమె అన్నారు.

"నాకు గుర్తుగా మధ్యవుండే మీ కుటుంబ శ్రీమతి కట్టడులలో పెట్టుకొనడానికే మీరంతా కష్టపడితే, దారిప్పిన వనితలను, సర్వీసు హోమ్స్‌లోవున్న వారిని కాపాడుతూ వస్త్రాన పెట్టాలంటే ఎంతకష్టమో, ఎంత డబ్బు అవసరమో మీ రెండుకు ఆలోచించగలరా?"

శ్రీ ప్రస్తుత పరిస్థితులలో తన జీవితంలో ఎదుర్కొనవలసిన వస్తున్న ఇబ్బందులను ప్రజలు అర్థంచేసుకొనాలని శ్రీమతి సదాలక్ష్మి విజ్ఞప్తి చేశారు.

"మహాయజ్ఞంలో జన్మించిన ద్రౌపదికే కీచకులు పెట్టిన కష్టాలు తరించడం కష్టమైనదే. ఆలాంటప్పుడు, ఈనాటి ఉద్యోగాలు చేయడానికి వస్తున్న మన ఆడపిల్లలు ఎలా వంటి కష్టాలు ఓర్చుకోవాలో అర్థంచేసుకొంది. ఆలాంటప్పుడు వారి జీతాలు మూడు నెలల వరకు ఇవ్వకపోతే ఎంత బాధో అలోచించుకోండి." అన్నారు.

రాష్ట్రంలోని జనాభాలో సగానికి పైగా శ్రీలే వున్నప్పుడు మొత్తం బడ్జెట్‌లో కనీసం అయిదు శాతం వరకైనా ఈ శాఖకు కేటాయించాలని అమె సూచించారు.

మహిళా సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీమతి సీతాదేవమ్మ స్వాగతం చెప్పారు.

అనిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి శేషు శ్రీరంగం కూడా ప్రసంగించారు. "ధైర్యంగా, నిర్భయంగా" ప్రసంగించినందుకు అమె మంత్రికి అభినందనలు తెలిపారు.

అంటరానితనం, పడుపువృత్తి నిర్మూలన

శ్రీ సంక్షేమశాఖకు అప్పగించడం తగునని శ్రీమతి సదాలక్ష్మి అభిప్రాయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 26— ఇప్పుడు జరిగా అమలు జరపడానికి వీలుకాకుండా కూడా అమె సూచించారు.

అంటరానితనాన్ని మొగవాడు బయటపాటించకపోయినా ఇంటికి తిరిగి వచ్చేవరికి ఇల్లో అదవారి బలవంతంవల్ల తన హరిజన మిత్రులను దూరంగా ఉంచాల్సి వస్తుందని అందుకే శ్రీ సంక్షేమ శాఖద్వారా అంటరానితనం గూర్చి శ్రీలలో ప్రచారంచేస్తే తప్పకుండా అంటరానితనం పోతుందని వీరు అన్నారు.

అలాగే ఆ శాఖద్వారా తమ నిర్ణయం పరిష్కరించుకోకుండా శ్రీలందరి గట్టి ప్రచారంచేసి సమస్యలను పరిష్కరించాలని అమె సూచించారు.

"శాసనాలను ఉల్లంఘించడం దేశ శ్రేయస్సుకే హానికరం"

చట్టబద్ధమైన పరిపాలనపట్ల ప్రజలు గౌరవం చూపాలని రాష్ట్రపతి రాధాకృష్ణన్ విజ్ఞప్తి

న్యాయశాస్త్ర వ్యాఖ్యాతలు నిష్పాక్షికంగా వ్యవహరించాలని కూడా ఉద్బోధ

అలహాబాద్, నవంబర్ 25 —

చట్టబద్ధమైన పరిపాలనపట్ల గౌరవభావం వుండాలని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అలహాబాద్ హైకోర్టు శతవార్షికోత్సవాలను అయన ప్రారంభిస్తూ ఇటీవల చట్టాలను ఉల్లంఘించే చర్యలకు ప్రజలు పాల్పడుతున్నారని, ఇలా చట్టాలపట్ల, న్యాయస్థానాలపట్ల ప్రజలకు గౌరవం తగ్గితే అది దేశానికి చాలా హానికరమని అన్నారు.

చట్టాలను గౌరవించడం, న్యాయస్థానాల పవిత్రతను కాపాడడం ప్రజల బాధ్యత, ప్రభుత్వం బాధ్యత అని రాష్ట్రపతి వివరించారు.

ప్రజలు చట్టాలను ఉల్లంఘించినప్పుడు శిక్షపడకుండా తప్పించుకొనాలని చూస్తారని డాక్టర్ రాధాకృష్ణన్ చెబుతూ, మహాత్మాగాంధి ఎన్నడూ శిక్షను తప్పించుకొనడానికి యత్నించలేదన్నారు.

దేశంలోని ప్రతి పౌరుని సంక్షేమం చట్టాల లక్ష్యమని అయన అన్నారు.

మన జీవనాలక్ష్యం రాజ్యాంగం ఉద్దేశంలో అత్యున్నతంగా నిర్వచించబడినదని. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మన్నన్నారం ఈ లక్ష్యాలుగా పేర్కొనబడినవని అయన అన్నారు.

చట్టాలకు వ్యాఖ్యానాలు చేసేవారు ప్రజలకు నిష్పక్షికంగా న్యాయం చేకూర్చాలని, లేకపోతే అది వాస్తవమైన న్యాయం కాకూడదని రాష్ట్రపతి అన్నారు.

న్యాయం అందరి అవసరాలకు అనుగుణంగా వుండాలని. పౌరులకు పౌరులకు మధ్య, పౌరులకు ప్రభుత్వానికి మధ్య, రాష్ట్రానికి కేంద్రానికి మధ్య ఏర్పడే వివాదాలపై అది తీర్పులు ఇవ్వాలని అయన అన్నారు.

అలహాబాద్ హైకోర్టు వర్తేక్ బహదూర్ సప్రూ, పండిట్ మదనమోహన మాలవ్యా, పండిట్ మోతీలాల్ నెహరూ వంటి న్యాయవాదులను కాజనిర్మాణం సృష్టించినదని రాష్ట్రపతి చెప్పారు.

ట్రాంబేలోని పెట్రోల్ శుద్ధికర్మాగారంలో అగ్నిప్రమాదం

బొంబాయి, నవంబర్ 25— ట్రాంబేలోని ఎస్సో పెట్రోల్ శుద్ధి కర్మాగారానికి చెందిన ఒక విభాగంలో నేటి తెల్లవారి జామున జరిగిన అగ్నిప్రమాదంలో నలుగురు కార్మికులు మరణించారు. మరి ముగ్గురు గాయపడ్డారు.

అగ్నిప్రమాదానికి ముందు ప్రేలుడుశబ్దం వచ్చినట్లు పోలీసులు చెప్పారు. ఆ సమయంలో ఎనిమిదిమంది అక్కడ పనిచేస్తున్నారు.

అగ్నిప్రమాదానికి కారణం తెలియలేకు ఈ ప్రమాదం గురించి కర్మాగారంవారు అధికారులకు తెలియజేశారు.

అగ్నిప్రమాదంపై దర్యాప్తు చేయడానికి మహారాష్ట్ర ప్రభుత్వం ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ అధ్యక్షతన ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించినట్లు ఎస్సో అధికారులు చెప్పారు.

పెట్రో-కెమికల్స్ పరిశ్రమలపై యాజమాన్యం

విదేశసంస్థలతో చర్చలపై రాజ్యసభలో ఉపమంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 25 — విదేశ సహకారంతో గుజరాత్‌లో నెలకొల్పనున్న పెట్రో-కెమికల్ పరిశ్రమ యాజమాన్యంలో ప్రభుత్వం అధికస్థాయిని ప్రస్తుతం జరుగుతున్న సంప్రతింపులలో విడనాడదని రాజ్యసభలో నేడు పత్యులు కోరారు.

దేశ ప్రయోజనాలకు విరుద్ధమైన ఎట్టి షరతు గైకొనబోవడం లేదని, పెట్రోలియం, కెమికల్స్ శాఖ సహాయమంత్రి శ్రీ ఇస్పల్‌సింగ్ సభకు హామీ ఇచ్చారు.

అమెరికా సహాయ సంస్థలకు మేనేజిమెంటు, సాంకేతిక నిపుణులు, పరిశ్రమలకు సంబంధించిన ముఖ్యవిధానాలపై ప్రభుత్వం దృక్పథం గురించి తెలియజేయడం జరిగినట్లు శ్రీ ఎ. డి. పణి అడిగిన ప్రశ్నకు అయన జవాబు తెలిపారు.

ఇండియా తన అభిప్రాయాలకు కట్టుబడి వున్నదని ప్రతిపాదనలు పూర్తయినట్లు అయన తెలిపారు, చర్చలు కడపన నెలలోనే జరిగినవి.

"మేనేజిమెంటు, సాంకేతిక వివరాలు ఇతర విషయాలలో మనం ఎంతదూరం వెళ్ళగలిగినదీ వృత్తపరచాము" అని అయన అన్నారు.

పెట్టుబడిలో తక్కువ మొత్తం పెట్టినప్పటికి, అంతకంటె అధికంగా మేనేజిమెంటులో భాగస్వామ్యం వుండాలని విదేశ సహాయ సంస్థలు కోరిన మాట యదార్థమే అని ప్రశ్నించగా, సదస్యులకు వివరాలు వెల్లడించడానికి ఉపమంత్రి నిరాకరించారు.

సంప్రతింపులలో ఎట్టి నిర్ణయం ఇంకా జరగలేదని అయన అన్నారు. "ప్రభుత్వం తన అభిప్రాయాలను స్పష్టపరచింది. వారు తమ దృక్పథాన్ని తెలిపారు" అని అయన అన్నారు.

50 కోట్ల రూపాయల పెట్టుబడితో నెలకొల్పే పెట్రో-కెమికల్ పరిశ్రమల విషయంలో అమెరికా సహాయ సంస్థల సంప్రతింపులు జరుపుతున్నాయి. అమెరికన్ అంతర్జాతీయ పెట్రోల్ కంపెనీ, యూనియన్ కార్బైడ్ కార్పొరేషన్ సంస్థలు కూడా ఇందులో వున్నాయి.

విదేశ సహకారం సాంకేతిక వివరాలకు మాత్రమే పరిమితమై వుంటుందని సంప్రతింపుల పరిధిని వివరాలు తెలియజేయగలమని హామీ ఇచ్చారని శ్రీ ఓరేన్ ఘోష్, శ్రీ అర్జున అరోరా కోరారు.

పార్లమెంటు సమావేశం జరగనప్పుడు ఈ విషయంలో నిర్ణయం గైకొనాలన్నది ప్రభుత్వం అభిమతం కాదని. ప్రస్తుత సమావేశం ముగిసేలోపుగా ఎంతమేరకు సంప్రతింపులలో పురోభివృద్ధి సాధించగలమో చెప్పగలమని, పార్లమెంటు సమావేశం జరుగుతున్నట్లు అయితే. సంప్రతింపులలో నిర్ణయం ఎట్టిదైనా తెలియ జేయగలమని ఉపమంత్రి అన్నారు.

ఇతర దేశాల నుంచి ఇంతకు సహాయం చేయగలమని తెలియజేయడం జరగలేదని అయన మరొక ప్రశ్నకు జవాబుగా వివరించారు.

న్యూఢిల్లీ, నవంబరు 25— వచ్చేనెలలో బాంకాక్‌లో జరగనున్న అయిదవ ఆసియా అటల బోటిలో ఇండియా పాల్గొనబోవడం లేదు.

వున్న అంటరానితనం చట్టాన్ని. వారకాంతల నిర్మూలన చట్టాన్ని తు, ద, తప్పకుండా అమలులోకి తేవాలంటే ఈ పనిని శ్రీ సంక్షేమ శాఖకు అప్పగించాలని ఆ శాఖ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి సూచించారు.

"దౌర్జన్య చర్యలు దేశసుస్థిరతకే ప్రమాదకరం"

ప్రధాని ఇందిర హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబర్ 25— ప్రస్తుతం దేశంలో జరుగుతున్న దౌర్జన్య సంఘటనలు కేవలం ప్రజాస్వామ్యానికి మాత్రమే గాక, దేశసుస్థిరత్వానికే ప్రమాదహేతువులని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు హెచ్చరించారు.

ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెసు ఏర్పాటు చేసిన కాంగ్రెసు కార్యకర్తల శిబిరానికి అమె ప్రారంభోత్సవం చేస్తూ దేశంలో ప్రతికూలతకు తప్పకుండా స్థాన మున్నదని, అంటే నాటికి కూడా దేశంపట్ల బిర్యత్రింద వలసిన కర్తవ్య మున్నదని అన్నారు.

ఈ కారణంగా మన ప్రజాస్వామ్యానికి గాని, దేశసుస్థిరత్వానికి గాని భంగం కలిగించే ఏ చర్యలకు అవి దిగజారవని ప్రధాని చెప్పారు.

కాంగ్రెసువాదులు కూడా దేశపట్ల తమ బాధ్యతను గుర్తించి పార్టీలో ఏమైక్యాన్ని పరిరక్షించాలని, ప్రజలతో సాన్నిహిత్యాన్ని పెంపొందించుకొనాలని అమె అన్నారు.

పార్టీ కార్యకర్తలు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధివలె వుండాలన్నారు.

ప్రతి పక్షాల నిరుద్యోగులకు కాంగ్రెసు కార్యకర్తలు అండగా నిలవాలని, దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలకు కారణాలను వారికి ప్రజలకు వివరించాలని అమె సూచించారు.

చతుర్వర్ణ ప్రణాళిక పరిణామం చాలా పెద్దదిగా వున్నదన్న విమర్శను గురించి అమె వస్తూ ప్రస్తుతం ఇలా విమర్శించేవారు ఇండియా వంటి పెద్ద దేశం అవసరాలను గుర్తించాలన్నారు.

ఢిల్లీలో వర్తకులచే ప్రశాంతంగా హర్తాళ్

ఒక్కచోట మాత్రం లాఠీచార్జి జరపగా కొందరికి స్వల్ప గాయాలు తగిలినట్టు వార్త

మొత్తం 53 మంది ప్రదర్శకుల అరెస్టు

న్యూఢిల్లీ, నవంబర్ 25—

పూరీ శంకరాచార్య, ప్రభుదత్త బ్రహ్మచారిల అరెస్టుకు నిరసనగా నేడిక్కడ వర్తకులు జరిపిన హర్తాళ్ ప్రశాంతంగా ముగిసింది.

ఈ హర్తాళ్ జరపాలని అఖిలభారత గోసంరక్షణ సంఘం కోరింది.

పాత ఢిల్లీలో ఒక్కచోటమాత్రం పోలీసులు లాఠీఛార్జి జరపగా కొందరికి స్వల్ప గాయాలు తగిలినవి ఇంతకు మించి మరెట్టి కుట్రపూరిత చర్యలు జరగలేదు.

అయితే అక్కడకూడా లాఠీఛార్జి జరపలేదని పోలీసులన్నారు.

ఈ హర్తాళ్ సందర్భాన్ని పురస్కరించుకుని ఢిల్లీలో చాలా కట్టుదిట్టంగా పోలీసులు గస్తీ ఏర్పాటు జరిగాయి.

ఉపద్రవాలను ఉల్లంఘించినందుకు మొత్తం 53 మందిని అరెస్టు చేశారు.

ఢిల్లీలోని అన్ని ప్రధానమైన మార్కెట్లను, స్టాక్ ఎక్స్ఛేంజీలను మూసివేశారు.

హర్తాళ్ జయప్రదంగా జరిగినదని గోసంరక్షణసంఘం ప్రతినిధి చెప్పారు.

న్యూఢిల్లీలో చాలా వాణిజ్య సంస్థలు మామూలుగానే తెరచి వున్నాయి.

పెక్కుచోట్ల జీవితభీమా సంస్థ ఉద్యోగుల సమ్మె

బొంబాయి, నవంబర్ 25— జీవితభీమా సంస్థలో ఆటోమేషన్‌కు వ్యతిరేకంగా ఆ సంస్థలో పనిచేసే 3వ, 4వ, తరగతుల ఉద్యోగులు నేడు సమ్మె చేశారు.

జీవితభీమా సంస్థ కార్యాలయంవారు నేడొక ప్రకటన చేస్తూ ఆటోమేషన్‌వల్ల పెక్కుమంది నిరుద్యోగులు కాగలరని ఉద్యోగుల సంఘం చేస్తున్న ప్రచారం సరైనది కాదని తెలిపారు.

ఈ పద్ధతి ప్రవేశపెట్టినందున ఉద్యోగుల తగ్గింపు జరగబోదని ప్రభుత్వం, భీమా సంస్థలూడా చాలా సార్లు హామీ నివ్వడం జరిగినట్లు ఈ ప్రకటన తెలిపింది.

నేటి ఉదయం అనుగుంటలకు బొంబాయిలో సమ్మె ప్రారంభం కాగానే రాత్రి షిఫ్టులో వున్న వాచ్‌మెన్‌లంతా ఆఫీసర్లకు లాఠీలు అప్పగించి వేశారు.

ఢిల్లీలో

ఢిల్లీలో సుమారు పదిహేనువందల జీవితభీమా సంస్థ ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నట్లు తెలియవచ్చింది.

కలకత్తాలో

కలకత్తాలో అరువేలమంది వరకు జీవితభీమా సంస్థ ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నట్లు తెలియవచ్చింది.

మద్రాసులో మొత్తం 1400 మంది జీవితభీమా సంస్థ పనివారిలో వెయ్యిమంది సమ్మెలో పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో జీవిత భీమా సంస్థ ఉద్యోగుల సమ్మె

పూర్తిగా సఫలమైనట్టు వార్త

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 26 — ఆటోమేషన్‌కు వ్యతిరేకంగా నేడు ఇక్కడి ఎల్ ఐ. సి. ఉద్యోగులు చేసిన ఒక రోజు సమ్మె పూర్తిగా సఫలమైనది.

పరిస్థితి ప్రశాంతంగానే వున్నది. ప్రతి రోజూ కలకలలాడే మూడంతస్తుల జీవితభీమా సంస్థ వారి డివిజనల్ కార్యాలయం నేడు గేటుకు తెరవున్నా దిక్కుతోచక కుర్చుంటూ ఎదురిలా వున్నది, ఉన్నతాధికారులు మాత్రం పని చేసుకొంటున్నారు.

ఐందరు డివిజన్‌లో కూడా సమ్మె సఫలమైనట్లు ఇక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నాయి. రాష్ట్రంలోని వివిధ పట్టణాలలో కూడా భీమా సంస్థ ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు.

బందరు డివిజన్‌లో సమ్మె విజయం

బందరు నవంబర్ 25 — జీవిత భీమా సంస్థ బందరు డివిజన్‌లోని 24 బ్రాంచీలలోను డివిజనల్ కార్యాలయంలోను మూడు వార్డుల తరగతి ఉద్యోగులు బందరు నేడు సమ్మెలో పాల్గొన్నారు.

మూడిటినూ గెలుచు సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె సఫలమైనది.

మహిళా సంక్షేమశాఖ

నిర్లక్ష్యం చేయబడనదని రాష్ట్రమంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 25—

మహిళా సంక్షేమ శాఖను చాలా నిర్లక్ష్యం చేశారని చెప్పడానికి తాను చింతిస్తున్నానని ఆ శాఖ మంత్రి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి నేటి సాయంత్రం ఇక్కడ అన్నారు.

రాష్ట్రంలోని మహిళా సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా ప్రారంభిస్తూ, తన శాఖకు ప్రణాళికలో "తక్కువ కేటాయింపు" చేసినందుకు అమె శ్రీ వసోప్పాన్ని వెల్లడించారు.

శ్రీ సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటుచేసి ఆరాశ అభివృద్ధి కొరకు కేటాయించిన మొత్తాన్ని పెంచవలసిన అవసరాన్ని ఈ సంవత్సరానికి కనీసం రూపాయల "తక్కువ మొత్తాన్ని" ఎంతకు కేటాయించాలని శ్రీమతి సదాలక్ష్మి ప్రశ్నించారు.

ప్రణాళికలో కోత మూలంగా, ప్రస్తుత మొత్తంలోనే ఇంకా పరిశీలనం కోతవిధిస్తారనే విషయం మరింత బాధాకరమైన విషయమని అమె అన్నారు.

ప్రధాన కార్యక్రమాలలో ఎంతో వాస్తవ జరిగిన తర్వాత తన శాఖకు జరిగిన కేటాయింపులో పనిచేయడం కోతకు చివరకు అంగీకరించవలసి వచ్చిందని అమె చెప్పారు.

చివరకు తన ఓటమిని అంగీకరించడం కంటె తాను ఏమీ చేయజాలనని తనకు తెలుసునని అమె అన్నారు.

తనకాలలో కొన్ని సంతకాలు పనిచేస్తూ సర్వీసులు ఇంకా క్రమబద్ధం కానివారు చాలామంది వున్నారని, వారు సర్వీసు పొడిగింపుకు ఎదురుచూస్తూ వుంటారని, అనేక సందర్భాలలో మూడు నెలల తర్వాత జీతాలు వారికి అందుతున్నాయని అమె వివరించారు.

జిల్లా శ్రీ సంక్షేమ అర్గనైజర్ ఉద్యోగం నామ మాత్రపు గెజిటెడ్ హోదా కలది మాత్రమేనని. అమెకు జీవనాధి. ఇతర సౌకర్యాలుగాని ఏమీ వుండవని చెప్పారు.

ఎప్పుడూ మరొకరి జీపులో ప్రయాణం చేస్తూ పనిచేయడం ఎంత దుర్భరమో అనగా కూడ చేసుకొనవచ్చునని, గ్రామీణ సంక్షేమ రాష్ట్ర కార్యాలయంలో ఎక్కువగా వున్న జీపులో "పనికి రాని" వాటిని ఇరవై జీపులనైనా తన శాఖకు ఇప్పించాలని అమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

తగిన విధుల లేకుండా సర్వీసు హోమ్, బాల్వాడీలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించడం ఎంత కష్టమో తెలుసుకొనాలని అమె అన్నారు.

"నాకు గుర్తుగా మధ్యవుండే మీ కుటుంబ శ్రీమతి కట్టడులలో పెట్టుకొనడానికే మీరంతా కష్టపడితే, దారిప్పిన వనితలను, సర్వీసు హోమ్స్‌లోవున్న వారిని కాపాడుతూ వస్త్రాన పెట్టాలంటే ఎంతకష్టమో, ఎంత డబ్బు అవసరమో మీ రెండుకు ఆలోచించగలరా?"

శ్రీ ప్రస్తుత పరిస్థితులలో తన జీవితంలో ఎదుర్కొనవలసిన వస్తున్న ఇబ్బందులను ప్రజలు అర్థంచేసుకొనాలని శ్రీమతి సదాలక్ష్మి విజ్ఞప్తి చేశారు.

"మహాయజ్ఞంలో జన్మించిన ద్రౌపదికే కీచకులు పెట్టిన కష్టాలు తరించడం కష్టమైనదే. ఆలాంటప్పుడు, ఈనాటి ఉద్యోగాలు చేయడానికి వస్తున్న మన ఆడపిల్లలు ఎలా వంటి కష్టాలు ఓర్చుకోవాలో అర్థంచేసుకొంది. ఆలాంటప్పుడు వారి జీతాలు మూడు నెలల వరకు ఇవ్వకపోతే ఎంత బాధో అలోచించుకోండి." అన్నారు.

రాష్ట్రంలోని జనాభాలో సగానికి పైగా శ్రీలే వున్నప్పుడు మొత్తం బడ్జెట్‌లో కనీసం అయిదు శాతం వరకైనా ఈ శాఖకు కేటాయించాలని అమె సూచించారు.

మహిళా సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీమతి సీతాదేవమ్మ స్వాగతం చెప్పారు.

అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి శేషు శ్రీరంగం కూడా ప్రసంగించారు. "ధైర్యంగా, నిర్భయంగా" ప్రసంగించినందుకు అమె మంత్రికి అభినందనలు తెలిపారు.

ఎలెక్ట్రానిక్ విభాగం హైదరాబాద్‌కు మార్చే ప్రతిపాదన

మహారాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకత

బొంబాయి, నవంబర్ 25 —ట్రాంబేలోగల అణుశక్తి సంస్థకు చెందిన ఎలెక్ట్రానిక్ విభాగాన్ని హైదరాబాద్‌కు మార్చాలనే ప్రతిపాదనను మహారాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించింది. ఈ ప్రతిపాదనను విరమించాలని కేంద్రాన్ని కోరారు.

ఎలెక్ట్రానిక్ విభాగాన్ని హైదరాబాద్‌కు తరలించవద్దని తాను ప్రధానికి చెప్పినట్టు ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ విలేకరులతో చెప్పారు.

అణుశక్తి సంస్థవారు హైదరాబాద్‌లో ఎలెక్ట్రానిక్ పరికరాలను తయారుచేసే ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తున్నారు.

ఎలెక్ట్రానిక్ విభాగాన్ని కూడా హైదరాబాద్‌కు తరలించాలనే ప్రతిపాదన వున్నది.

మైసూరు మంత్రివరంపై అవిశ్వాస తీర్మానం ఓటమి

బెంగుళూరు, నవంబర్ 25 — మైసూరు మంత్రి వర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని రాష్ట్ర శాసనసభ నేడు 121-33 ఓట్ల తేడాతో త్రోసిపుచ్చింది.

ఈ తీర్మానాన్ని ప్రతిపక్ష నాయకుడు శ్రీ కేవస్ప ప్రతిపాదించారు.

వివిధ రాష్ట్రాలకు తిండిగింజల పంపిణీ

కేంద్రం కొత్త విధానాన్ని రూపొందిస్తున్నట్టు ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడి

కోయంబత్తూరు, నవంబర్ 25—

ఆహార రంగంలో ప్రస్తుతం ఏర్పడిన క్లిష్టపరిస్థితి తట్టుకొనడానికై వివిధ రాష్ట్రాలకు గోదుమ, బియ్యం పంపిణీకి కొత్త విధానాన్ని తన మంత్రిత్వశాఖ రూపొందిస్తున్నట్టు కేంద్ర ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు వెల్లడించారు.

ఇక్కడ పత్రికా ప్రతినిధులతో అయన ప్రసంగిస్తూ ఆహారంకొరత వివారణకుగాను పొదుపు చర్యలను కట్టుదిట్టంగా అమలు జరపగల మన్నారు.

అమెరికా ఆహారధాన్యాల సరఫరాను నిలుపుచేయడం గురించి అయన ప్రస్తావిస్తూ గత సంవత్సరం అనావృష్టి పరిస్థితి ఎలా ఎదుర్కొన్నామో అలాగే యిప్పుడు కూడా ఈ పరిస్థితిని ఎదుర్కొనగల మన్నారు.

ప్రజలకు యిబ్బందులు కలగకుండాను, సంక్షోభం తొలగిపోయేటట్టు మనం చూడవలసివున్నదని, అందుకు చర్యలు గైకొనగలమని అయన అన్నారు.

ఆహారధాన్యాల సంపిణీకి తమ మంత్రిత్వశాఖ కొత్త విధానాన్ని రూపొందిస్తున్నట్టు అయన చెబుతూ జాతీయ స్థాయిలో ఆహారం అట్టిట్టు ద్వారా ఈ పరిస్థితులలో మనం ఎదుర్కొనాలని, సంపిణీ విధానాన్ని అభివృద్ధి స్థాయిలో నిర్ణయం తీసుకొనాలని ఈ సందర్భంలో దేశంలోని పరిస్థితి, పట్టబద్ధమైన రేషనింగ్ అమలులోవున్న ప్రాంతాల అవసరాలను దృష్టిలో వుంచుకొని వ్యవహరించాలని అన్నారు.

అయితే ఈ విధానం కఠినమైన పద్ధతులలో వుండబోదని, ఏయే ప్రాంతాల అవసరాలను పరిశీలించి వ్యవహరించడం జరుగుతున్నదన్నారు.

పట్టబద్ధమైన రేషనింగ్ అమలులోవున్న ప్రాంతాలలో బియ్యం రేషనింగ్ తగ్గించాలని ప్రభుత్వం సంకల్పించిందా అని ప్రశ్నించగా పరిస్థితిని సరిగా అంచనావేయడం పూర్తి అయిన తర్వాతనే రాష్ట్రాలకు కోటాను నిర్ణయం కాగలదన్నారు.

అయితే మహారాష్ట్ర అనావృష్టి ప్రాంతాలకు వరకును అందజేసేటట్టు దక్షిణాది రాష్ట్రాలకు గోదుమ రేషన్లు తగ్గించవలసి గలదని మంత్రి సూచించారు.

దక్షిణ రాష్ట్రాలలో ఆహారం బట్టెటను అనే విధానాన్ని నిర్వహించుకొనాలని అయన అన్నారు.

అస్సాంకు బియ్యం సప్లయి విలువుదల

కేంద్రం నిర్ణయం

గౌహతి, నవంబర్ 25— బీహార్, తూర్పు ఉత్తరప్రదేశ్‌లో తీవ్ర కుళ్ళిక పరిస్థితి దృష్ట్యా అస్సాంకు కేంద్రం బియ్యం సప్లయి చేయలేనని తెలియజేసినది. అదే విధంగా గోదుమ సప్లయి కోటానుకూడా తగ్గించడం జరుగుతుంది.

ఈ విషయాన్ని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా విన్న పత్రికలవారితో మాట్లాడుతూ వెల్లడించారు.

అస్సాంకు సాలీనా లక్షటన్నుల బియ్యం అవసరం వున్నదని అయన అన్నారు.

"శ్రీ శేషయ్య పరిస్థితి ఆందోళనకరం"

ప్రజాపార్టీ నాయకుల ప్రకటన

హైదరాబాద్, నవంబరు 25 — ఉస్మానియా ఫ్యాక్టరీ సమస్యపై గత 25 రోజులుగా నిరశన దీక్ష కొనసాగిస్తున్న శ్రీ వ్రత్తి శేషయ్య పరిస్థితి ఆందోళనకరంగా వున్నట్లు అర్థరు ప్రజాపార్టీనాయకులు శ్రీ టి. కృష్ణానంద తిలక్, శ్రీ పెద్దాల రామచంద్రరావుగారలు ఒక ప్రకటనలో తెలియజేశారు.

విన్న శ్రీ శేషయ్య ముఖ్యమంత్రికి సంపిన లేఖకు ఇంతవరకు ఏవిధమైన సమాధానం రాలేదని వారు తెలియజేశారు. శ్రీ శేషయ్య ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖలో అన్ని విషయాలను వివరించారు.

డిసెంబర్ ఒకటవ తేదీలోగా ముఖ్యమ

యు.జి.సి. స్కేళ్లను అమలుపరచాలి

ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల సంఘ కార్యదర్శి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 26— రాష్ట్ర ప్రభుత్వం మొదట యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ స్కేళ్లను అమలుపరచి వాగ్దాన ప్రకటన తర్వాత కూడా ఈ సహాయాన్ని కొనసాగించమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని ప్రభుత్వ కళాశాల అధ్యాపకులసంఘం కార్యదర్శి శ్రీ విశ్వనాథముద్దు కోరారు.

ఈ అంశంపై ముఖ్యమంత్రి ఇటీవల రాష్ట్ర శాసన మండలిలో చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ తమ సంఘ ప్రతినిధివర్గానికి పూర్వం ఇచ్చిన హామీకి వ్యతిరేకంగా ఈ ప్రకటన ఉన్నదని శ్రీ ముద్దు అన్నారు. నవంబరు 11వ తేదీన ముఖ్యమంత్రి ఇచ్చినహామీకి వాడకటుబడిఉండాలని యు.జి.సి. స్కేళ్లను అమలుపరచాలని వీరు కోరారు.

కృష్ణాజిల్లా పోలీస్ సిబ్బందిపై ఆరోపణ

కమ్యూనిస్టులకు మద్దతుగా ఉంటున్నారట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 26— శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు పత్రాను చూపుతూ కృష్ణా జిల్లా జగ్గయ్యపేట ప్రాంతపు పోలీసులు కమ్యూనిస్టులకు మద్దతు ఇస్తున్నారని రాష్ట్ర హోంమంత్రి శ్రీ మీర్ అహ్మద్ ఖాన్‌కు అందచేసిన మెమొరాండంలో ఈ జిల్లా కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు శ్రీ బండి తిరుపతయ్య ఆరోపించారు.

కమ్యూనిస్టులు జరిపే అత్యాచారాలను పోలీసులు నిలుచుకొనడంలేదని, తప్పుడు కేసులతో కాంగ్రెసువాదులనే సిబ్బంది పెడుతున్నారని వీరు తెలిపారు. ఈ ప్రాంతపు పోలీసు అధికారులను వెంటనే మరో ప్రదేశానికి మార్చాలని, కాంగ్రెసువాదులపై పెట్టిన అన్ని కేసులను ఉపసంహరించుటకు ఉత్తర్వు చేయాలని, ఈ పోలీస్ అధికారులపై దర్యాప్తు జరిపించాలని వీరు కోరారు. శ్రీ పిల్లలమర్రి అనుయాయులపై ఒక్క కేసు కూడా రిజిస్టరు చేసిన ఉదంతం కన్పించడంలేదనిపోలీసులకు శ్రీ వెంకటేశ్వర్లు చెప్పిన చేతలో ఉన్నట్టుల తలచవలసి వస్తున్నదని శ్రీ బండి తిరుపతయ్య ఆరోపిస్తున్నారు.

ఆంధ్ర సారస్వత పరిషత్తు పరీక్షలు

హైదరాబాద్, నవంబర్ 26— ఆంధ్ర సారస్వత పరిషత్తు పరీక్షలు డిసెంబర్ 25-28 తేదీలలో జరుగుతాయి. నెలరోజు వందల మంది విద్యార్థులకై తరగతులు డిసెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభిస్తారు.

భారత శతఘ్నిదళం శక్తిసామర్థ్యాలు

—జనరల్ కుమారమంగళం ప్రశంస

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 26 —

మనకుగల ఆయుధాలను మనం ఎంత బాగుగా వినియోగించుకొనగలమో చూపడానికి భారత శతఘ్నిదళాన్ని ఉదాహరణగా చెప్పవచ్చని భారత సైనిక ప్రధానాధికారి జనరల్ పి.పి. కుమారమంగళం పేర్కొన్నారు.

స్వదేశంలో తయారు చేసిన ఆయుధాలతో మన సైన్యాన్ని సరిపుష్టం చేయడాన్ని ప్రారంభించామని, ఆయుధ సామగ్రి నిమిత్తమై మనం స్వయంపర్యాప్త స్థితికి రావడం గర్వకారణమని జనరల్ పి.పి. కుమారమంగళం వివరించారు.

నేటి ఉదయం చరిత్రాత్మకమైన గోల్కొండ కోటవద్ద భారత శతఘ్నిదళ వజ్రోత్సవాలు ప్రారంభమయినవి. ఈ సందర్భంగా జరిగిన సైనిక విన్యాసంలో సైనిక ప్రధానాధికారి వందనస్వీకారం చేశారు.

ఈ సైనిక విన్యాసానికి జనరల్ సర్ కార్టర్ ఇ.సి. మాస్టర్, కూపర్ గవర్నర్, లెఫ్టినెంట్ జనరల్ పి.పి. జనరల్ హుసాన్ హాజరయ్యారు. వీరంతా ఈ వజ్రోత్సవానికి ఇంగ్లాండు నుంచి వచ్చారు. శతఘ్నిదళ కేంద్రం కమాండెంట్ కర్నల్ ఆర్.ఎన్. పుడెయార్ నేటి సైనిక విన్యాసానికి నాయకత్వం వహించారు.

సైనిక ప్రధానాధికారి జనరల్ కుమారమంగళానికి కర్నల్ పుడెయార్, ఇతరులు స్వాగతం చెప్పారు. ప్రత్యేకంగా విశ్రాంతి ఉన్నత వేదికపైకి తీసుకొని వెళ్ళగా జనరల్ అక్కడనుంచి సైనిక వందనాన్ని స్వీకరించారు.

క్రితం వజ్రోత్సవం జరిగినప్పటి నుంచి మన శతఘ్నిదళం రెండుపోరాటాలలోపాల్గొనవలసి వచ్చిందని, ఈ రెండిటిలోను సమర్థంగానే మన దళం పనిచేసిందనితనందర్భంగా అద్భుత ధైర్య సాహసాలను ప్రదర్శించిన క్రొత్త యూనిట్లను శ్రీ కుమార మంగళం ప్రశంసించారు.

జనరల్ కుమారమంగళం హిందుస్థానీలో ప్రసంగించారు. ఇంగ్లండునుంచి వచ్చిన మాస్టర్ గన్నర్, జనరల్ మాస్టర్ మన శతఘ్నిదళం అయిదవ డివిజన్ కమాండెంటుగా ఉండెనని, వారిలో మనకు సర్వహిత సంబంధం కలదన్నారు. మన శతఘ్నిదళానికి మన దేశంలో తయారయిన ఆయుధాలు, వీరంగుణసమన్వితమవుతున్నాయని, మన క్రొత్త ఆయుధాలను ఎక్కువగా ఉపయోగించుకోవడం నేర్చుకోవాలని కోరారు.

జనరల్ సర్ మాస్టర్ ప్రసంగిస్తూ మాస్టర్‌గన్నర్‌గా తాను తన వజ్రోత్సవాలందు పాల్గొనడం తమకు ఆనందాన్నిస్తున్నదని అన్నారు.

శతఘ్ని దళం విన్యాసంలో 695 మంది సైనికులు, 21 మంది జూనియర్ కమిషన్డు అధికారులు 12 మంది అధికారులు పాల్గొన్నారు. వీరంతా తొమ్మిది జట్లుగా ఏర్పడ్డారు.

బందరు డివిజన్ ఎల్.ఐ.పి. సిబ్బంది ఒకరోజు సమ్మె

శాంతియుతంగా నిర్వహణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, నవంబర్ 26— ఎల్క్రాస్ కంస్ట్రక్షన్స్ లైన్ ఇన్స్పెక్టర్ సర్వీసులో ప్రవేశపెడుతున్న కారణంగా అఖిల భారత స్థాయిలో జేఈ, ఏఈ సిబ్బంది నిన్న ఒకరోజు సమ్మెచేస్తున్న సందర్భంగా బందరు డివిజన్ అఫీసులోకూడా సిబ్బంది సమ్మె చేశారు.

బందరు డివిజన్ అఫీసు సిబ్బందితో పాటు దానికింద పనిచేస్తున్న విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, కాకినాడ, అమలాపురం, రాజమండ్రి, అనకాపల్లి, రామచంద్రపురం, పార్వతీపురం, పెద్దాపురం, తుని, ఏలూరు, తాడేపల్లిగూడెం, మచిలీపట్నం, భీమవరం, విజయవాడ, తెనాలి, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట, గుడివాడ తదితర బ్రాంచీలలో కూడా సిబ్బంది సమ్మెలో పాల్గొని విజయవంతం చేశారు. ఇక్కడకు వార్తలందాయి.

అన్నిచోట్ల సమ్మె శాంతియుతంగా నిర్వహించినట్లు తెలుస్తున్నది.

విజయవాడ

విజయవాడ, నవంబరు 26—విజయవాడ బ్రాంచి కార్యాలయాల జీవిత బీమా కార్పొరేషన్ సిబ్బంది నిన్న ఆఫీసులకు హాజరు కాకుండా ఉండి సమ్మెలో పాల్గొన్నారు. ఇదంతా తొమ్మిది జట్లుగా ఏర్పడ్డారు.

గుడివాడలో 144 వ స్టోన్ అమలు

గుడివాడ, నవంబర్ 26 — పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా 144 వ సెక్షన్ మొన్నటినుంచి పది రోజుల వరకు విధిస్తూ మెజిస్ట్రేటు ఉత్తర్వు జారీచేశారు. పట్టణ ఊరేగింపులు నిషేధించారు. ప్రస్తుతం పట్టణంలో ప్రశాంత వాతావరణం నెలకొంది.

పరీక్షల వాయిదాకు విజ్ఞప్తి

ప్రదేశ్ డెమొక్రటిక్ స్టూడెంట్స్ ఫోరం కన్వీనరు శ్రీ పిల్లమనేని భూపతిరాయుడు నేడొక ప్రకటన చేస్తూ విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ అందోళన సందర్భంగా విద్యార్థులకు పాఠ్య విషయాలు పూర్తి కానందున, విద్యా సంస్థలు ఇప్పటి వరకు జరిగిన పాఠాలను మూసివేయడం వల్ల, పాఠ్య విషయాలు పూర్తి అవడానికి వ్యవధి లేనందున పరీక్షలు నేటికి పొడిగించి వలసివచ్చినా విశ్వవిద్యాలయ అధికారులు విజ్ఞప్తి చేశారు.

విజయవాడ ఆర్.యం.యస్. ఆఫీసు భవనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ నవంబరు 26 — విజయవాడ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం మీద రెండు అంతస్తుల ఆర్.ఎం.ఎస్. కార్యాలయం భవనాన్ని త్వరలో నిర్మించనున్నట్లు తెలియవచ్చింది.

రైల్వేస్టేషన్ అధికారులు భవన నిర్మాణానికి కొండల్లో స్థలాన్నిచ్చారు. ఈ విషయం అధికార దృష్టిలో కలదని విజయవాడ డివిజన్ ఆర్.ఎం.ఎస్ సీనియర్ సూపరింటెండెంటు శ్రీ పి.సి. దాస్ నేడు తెలియచేశారు.

విజయవాడ స్టేట్ బ్యాంకి ఏజంటుకు పీడ్కోలు

విజయవాడ, నవంబరు 26.స్టేట్ బ్యాంకి ఏజంటు శ్రీ వి.వి. బ్రహ్మాన్నహోల్కీ పదవీవిరమణ సందర్భంలో వీడ్కోలు. ఆయన స్థానానికి వచ్చిన శ్రీ పి. శివరామకృష్ణరావుకు స్వాగతం చెబుతూ విశ్వ రాత్రి విందు ఇచ్చారు. బ్యాంకు ఇంజినీరింగ్ కడ్డుషాప్‌ల ఆధ్వర్యాన సమావేశం జరిగింది.

సంఘం అధ్యక్షుడు శ్రీ టి.టి. ప్రకాశరావు స్వాగతం చెప్పారు. ముగ్గురు వీడ్కోలు శ్రీ పొన్నం వీరాంజనేయులు ప్రసంగించారు.

బ్యాంకు ఏజంటు శ్రీ పి.బ్రహ్మాన్నహోల్కీ, శ్రీ శివరామకృష్ణరావులకు జ్ఞాపికలు సమర్పణ చేశారు.

బ్యాంకు ఏజంట్ల గౌరవార్థం "విందు" జరిగింది.

ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల సమ్మె

ప్రత్యేక తరగతులు, అదనపు సౌకర్యాల సాధనకు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 21— తమ డిమాండ్లపై కళాశాల అధికారులు అనిశ్చితమైన వైఖరి అవలంబిస్తున్నందుకు ఆక్షేపణగా ఉస్మానియా విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు దాదాపు 1500 మంది నిన్న సమ్మెను ప్రారంభించారు.

వార్షిక పరీక్షలలో తప్పి పెట్టెంబర్‌లో స్వాధీనమైన విద్యార్థులకై ప్రత్యేక తరగతులను నడపాలని కళాశాల అవరణ మంచి అటల కళాశాలను వేరు చేయాలని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రధానంగా కోరుతున్నారు. విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి తమకొరకు సాధించేంతవరకు సమ్మె కొనసాగుతుందని తెల్పుతున్నారు.

ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు కొన్నాళ్ళ వరకు మిడ్‌సెమన్ పరీక్షలు రాయిదా వేయాలని కోరుతున్నారు.

వీరి సమ్మె గూర్చి ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు మాట్లాడగా ప్రత్యేక తరగతులవంటి విద్యార్థుల కోర్కెలను అధికారులు అంగీకరించారని ఈ తరగతులకై అధ్యాపకుల్ని ఇతర ఏర్పాట్లను చూడాలని సమ్మెచేయకుండ విద్యార్థులను కోరినా వారు తమ ఉద్దేశాన్ని విరమించలేదని తెలిపారు. క్రమంతంగానే విద్యార్థుల సమ్మె కొనసాగుతున్నది.

తెలంగాణా జిల్లాల విద్యార్థుల సభలు

కరీంనగరంలో జరపడానికి సన్నాహాలు

హైదరాబాద్, నవంబర్ 26. తెలంగాణా జిల్లాల విద్యార్థుల మహాసభ త్వరలో కరీంనగరం జిల్లా కేంద్రంలో జరుగుతుంది. ఈ జిల్లాలలోని వివిధ కళాశాలలు, విద్యా సంస్థల విద్యార్థి నాయకులను సమావేశపరచి విద్యార్థి వర్గాల సమస్యలను చర్చించడానికి ఈ మహాసభలు ఏర్పాటు చేయబడతాయి.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఎ.పి.సి.సి. అధ్యక్షులు శ్రీతిమ్మారెడ్డి న్యాయశాఖ మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు, పి.సి.సి. ఉపాధ్యక్షులు శ్రీ వి.వి. రావు ఇతరులు ఈ సభలకు హాజరవుతారు.

ఈ సభలందు ఉన్నతవిద్య, యూనివర్సిటీ పరిపాలనాధికారం, బోధన భాష విశ్వవిద్యాలయ సంస్థలలో విద్యార్థుల ప్రాతినిధ్యం మొదలైన అంశాలు చర్చించబడుతాయి.

రాష్ట్ర ఉద్యోగులకు తాత్కాలిక సహాయం

రెండవమారు ఇవ్వాలని శ్రీ వి.పి. రాఘవాచారి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 26— కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు పెంచినప్పుడల్లా రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు అభిప్రాయాలను గమనించాలని భారత ప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వం తెలిపినదని ఆర్థిక మంత్రి దాశరథి ఎం. చెన్నారెడ్డి రాష్ట్ర శాసన మండలిలో అప్రోప్రియేషన్ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ తెలిపారు.

గజేంద్రగడ్కర్ కమిటీ కూడా తన రిపోర్టులో ఈ అంశాన్ని ప్రస్తావించినదని ఆర్థిక మంత్రి అన్నారు. వంటల పద్ధతిలో ప్రభుత్వం మార్పులు తే ప్రయత్నిస్తున్నదని వీరు చెప్పారు. విశాఖపట్టణం బీచ్ రోడ్డుకు పడిన గండ్లను గూర్చి పబ్లిక్ వర్క్స్ కార్యదర్శి తగు చర్యలు చేయగలరన్నారు.

కొంత జరిగిన చర్చలో పాల్గొన్న శ్రీ సోమయాజులు తుఫానువల్ల సర్వత్ర మూడువంతులు బీచ్‌రోడ్డు కొట్టుకుపోయిందన్నారు. గజెటెడ్ తహసిల్దార్ల స్థానాలు పోలీస్ పరిధిలో ఇవ్వబోతున్న స్కేళ్ళను పెంచాలని తహసిల్దార్ల ప్రొబేషన్ కాలాన్ని ప్రభుత్వం నిర్ణయించాలని కోరారు.

శ్రీ వి.పి. రామచారి సబ్‌ఎడిట్ ఉద్యోగులు, అధ్యాయకులు రెండవమారు తాత్కాలిక సహాయాన్ని ఇస్తుందాని వారి రారు. శ్రీ నాగభూషణరావు (కాంగ్రెసు) ప్రభుత్వం వ్యవసాయంపట్ల ఎక్కువ శ్రద్ధ చూపాలన్నారు.

శ్రీ కె కోటిరెడ్డి కె.సి. కాలాక్రిందపుర్వు భూమిలో పేరుకుగ వందిందడం తగు పన్నారు. ఇలా శ్రీ వై.సి. రంగారెడ్డి కె.ఎల్. నరసింహారావు మాట్లాడారు.

హైదరాబాద్ నగరంనుంచి స్వతంత్రపార్టీ అభ్యర్థులు

హైదరాబాద్, నవంబర్ 26 — హైదరాబాద్, నగరంలోని వివిధ వార్డులకు వచ్చేనెల అక్కడ విలక్షణతల నిమిత్తం పార్టీ అభ్యర్థులను పెట్టకుండా నిర్ణయించారని హైదరాబాద్ నగర కార్యదర్శి శ్రీ కేశవరావు, డాక్టర్ నారంగ్, సి.ఎ. చౌదరి, ఐ.ఎల్.ఎస్. రావులో ఒక ప్రకటనలో తెలిపారు.

కళ్యాణి రిజర్వాయరు ప్రథమ దశకు రెండు కోట్లు

—ప్రభుత్వం మంజూరుచేసినట్టు వార్త

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, నవంబర్ 26 — ప్రస్తుతం సుమారు 30 లక్షల ఖర్చుతో కళ్యాణీ నదికి అడ్డుగట్టి, రిజర్వాయర్‌లో నీరు నిలవడానికి గతంలో చేపట్టిన పనులు చేసినప్పటికి సాంకేతిక మంజూరు ఎప్పుడు వచ్చినా వెంటనే కళ్యాణీ రిజర్వాయరుకు ప్రభుత్వం రెండుకోట్ల రూపాయల మొదటిదశకు మంజూరు చేసినట్టు తెలుస్తున్నది.

ఇరుకు లేవస్థానంవారు తమ వంతుకు యివ్వవలసిన మొత్తాన్ని తిరుపతి మున్సిపాలిటీ అప్పుగా యివ్వడానికి అంగీకరించినట్టు కూడా తెలియవచ్చినది.

22 వ తేదీన చిత్తూరుజిల్లా కలెక్టరు శ్రీ పి. సీతాపతి, మున్సిపల్ చైర్మన్ శ్రీ పి.ఎస్. గురవారెడ్డి, ఇతర సాంకేతిక నిపుణులు స్థలాన్ని పరిశీలించారు.

60 క్వింటాల్స్ కేసరిపప్పు స్వాధీనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 26—సికిందరాబాద్ మోండాడాకులోని లోతు రాజ్యం వర్తకులు యాదగిరి బ్రదర్స్ దుకాణాన్ని పోలీసులు సోదాచేశారు. ఈ దుకాణంలో కేసరిపప్పును కందిపప్పుగా విక్రయిస్తున్నారని కేసరిపప్పు ఆరోగ్యానికి తగదు కనుక దీని విక్రయాన్ని భారత ప్రభుత్వం నిషేధించినదని చెప్పబడుతున్నది. పోలీసులు ఈ దుకాణంలోగల 60 క్వింటాల్స్ కేసరిపప్పును స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు జరుగుతున్నది.

ఫిలిప్పైన్స్‌లోని సార్యోగాన్ రాష్ట్ర గవర్నర్ రాక

హైదరాబాద్, నవంబరు 26— ఫిలిప్పైన్స్‌లోని సార్యోగాన్ రాష్ట్రం గవర్నర్ జాన్ జి. ప్రివాల్లో బొంబాయి నుంచి హైదరాబాద్‌కు ఈ నెల 28 వ వస్తున్నారు. హైదరాబాద్‌లోని రైతుపరామర్శ చూచిన తర్వాత వీరు విజయవాడ వెడతారు. అక్కడ సాంద్ర వనరుసంరక్షక ప్రాజెక్టును తిలకించిన తర్వాత నవంబరు 30 వ హైదరాబాద్‌కు తిరిగివస్తారు. అదేరోజు నుంచి బెంగుళూరు వెడతారు.

ధరవరలు

నవంబరు 16

[illegible] [1900]

[illegible]	33.[illegible]
[illegible]	870.00
[illegible]	313.00
[illegible]	369.00
[illegible]	349.00
[illegible]	290.00
[illegible]	6.00
అత్యుత్తమ	63.00

ధాన్యం దరలు

[illegible] 75 కిలో	29.20
[illegible] (కిలోది)	36.20

అపరాలు

[illegible]	79.00
మినుములు	160.00
పెసలు	112.00
శనగలు	170.00
[illegible]	371.40
[illegible]	139.49
పేలపిండి పప్పు	20[illegible].00

ఇండియన్ మార్కెట్

[illegible] 1 కిలోగ్రాము	243.00
[illegible] 10 గ్రాములు	3.55

మద్రాసు మార్కెట్

(క్లోజింగ్)

మద్రాసు, నవంబరు 26—

పేడుపపగమూనె	369.00
[illegible]	42.00
[illegible]	141.00
ఆముదం నూనె	280.00

హైదరాబాద్ దరవరలు

హైదరాబాద్ నవంబరు 16—

[illegible]	125.00 128.00
[illegible]	85.00 90.00
[illegible]	80.00 82.00
[illegible]	112.00 115.00
[illegible]	145.00 147.00
[illegible]	57.00 59.00
[illegible]	75.00 80.00
[illegible]	65.00 85.00
[illegible]	53.00 56.00
[illegible]	375.00 625.00
[illegible]	2.09 151.00
[illegible]	33.00 40.00
[illegible]	132.00 140.00
[illegible] (తెల్లది)	194.00 241.00
[illegible]	75.00 80.00
[illegible]	117.00 119.50
[illegible]	105.00 113.00
[illegible]	120.00 [illegible]
[illegible]	190.00 250.00
[illegible] (కొత్తది)	108.00 128.00
[illegible]	200.00 205.00
[illegible]	115.00 150.00
[illegible]	140.00 145.00
పసుపపప్పు	192.00 198.00
పెసరపప్పు	150.00 152.00
[illegible]	37.50 37.75
గోధుమలు	135.00 150.00
ఎర్ర గోధుమలు	100.00 115.00

పౌత్సాహిక నాటక సమాజాలకు ప్రోత్సాహం

ప్రభుత్వ గ్రాంట్లు సద్వినియోగపరచాలని శ్రీ అబ్బూరి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 26 — తెలుగు దేశంలో నాటకోద్యమానికి ప్రధాన సంరక్షకులమని చెప్పుకుంటున్న ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం, సంగీత నాటక అకాడమి, నాటకకళా పరిషత్తు ఉద్యమాన్ని పరిపుష్టం చేయలేక పరమయినాయని ప్రముఖ రచయిత ప్రయోక్త శ్రీ అబ్బూరి రామకృష్ణారావు నిన్న ఇక్కడ తీవ్రంగా విమర్శించారు.

ప్రజా ప్రతినిధులు మరి చెప్పకుండా అనంతర్యంగా తమ కృషి కోసం ప్రభుత్వం నుంచి లక్షలాది రూపాయల గ్రాంటు పుచ్చుకుంటూ కూడా తమ బాధ్యతను విస్మరించి విఫలమైనప్పుడు ప్రజలే ఈనాడు ఆ సంస్థలపై ఒత్తిడి తీసుకొని రావాలని అన్నారు. కళాకారులందరు ఏకమై ఒక్కమారుగా ఈ సంస్థలకు బాధ్యత గరపాల్సిన సమయం ఆసన్నమైందని శ్రీ రామకృష్ణారావు అన్నారు.

రాష్ట్రంలో మాతవంగా ప్రారంభించబడిన కళోదయ కళాసమితికి ప్రకాశం జిల్లాలో శ్రీ రామకృష్ణారావు ప్రారంభోత్సవం జరిపారు.

కళాసమితి ప్రధాన కర్తయు ప్రముఖ రచయిత, నటుడు అయిన శ్రీ యర్రమనేని సుందరమోహన్ వ్రాసిన "వాస్తవాన్ని మరచిపోకు" అన్న నాటికను తమిరిపాటి రాధాకృష్ణ రచించిన "కీర్తిశేషుడు" అన్న నాటికను కళాసమితి వారు ప్రదర్శించారు.

శ్రీ నారదర జీవి ఉపన్యసిస్తూ ఆంధ్రదేశం 42 సంవత్సరాల పౌత్సాహిక నాటక సమాజాలున్నాయన్నారు. ఈ సమాజాలకు కేవలం ఉత్సాహం, ఆసక్తి, దీక్ష మాత్రం ఉన్నాయని, అర్థిక స్తోమత లేనందున తమ కృషి తగినరీతిలో రాణించలేక పోతున్నామని శ్రీ చిరంజీవి అన్నారు.

శ్రీ మంత్రి దివాకరరావు కళా సమితివారు ప్రదర్శించిన నాటక, నాటికలు ఉత్కృష్టంగా ఉన్నాయని ప్రశంసించారు.

శ్రీ అబ్బూరి రామకృష్ణారావు తెలుగువారికి నాటకం అంటే పెద్ద అభిమానమున్నారు. ఇది ప్రజాజీవితంలో ప్రధాన భాగమన్నారు.

అనాదిగ నాటకోద్యమాన్ని దేశంలో నిస్పృహంచేసినవారు శ్రీ పృథ్వీరాజ్ కపూర్ వంటి మహానటులైన వారని, దురదృష్టవశాత్తు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం వచ్చిన ఈనాడు అది అందుకోవలసిన స్థాయికి రాలేదన్నారు. ఒక్క హైదరాబాద్‌లోనే నాలుగు 112 పౌత్సాహిక నాటక సంస్థలున్నాయని అన్నారు.

నాటకం అంధకారమైపోతుంటూ అటు ప్రజాసమితి దులపడుతూ వస్తుండటాన్ని ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం, సంగీత నాటక అకాడమీ, నాటకకళా పరిషత్తులు ఈనాడు పౌత్సాహిక సమాజాలగోడు సరిగా వినిపించుకోవడంలేదు. ఉద్యమాన్ని నడిపే బాధ్యతను యువకులలోని పుత్సాహపడ్డ ఉద్యమం జయంకొనేం క్రమమార్గాన పట్టించాలన్నారు. ఉద్యమం పేర ఈ సంస్థలకు ప్రభుత్వం లక్షలాది రూపాయలు లిస్తున్నప్పటికి అంతా వినంపయిపోతున్నది. ఇలాంటి సమయంలో రాష్ట్రంలోని పౌత్సాహిక సమాజాలన్నీ ఏకమై ఎదుర్కొని ధనాన్ని ఉద్యమం ప్రతిపక్షంగా చెప్పుకొనే ఈ పెద్దలు సక్రమంగా ఉద్యమం కోసం వెచ్చించుటకు ఒత్తిడి తీసుకురావాలని శ్రీ రామకృష్ణారావు అన్నారు.

కొత్తగూడెం థర్మల్ ప్రాజెక్టు రేడియో సేవేదిక

విజయవాడ, నవంబర్ 26— 62 మెగావాట్ల కొత్తగూడెం థర్మల్ ప్రాజెక్టు కేంద్రానికి ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి చేసిన ప్రారంభోత్సవ నివేదికను 25వ తేదీ సాయంత్రం 7.15 గంటలకు ఆకాశవాణి విజయవాడ కేంద్రం ప్రసారం చేస్తుంది. హైదరాబాద్, కడప, విశాఖపట్నం కేంద్రాలు ఈ ప్రసారాన్ని కిరణ చేస్తాయి.

ఈసంవత్సరపుసాటిలేనిమేటిచిత్రం
విజయవాడ శేషమహల్ గుంటూరు కృష్ణాపిక్చర్‌ప్యాలెస్ విశాఖపట్టణం రాజేశ్వరీకళామందిర్
భారతదేశంలో విజయవంతంగానడుచుచున్నచిత్రం
డిసెంబర్ 2 వతేదీ బ్రహ్మాండమైన విడుదల
షమ్మీకపూర్ ఆశాపరేఖ్
నసీర్‌హుసేన్ ఫిల్మ్స్ సమర్పించు
TEESRI MANZIL
EASTMAN COLOR
తీస్రీమంజిల్
కలర్స్ విజయానంద్ మ్యూజిక్: ఆర్.డి.బర్మన్
12/66 నుండి ఉదయం రిజర్వుడు టిక్కెట్లుకు అడ్వాన్సుబుకింగుకలదు రామకృష్ణా ఫిల్మ్స్

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2. Editor: Narla Venkateswara Rao.